31 YEARS ANNIVERSARY

www.prajadarbar.net

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G. VENU GOPAL SHARMA

ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది చిరునామాకు తెలుపగలరు.

ప్రజాదర్బార్ దినపత్రిక కార్యాలయం
శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు,
ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax : 040-27201814, 9440391525
Email : prajadarbar94@gmail.com

సంపుటి : 32 సంచిక : 40 హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం Sunday, May, 31, 2026 పేజీలు : 12+8 వెల : రూ. 4.00

## వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెడితే

# ఎన్నికల్లో పోటీ చేయబోం...

- మీటర్లు పెట్టకపోతే బీఆర్ఎస్ పోటీ నుంచి తప్పుకుంటుందా..?: రేవంత్
- హరీశ్ రావు ఏ పార్టీలో ఉంటారో ఆయనకే తెలియదని రేవంత్ విమర్శ..



**హైదరాబాద్,మే,30:** తెలంగాణలో వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టేందుకే 'రైతు డిస్కం' ఏర్పాటు చేస్తున్నారంటూ ప్రతిపక్ష బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఈ ఆరోపణలను ఖండిస్తూ, బీఆర్ఎస్‌కు సంచలన సవాల్ విసిరారు. తమ ప్రభుత్వం మోటార్లకు మీటర్లు బిగించినా, ఉచిత విద్యుత్ పథకాన్ని రద్దు చేసినా రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పోటీ చేయబోదని ఆయన స్పష్టం చేశారు. అదే సమయంలో, తాము మీటర్లు పెట్టకుండా ఉచిత విద్యుత్‌ను విజయవంతంగా కొనసాగిస్తే, బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల బరి నుంచి తప్పుకుంటుందా? అని నిలదీశారు. 'రైతు డిస్కం' ఏర్పాటు వెనుక ఉన్న అసలు ఉద్దేశాన్ని రేవంత్ రెడ్డి వివరించారు. రైతులకు 24 గంటల పాటు నాణ్యమైన, అంతరాయం లేని ఉచిత విద్యుత్ అందించడంతో పాటు, జవాబుదారీతనం పెంచడమే దీని లక్ష్యమని తెలిపారు. దేశంలోనే ఇలాంటి ఏర్పాటు చేయడం ఇదే తొలిసారని ఆయన పేర్కొన్నారు. బ్లాక్‌మెయిల్ చేయడం బీఆర్ఎస్ నేతలకు అలవాటుగా మారిందని, ఎలాంటి ప్రతిపాదన లేకుండానే పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేత హరీశ్ రావుపై రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. హరీశ్ రావు ఎవరెవరితో మాట్లాడుతున్నారో తన దగ్గర పూర్తి సమాచారం ఉందని, వచ్చే ఎన్నికల నాటికి ఆయన ఏ పార్టీలో ఉంటారో ఆయనకే తెలియదని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్‌లోనే ఉంటానని కేసీఆర్‌పై ఒట్టేసి చెప్పాలని సవాల్ విసిరారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ కలిసే పోటీ చేస్తాయని జోస్యం చెప్పారు. ధాన్యం కొనుగోలు అంశాన్ని కూడా ప్రస్తావించిన సీఎం, మద్దతు ధర ప్రకటించిన కేంద్రమే వడ్లు కొనాలని, లేదంటే జూన్ 15 తర్వాత బీజేపీ నేతల ఇళ్ల ముందు వడ్ల కుప్పలు పోస్తామని హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలోని విద్యుత్, కాళేశ్వరం అక్రమాలపై సీబీఐకి ఫిర్యాదు చేశామని, దీనిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించాలని డిమాండ్ చేశారు.

### మరో ఆపరేషన్ సిందూర్‌కు

## సైన్యం సిద్ధం..: ఆర్మీ చీఫ్

- త్రివిధ దళాల మధ్య సమన్వయం పెంపు
- ఆధునిక యుద్ధ తంత్రంపై ప్రత్యేక దృష్టి



**న్యూఢిల్లీ,మే,30:** భారత సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది శనివారం కీలక వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్ 2.0 కోసం త్రివిధ దళాలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. సరిహద్దుల్లో ప్రస్తుత ప్రశాంతత కేవలం తాత్కాలికమేనని తెలిపారు. శత్రు దేశాల కదలికలపై నిరంతరం నిఘా ఉంచామని స్పష్టం చేశారు.

**పటిష్ఠంగా వ్యూహాలు:** ఆధునిక యుద్ధ తంత్రంలో భాగంగా త్రివిధ దళాల మధ్య సమన్వయం పెంచుతున్నట్లు ద్వివేది తెలిపారు. యుద్ధరంగంలో ప్రతి కదలిక స్పష్టంగా కనిపిస్తోందని చెప్పారు. అందుకే సైనికులతో పాటు పౌరుల రక్షణకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. 24 గంటలూ రక్షణ దళాలు అప్రమత్తంగా ఉంటున్నాయని వివరించారు.

**సమాచార యుద్ధంలో ప్రజల పాత్ర:** సమాచార యుద్ధంలో విజయం సాధించాలంటే దేశ ప్రజల మద్దతు ఎంతో అవసరమని జనరల్ ద్వివేది పేర్కొన్నారు. అధికారిక సమాచారాన్ని మాత్రమే ప్రజలు విశ్వసించాలని పిలుపునిచ్చారు. దేశమంతా ఒకే తాటిపైకి వచ్చినప్పుడే శత్రువుపై విజయం సాధ్యమవుతుందని వివరించారు.

### రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం

## నిర్లక్ష్యం: కిషన్ రెడ్డి



**హైదరాబాద్,మే,30:** మార్పు పేరుతో దొంగ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ రైతాంగం పట్ల నిర్లక్ష్యంగా, నిస్సిగ్గుగా వ్యవహరిస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. దళారులు, రైస్ మిల్లర్ల చేతుల్లో చిక్కి రైతులు విలవిలలాడుతుంటే, మంత్రులు ఏసీ రూముల్లో గడుపుతున్నారని మండిపడ్డారు. ధాన్యం సేకరణలో రాష్ట్ర ప్రభుత్వ చేతకానితనాన్ని కేంద్రంపై నెట్టేయాలని చూస్తున్నారని కిషన్‌రెడ్డి విమర్శించారు. కేంద్రం ఎప్పుడూ తెలంగాణ నుంచి ఇతర రాష్ట్రాల కంటే ఎక్కువ ధాన్యాన్ని సేకరిస్తోందని స్పష్టం చేశారు. 52.24 లక్షల మెట్రిక్ టన్నుల ఒప్పందానికి గాను, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు 51 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సేకరించగలిగిందని గణాంకాలను వెల్లడించారు. ఇక్కడ పండే నాణ్యమైన సన్న బియ్యాన్ని ఎక్కువ ధరకు ఇతర రాష్ట్రాలకు అమ్ముకుంటూ, పేద ప్రజలకు మాత్రం ఇతర రాష్ట్రాల నుండి తెచ్చిన నాసిరకం బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారని ఆరోపించారు.

# హంతకులుగా పాలకులు..



### మేనల్లుడిపై దాడి... బీజేపీపై మమతా బెనర్జీ ఆగ్రహం..

- టీఎంసీ నేత అభిషేక్ బెనర్జీపై సోనార్‌పూర్‌లో దాడి
- దాడికి బీజేపీ ప్రభుత్వమే కారణమన్న మమత బెనర్జీ
- పాలకులు హంతకులుగా మారారని తీవ్ర వ్యాఖ్య
- ఈ దాడిని ఖండించిన కాంగ్రెస్, ఎస్పీ అధినేతలు
- పోలీస్ భద్రత లేకపోవడంపై విపక్షాల విమర్శలు...

**సోనార్‌పూర్,మే,30:** పశ్చిమ బెంగాల్‌లోని సౌత్ 24 పరగణాల జిల్లా సోనార్‌పూర్‌లో తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ప్రధాన కార్యదర్శి, లోక్‌సభ ఎంపీ అభిషేక్ బెనర్జీపై జరిగిన దాడి తీవ్ర కల కలం రేపింది. ఈ ఘటనకు రాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వమే బాధ్యత వహించాలని టీఎంసీ అధినేత్రి, మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్రంగా ఆరోపించారు. శనివారం సాయంత్రం మమతా బెనర్జీ సోషల్ మీడియాలో స్పందిస్తూ, "పాలకులు హంతకులుగా మారారు. బీజేపీ సిగ్గుపడాలి" అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. అభిషేక్ బెనర్జీపై జరిగిన దాడికి సంబంధించిన వీడియోను కూడా ఆమె తన పోస్టులో పంచుకున్నారు. ఎన్నికల హింసలో ప్రాణాలు కోల్పోయిన సంజూ కర్మాకర్ కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లిన అభిషేక్‌పై బీజేపీ మద్దతు ఉన్న దుండగులు దాడికి పాల్పడ్డారని టీఎంసీ ఆరోపించింది.

### గవర్నర్‌ను కలిసిన


## డీకే శివకుమార్..

**- ప్రమాణ స్వీకార ఏర్పాట్లపై చర్చ**

**బెంగుళూరు,మే,30:** కర్ణాటక ముఖ్యమంత్రి పదవి ఎంపికపై ఉత్కంఠ కొనసాగుతున్న వేళ, పీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్ అనూహ్యంగా పావులు కదిపారు. కాంగ్రెస్ శాసనసభా పక్ష (సీఎల్పీ) సమావేశం జరగడానికి ముందే ఆయన శనివారం గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాత్‌తో భేటీ కావడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. తన సోదరుడు, మాజీ ఎంపీ డీకే సురేశ్‌తో కలిసి రాజ్‌భవన్‌కు వెళ్లిన ఆయన, గవర్నర్‌తో అనధికారికంగా సమావేశమయ్యారు. ముఖ్యమంత్రిగా తనను ఎన్నుకునే పక్షంలో ప్రమాణ స్వీకార ఏర్పాట్లు, తేదీలపై చర్చించేందుకే ఈ భేటీ జరిగిందని శివకుమార్ వర్గాలు చెబుతున్నాయి. జ్యోతిష్కులు సూచించిన ప్రకారం జూన్ 1, 3, 5 తేదీల్లో ఒక మంచి ముహూర్తాన్ని ఖరారు చేసే అంశంపై గవర్న ర్‌తో చర్చించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా జూన్ 3వ తేదీనప్రమాణ స్వీకారం చేసేందుకు డీకే శివకుమార్ మొగ్గు చూపుతున్నారని, ఈ విషయాన్ని గవర్నర్ కార్యాలయానికి కూడా చేరవేసినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ప్రమాణ స్వీకార వేదికగా విధాన సౌధ మెట్ల భాగాన్ని గానీ, రాజ్‌భవన్‌ను గానీ పరిశీలిస్తున్నట్లు తెలిసింది. మరోవైపు కాంగ్రెస్ పార్టీలో ఉప ముఖ్యమంత్రి పదవుల కోసం తీవ్రమైన లాబీయింగ్ మొదలైంది.

## ఇరాన్ యుద్ధం.. తెరపైకి యూఏఈ రహస్య దాడులు..?

### ఇరాన్‌పై యూఏఈ దాడులు చేసినట్లు నివేదికల వెల్లడి



**న్యూఢిల్లీ,మే,30:** ఇరాన్‌పై ఇప్పటి వరకు అమెరికా, ఇజ్రాయెల్ మాత్రమే దాడులు చేశాయని యావత్ ప్రపంచం భావిస్తూ వచ్చింది. కానీ, పశ్చిమాసియా దేశమైన యూఏఈ కూడా ఇరాన్‌పై దాడులకు తెగబడినట్లు తెలుస్తోంది. యుద్ధంలో భాగంగా గల్ఫ్ దేశాల్లోని భూభాగాల్లో ఉన్న అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ దాడి చేసిన విషయం తెలిసిందే. తమ దేశంపై దాడిని తీవ్రంగా పరిగణించిన యూఏఈ ఈ దాడులు చేసినట్లు వాల్‌స్ట్రీట్ జర్నల్ కథనం పేర్కొంది. అమెరికా, ఇజ్రాయెల్ ఇచ్చిన నిఘా సమాచారంతో యూఏఈ రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. హర్మూజ్ జలసంధిలోని దీవులు, ఆయిల్ రిఫైనరీ, పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌లపై బాంబుల వర్షం కురిపించినట్లు నివేదికలు చెబుతున్నాయి.

## 'ధర్మ హింస' అవసరమే: యోగి



- కేవలం అహింసతోనే సమస్యలు పరిష్కారం కావు: ఆదిత్యనాథ్
- దేశాన్ని, ధర్మాన్ని కాపాడేందుకు ధర్మ హింస కూడా అవసరమేనని వ్యాఖ్య

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ దేశ భద్రత, అహింస, ధర్మరక్షణపై కీలక వ్యాఖ్యలు చేశారు. లక్నోలో నిర్వహించిన 'నౌసేన శౌర్య వాటిక' ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడుతూ... అహింస మానవాళికి పరమ ధర్మమే అయినప్పటికీ, దేశానికి లేదా సమాజానికి ఎవరైనా ముప్పుగా మారినప్పుడు కేవలం అహింసతోనే సమస్యలు పరిష్కారం కావని స్పష్టం చేశారు. దేశాన్ని, ధర్మాన్ని కాపాడే క్రమంలో అవసరమైతే బలప్రయోగం లేదా 'ధర్మ హింస' చేయడం కూడా అంతే ముఖ్యమన్నారు. బలహీనులను ప్రపంచం ఎప్పుడూ గౌరవించదని, భద్రతాపరంగా శక్తివంతమైన దేశాలతోనే ఇతర దేశాలు స్నేహాన్ని కోరుకుంటాయని యోగి పేర్కొన్నారు.



## తెలంగాణలోని పలు జిల్లాలకు రెడ్ అలర్ట్

**హైదరాబాద్,మే,30:** హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలంగాణలోని పలు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. పలు జిల్లాల్లో తీవ్రమైన వడగాల్పులు వీచే అవకాశముందని హెచ్చరించింది. మహబూబాబాద్, ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ జిల్లాల్లో వడగాల్పులు తీవ్రంగా ఉండవచ్చని పేర్కొంది. ఈదురు గాలులు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశముందని హెచ్చరించింది. ఉమ్మడి కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది.సిద్దిపేట, నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు కూడా ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. క్యుములోనింబస్ మేఘాల ప్రభావం కారణంగా పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది.

### బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే

## బాల్క సుమన్ అరెస్ట్

**సింగరేణిపై అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో కేసు నమోదు చేసిన పోలీసులు - డీజీపీకి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు**



**హైదరాబాద్,మే,30:** బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్టయ్యారు. సింగరేణిపై అనుచిత వ్యాఖ్యలు చేసినట్లుగా ఫిర్యాదు రావడంతో పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. అతనిని అదుపులోకి తీసుకుని, కోర్టుకు తరలించారు. ఇటీవల పార్టీ కార్యక్రమంలో మాట్లాడిన మాటలు వివాదాస్పదమయ్యాయి. దీంతో బాల్క సుమన్‌ను వెంటనే అరెస్టు చేయాలని, ఆయన లాంటి వ్యక్తులు సమాజంలో ఉండకూడదని కాంగ్రెస్ నాయకులు డీజీపీకి లేఖ ఇచ్చారు.

**బాల్క సుమన్ ఏమన్నారు?:** బీఆర్ఎస్ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నిరసనలు తెలిపేందుకు రైతులు, కార్మికులు రావడం లేదని వ్యాఖ్యానించారు. కాబట్టి బీఆర్ఎస్ నాయకులే మిలిటెంట్ తరహా ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు. అవసరమైతే రోడ్లపై గొడవలు చేయాలని, సింగరేణి కార్యాలయాన్ని, ఆస్తులను ధ్వంసం చేయాలని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది.

### ఆసియా క్రీడల సెలక్షన్ ట్రయల్స్‌లో

## వినేశ్ ఫోగాట్ ఓటమి

- మహిళల 53 కేజీల విభాగం సెమీఫైనల్స్‌లో ఓటమితో నిష్క్రమణ
- మీనాక్షి గోయత్ చేతిలో 4-6 తేడాతో ఓడిపోయిన వినేశ్
- ట్రయల్స్‌కు ముందు బరిలోకి దిగడంపై నెలకొన్న ఉత్కంఠ..



**ఐచి-నగోయాలో:** భారత స్టార్ రెజ్లర్ వినేశ్ ఫోగాట్‌కు తీవ్ర నిరాశ ఎదురైంది. 2026 ఆసియా క్రీడలకు అర్హత సాధించాలన్న ఆమెకల చెదిరిపోయిం ది. శనివారం ఢిల్లీలో ని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడి యంలో జరిగిన సెలక్షన్ ట్రయల్స్‌లో వినేశ్ సెమీఫై నల్స్‌లోనే ఓటమి పాలైంది. మహిళల 53 కేజీల విభాగంలో జరిగిన హోరాహోరీ సెమీఫైనల్ పోరులో మీనాక్షి గోయత్ చేతిలో ఆమె 4-6 తేడాతో ఓడిపో యింది. ఈ ఓటమితో జపాన్‌లోని ఐచి-నగోయాలో జరగనున్న ఆసియా క్రీడలకు అర్హత సాధించే అవకా శాన్ని వినేశ్ కోల్పో యింది. గత 48 గంటలుగా నాట కీయ పరిణామాల మధ్య సాగిన ఆమె ప్రస్థానం చివ రికి నిరాశతో ము గిసింది. సుప్రీంకోర్టు జోక్యంతో చి వరి నిమిషంలో వినేశ్‌కు ఈ ట్రయల్స్‌లో పాల్గొనే అవకాశం దక్కింది.

# హాలియా మున్సిపాలిటీలో కుక్క పిల్లల దత్తత కార్యక్రమం

## -ప్రతిఒక్కరు పెంపుడు కుక్క, పిల్లులకు రేబిస్ వ్యాక్సిన్ వేయించండి- మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి, కమిషనర్ కె. రవీందర్ రెడ్డి

హాలియా (ప్రతినిధి) మే 30(ప్రజాదర్బార్):- నల్గొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశాలనుసారం హాలియా పురపాలక సంఘం ఆధ్వర్యంలో హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రా రెడ్డి అధ్యక్షతన వీధి కుక్కపిల్లల దత్తత కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి మాట్లాడుతూ వీధి కుక్కల ప్రాబల్యాన్ని తగ్గించడమే ఉద్దేశంగా వీధి కుక్క పిల్లలను దత్తత తీసుకునే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఇప్పటికే తమ ఇంట్లో పెంచుతున్న కుక్క పిల్లలకు, పిల్లులకు తప్పకుండా రేబిస్ వ్యాక్సినేషన్ వేయించాలని సూచించడం జరిగింది. మున్సిపల్ కమిషనర్ కే.రవీందర్ రెడ్డి మాట్లాడుతూ జంతు ప్రేమికులు మీ యొక్క పెంపుడు జంతువులను వీధుల్లో వదిలిపెట్టకుండా క్రమం తప్పకుండా వ్యాక్సినేషన్ వేయించాలని అదే విధంగా వీధి కుక్కల బెడదను తగ్గించేందుకు ఫ్యామిలీ ప్లానింగ్ (స్టెరి లైజేషన్) ప్రక్రియను కూడా చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా హాలియా మున్సిపాలిటీ రెండో వార్డుకు చెందిన యండి. అబ్రార్ మొహినుద్దీన్ (ప్రజాదర్బార్ రిపోర్టర్) తమ ఇంట్లో



పెంచుకుంటున్న ఫర్శన్ జాతికి చెందిన పిల్లి కి వ్యాక్సిన్ వేయించటం జరిగింది. ఈ కార్యక్రమంలో హాలియా మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్, స్థానిక వెటర్నరీ డాక్టర్ మహిపాల్ రెడ్డి ,2 వ వార్డు కౌన్సిలర్ సలహాదారు నకరికంటి సైదులు, 5 వ వార్డు కౌన్సిలర్ సలహాదారు చిట్టిపోలు కరుణాకర్,9వ వార్డు కౌన్సిలర్ చెరుపల్లి ముత్యాలు, కో - ఆప్షన్ సభ్యులు వర్కాల శేఖర్ రెడ్డి, చెన్ను పాల్గొన్నారు.

# కొయ్య కాళ్ల మంటల మోత..!! పశువులకేది మేత..!!

## - మండల వ్యాప్తంగా వరి పొలాల్లో కొయ్యలను తగలబెడుతున్న రైతులు.!- పొగతో బూడిదతో నిండిపోతున్న గ్రామాలు.!- వరి పంట వ్యర్థాలు తగలబెట్టవద్దని రైతులకు కనీస అవగాహన కల్పించని వ్యవసాయ అధికారులు.!- మేత లేక అల్లాడుతున్న పాడి పశువులు.!

ప్రజాదర్బార్, మోతె, మే 30:యాసంగి వరి కోతలు ముగిశాయి. వానకాలం సాగు సన్నద్ధతలో భాగంగా పొలాల్లోని గడ్డికి, వ్యర్థాలకు నిప్పంటిస్తుండడం ప్రమాదాలకు దారి తీస్తోంది. అవగాహన లోపంతో రైతులు కొయ్యలను కాల్చడం వల్ల తీవ్ర నష్టం వాటిల్లుతున్నది. భూసారం దెబ్బతిని దిగుబడులపై ప్రభావం చూపుతున్నది. పంట భూమిలో వరి కొయ్యలకు నిప్పుపెట్టడం వలన అనేక అనర్థాలు ఉన్నాయి. పొలం మడుల్లో మిగిలిపోయిన వరి కొయ్యలను కలియదున్నడానికి బదులు నిప్పుపెడుతున్నారు. దీంతో పర్యావరణ కలుషితం, నేలను సారవంతం చేసే జీవులు నశించిపోవడం, పంట దిగుబడిలో మార్పు వంటి దుష్పరిమాలు కలిగే అవకాశాలు ఉన్నాయి. వరి కొయ్యలను కాల్చడం వల్ల వాతావరణ కాలుష్యం పెరుగుతుంది. విపరీతమైన వేడితో భూమి సారాన్ని కోల్పోతుంది. ముఖ్యంగా నత్రజని, ఫాస్పరస్ లాంటి పోషక పదార్థాల శాతం, దిగుబడి తగ్గిపో తుందని, భూమికి పీచు పదార్థంగా ఉపయోగపడే అవశేషాలు కాలిపోతాయి. పంటలకు అవసరమైన ఖనిజ లవణాలు దెబ్బతింటాయని, మేలు చేసే సూక్ష్మజీవులు చనిపోయి పొలాల్లో తిరిగే పాములు ముంగిసలు, ఉడుములు, తొండలు ఇలా అనేక రకాల జీవరాసులు చనిపోయే ప్రమాదం ఉందని దీంతో ప్రకృతి సమతుల్యత దెబ్బతిని పంట దిగుబడులు తగ్గిపోతాయని అన్నారు. ఆలస్యంగా కోతకు వచ్చే పంటలు కల్లాల దగ్గరే ఉంటే ధాన్యం కాలిపోయే ప్రమాదం ఉందిని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరి కొయ్యలు నేలలో కలియ దున్నటం వల్ల సేంద్రీయ కర్బన శాతం పెరిగి దిగుబడులు 5 నుండి 10 శాతం వరకు పెరిగే అవకాశం ఉ ందని, దుక్కి దున్నే సమయంలో సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ చల్లితే అవశేషాలు రెండు వారాల్లో మురిగి పోషకాలుగా అందుబాటులోకి వస్తాయని ఫలితంగా డీఏపీ వాడకం సగం వరకు తగ్గుతుందని, కలియ దున్నితే ఎకరాకు దాదాపుగా టన్ను ఎరువు తయారవుతుం దన్నారు. మొక్కలకు 2 శాతం నత్రజని, 4 శాతం ఫాస్ఫరస్ అదనంగా అందుతుందని, వీటితోపాటు జింకు, మాంగనీస్, ఇనుము మరియు



క్యాల్షియం లాంటి సూక్ష్మధాతువులు అంది పంటకు మేలు చేకూరుస్తాయి. నేలలో కరగని మూలకాలను అనుకూలంగా మార్చుతుంది. నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందని అన్నారు. కొయ్యకాళ్లను భూమిలో కలియదున్నితే గడ్డి ద్వారా పోషకాలు తిరిగి నేలకు చేరుతాయని, పొలం దున్నే 10 రోజులు ముందు గడ్డిని పొలంలో పరిచి నీరు అందించాలి, సూపర్ ఫాస్ఫేట్ చల్లాలి. దీంతో భూమి దెబ్బతినడం నుంచి తప్పించడం కాకుండా భూమిలో సేంద్రీయ పదార్థాల స్థాయిని పెంచవచ్చని వ్యవసాయనిపుణులు సూచిస్తున్నారు. ఇప్పటికైనా మండల వ్యాప్తంగా ఉన్నటువంటి గ్రామాలలో వ్యవసాయ అధికారి రైతులకు తగు అవగాహన కల్పించాలని పర్యావరణానికి భూ సాంద్రతకు నష్టం వాటిల్లకుండా వ్యవసాయాన్ని రైతులు ఎలా చేయాలో రైతాంగంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి గ్రామాల్లోని రైతుల్లో వ్యవసాయంపై పర్యావరణం పై కల్పించాలని మండల అధికారులు సంబంధిత పర్యావరణ వ్యవసాయ శాఖ అధికారులు వ్యవసాయ పొలాల్లో కోయకాల కాల్చివేతను రైతులు నిలిపివేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు పాడి పశువుల రైతులు కోరుతున్నారు.

# కాళేశ్వరం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యునిగా తాటిపెల్లి రాజన్న ప్రమాణ స్వీకారం



ముత్తారం,మే30(ప్రజాదర్బార్) ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం ముక్తీశ్వర స్వామి దేవస్థానం నూతన ట్రస్ట్ బోర్డు మెంబర్గా ముత్తారం మండల కేంద్రానికి చెందిన తాటిపెల్లి రాజన్న శనివారం ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు.ఆలయ ప్రాంగణంలో ట్రస్ట్ చైర్మన్ అవదానుల మోహన్ శర్మ ఈఓ తో పాటు పండితుల వేదమంత్రోచ్చారణలు,మంగళవాయిద్యాల నడుమ అధికారులు ఆయన చేత పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు.అంతకుముందు రాజన్న స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయనను స్థానిక ప్రజాప్రతినిధులు,ముఖ్య నాయకులు, ముత్తారం మండల ప్రజాప్రతినిధులు శాలువాలు,పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం తాటిపెల్లి రాజన్న మాట్లాడుతూ,దక్షిణ కాశీగా పేరొందిన కాళేశ్వరం దేవస్థాన ట్రస్ట్ బోర్డు మెంబర్గా సేవ చేసే భాగ్యం దక్కడం తన పూర్వజన్మ సుకృతమన్నారు.తన నియామకానికి సహకరించిన రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు పీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు కు మంథని నియోజకవర్గ పెద్దలకు, ప్రజాప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వసతుల కల్పనకు, అలాగే దేవాలయ సమగ్ర అభివృద్ధికి పాలకమండలి సభ్యులతో కలిసి శాయశక్తులా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ తో పాటు డైరెక్టర్లు,ప్ర ముఖులు,ఆలయ అధికారులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడాలి

## సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాయం చిన్న చంద్రన్న

మహబూబాబాద్ రూరల్ మే 30 (ప్రజాదర్బార్): కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాయం చిన్న చంద్రన్న అన్నారు. పార్టీ కేంద్ర కమిటీ పిలుపు లో పిలుపులో భాగంగా శనివారం మహబూబాబాద్ లోని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ కార్యాలయం వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా చంద్రన్న మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజలకు పొదుపును బోధిస్తూ ఆచరణలో ప్రజలపై ఆర్థిక భారాలు మోపటం తన ద్వంద వైఖరికి నిదర్శనమని అన్నారు. ఆయిల్ కంపెనీలకు నష్టం వస్తుందని పేరుతో పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను పెంచుకోమని అనుమతినిస్తూ ప్రజలపై వేలకోట్ల బారాలు మోపటం సరికాదని అన్నారు. ఓటర్ ప్రత్యేక జాబితా సవరణ (సర్) పేరుతో తన వ్యతిరేకుల ఓట్లను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. రాజ్యాంగ వ్యతిరేకమైన ఈ పనికి సుప్రీంకోర్టు సైతం బలపరచడం దురదృష్ట కరమన్నారు. సహజ సర్వసంపదలను కార్పొరేట్ కొత్త సంస్థలకు అప్పచెప్పుతున్న మోడీ ప్రభుత్వం అదాని, అంబానీ చేతిలో బంది అయిందని అన్నారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టం చేస్తానని ఇచ్చిన హామీ విస్మరించారని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేయం) ఆధ్వర్యంలో జరుగుతున్న పోరాటాలలో రైతాంగం పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. లౌకిక, ప్రజాస్వామ్య, సోషలిస్టు దృక్పధాన్ని తెలియజేసే ప్రియాంబుల్ కు వ్యతిరేకంగా మోడీ




ప్రభుత్వం చర్యలను తీవ్రతరం చేసిందని అన్నారు. ప్రశ్నించే వారిని, ప్రతిపక్షాల నిర్మూలనకై ఈడి, సిబిఐ, ఇన్కంటాక్స్, ఎన్ఐఏ ఏలాంటి కేంద్ర ప్రభుత్వ సంస్థలను తన వ్యతిరేకులపై ప్రయోగించటం సరికాదన్నారు. సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మే 29,30 తేదీలలో దేశవ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చిందని దానిలో భాగంగా ఈ నిరసన కార్యక్రమం నిర్వహించామని సిపిఐ (ఎంఎల్) మాస్ లైవ్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ నాయకులు పూనెం ప్రభాకర్, డివిజన్ నాయకులు ఊడుగుల రాములు, ఆవుల కట్టయ్య, ఇక బిక్షం, బూర్గుల మోష, గద్దల వెంకటయ్య, తుపాకుల వెంకన్నతో పాటు బాలు, మహేష్, మహేందర్, మురళి పాల్గొన్నారు...

# భైంసా ప్రయాణ ప్రాంగణంలో భద్రత శూన్యం

## - తక్షణమే నిఘా నేత్రాలను ఏర్పాటు చేయాలి
## - సామాజిక కార్యకర్త కాంబ్లే సాహెబ్ రావు డిమాండ్

ముధోల్ నియోజకవర్గం ప్రతినిధి, మే30(ప్రజ దర్బార్):నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని ప్రయాణ ప్రాంగణంలో ప్రయాణికులకు కనీస భద్రత కరువైందని ముధోల్ నియోజకవర్గం సామాజిక కార్యకర్త కాంబ్లే సాహెబ్ రావు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం మధ్యాహ్నం 12:20 నిమిషాల ప్రాంతంలో భైంసా ప్రయాణ ప్రాంగణంలో ముగ్గురు ప్రయాణికుల మొబైల్ ఫోన్లు చోరీకి గురైన ఘటనపై ఆయన తీవ్రంగా స్పందించారు.ఘటన జరిగిన సమయంలో బస్ స్టాండ్లో కనీసం ఒక్క పోలీస్ అధికారి కూడా అందుబాటులో లేకపోవడం శోచనీయమన్నారు. తానే స్వయంగా పోలీసులకు ఫోన్ చేసి రప్పించగా, అక్కడ (నిఘా నేత్రాలు) సీసీ కెమెరాలు లేవని, పోలీస్ స్టేషన్కు వెళ్లి ఫిర్యాదు చేయాలని పోలీసులు బాధితులకు చెప్పడం బాధ్యతారాహిత్యంగా ఉందన్నారు.ఈ సందర్భంగా కాంబ్లే సాహెబ్ రావు మాట్లాడుతూ.. రోజువారీగా వేలాది మంది మహిళలు, విద్యార్థినులు, వృద్ధులు తిరిగే భైంసా బస్ స్టాండ్లో కనీసం సీసీ కెమెరాలు లేకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోందన్నారు . శనివారం ఫోన్లు పోయాయి, రేపు మహిళలపై అత్యాచారాలు లేదా పెద్ద ఎత్తున బంగారు ఆభరణాల దొంగతనాలు జరిగితే బాధ్యులు ఎవరు? అని ప్రశ్నించారు. సీసీ కెమెరాలు లేకపోతే బాధితులకు



న్యాయం ఎలా జరుగుతుందని నిలదీశారు.కావున, పోలీస్ శాఖ , ఆర్టీసీ అధికారులు తక్షణమే స్పందించి భైంసా బస్ స్టాండ్ పరిసర ప్రాంతాలలో అత్యాధునిక సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, అలాగే ప్రయాణికుల భద్రత నిమిత్తం అవుట్ పోస్ట్ సిబ్బందిని నిరంతరం అందుబాటులో ఉంచాలని ఆయన కోరారు.

# బాల్య వివాహాలను అరికట్టాలి:జిల్లా కలెక్టర్




వికారాబాద్ జిల్లాప్రతినిధి, మే 30(ప్రజాదర్బార్) బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రజల్లో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ సూచించారు. 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా వారోత్సవాల సందర్భంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో బాలల మాక్ పార్లమెంట్ - స్నేహ కౌమార బాలికలతో బాలల హక్కుల సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ మాట్లాడుతూ.. విద్య ద్వారానే ఉన్నత శిఖరాలను అధిగమించవచ్చని దానికి విద్యార్థులు తమ నైపుణ్యాన్ని మెరుగు పరుచుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. విద్యార్థి దశ నుండే సమాజంపై అవగాహన కలిగి ఉండాలని ఆయన తెలిపారు. అసెంబ్లీ, పార్లమెంటరీ సమావేశాల్లో చర్చించే విషయాలపై కూడా అవగాహన కల్పించుకోవాలని ఆయన తెలిపారు. నూతనంగా వచ్చిన ఏఐ విధానంపై అవగాహన కల్పించుకుని సాంకేతికతను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశాభివృద్ధి సాధ్యం అని మహాత్మా గాంధీ సూచించిన విషయాన్ని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. విద్యార్థులు భవిష్యత్తులో తమ లక్ష్యాన్ని ఎంచుకోవడంలో ఉన్నత అధికారుల సలహాలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామ పంచాయతీ స్థాయిలో స్నేహ సంఘాల్లో సభ్యులుగా చేరాలని కలెక్టర్ సూచించారు. ఇప్పటికి జిల్లాలో 4500 స్నేహ సభ్యులుగా నమోదు చేసుకున్నారని, స్నేహ సంఘాలను బలోపేతం చేయడానికి కృషి చేయాలని, జిల్లా యంత్రాంగం తరపునుంచి తమ సహకారం కచ్చితంగా ఉంటుందని కలెక్టర్ తెలిపారు. మాక్ పార్లమెంటరీలో విద్య, ఆరోగ్యం, హోం శాఖలపై చర్చించడం జరిగింది. వ మంత్రులుగా స్నేహ సంఘాల సభ్యులు మంచి పాత్రను పోషిం చారని జిల్లా కలెక్టర్ అభినందించారు. నూతన అక్షరా స్యులుగా చదువు నేర్చుకున్న అభ్యాసకులకు, చదువు నేర్పిన వాలంటీ ర్లకు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ శ్రీనివాస్, అదనపు డీఆర్డీఏ నర్సింలు, పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉమేష్ కుమార్, వయోజన విద్య జిల్లా ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ బాబు, డీపీఎం నర్సింలు, కొమరయ్య, శేఖర్, నర్సింలు, జిల్లా మహిళా సమైఖ్య అధ్యక్షురాలు జానకీ, కార్యదర్శి శ్వేత, కోశాధికారి భాగ్యలక్ష్మి లతో పాటు స్నేహ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# స్వామినాథన్ కమిషన్ ప్రకారం పెట్టుబడులకు అనుకూలంగా మద్దతు ధర అందించాలి

## - రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టి వెంకన్న, అధ్యక్షులు నెల్లూరు నాగేశ్వరరావు - కేంద్రం ప్రకటించిన మద్దతు ధరలపై సంయుక్త కిసాన్ మోర్చా నిరసన




డోర్నకల్ ఆర్సి ఇంచార్జ్ ఎన్ పుష్ప మే 30 (ప్రజాదర్బార్): స్వామినాథన్ కమిషన్ సూచనల మేరకు పెరిగిన పెట్టుబడి ధరలకు అనుకూలంగా ఎంఎస్పి గ్యారెంటీ మద్దతు ధర అందించాలని జిల్లా రైతు సంఘం కార్యదర్శి శెట్టి వెంకన్న, అధ్యక్షులు నెల్లూరు నాగేశ్వరరావు లు డిమాండ్ చేశారు. శనివారం డోర్నకల్ మండల కేంద్రంలో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మసీద్ సెంటర్లో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో కాపీలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా శెట్టి వెంకన్న, నెల్లూరు నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రం పెంచిన మద్దతు ధర సాగు పెట్టుబడులకు అతీతంగా ఉందన్నారు. పె భారంగా మారిందని.. ఉ పాధి లేక కూలీలు పట్టణాలకు వలస పోతున్నారని... తక్షణమే ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ సూచనల మేరకు పెరిగిన పెట్టుబడులకు అనుకూలంగా ఎంఎస్పి గ్యారెంటీ మద్దతు ధర అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దాసరి మల్లేష్, ఎల్లావుల నరసింహారావు, కోటమర్తి ప్రభాకర్, వీరన్న, పాపయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన సామాజిక కార్యకర్త గార్లపాటి మహేష్ రెడ్డి




నడిగూడెం ప్రజా దర్బార్ న్యూస్;రెక్కాడితేనే ఆ కుటుంబం పూట గడవని పరిస్థితి లో ఉన్న ఆ కుటుంబం ఆర్థిక పరిస్థితి బాగాలేక అనారోగ్యం పాలైన ఆ యువకుడికి తానున్నానంటూ భరోసా కల్పిస్తూ 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన మానవత్వం చాటుకున్న గార్లపాటి మహేష్ రెడ్డి మనసు అభినందనీయమని అన్నారు. మండల పరిధిలోని కరివిరాల గ్రామానికి చెందిన పాతకోట్ల హరీష్ అనారోగ్య పాలై హాస్పిటల్ నుండి ఇంటికి రాగానే ఆ యువకుడి కుటుంబానికి మహేష్ రెడ్డి శనివారం నగదును అందజేశారు. ఆర్థిక సహాయం అందజేసిన మహేష్ రెడ్డికి హరీష్ తోపాటు హరీష్ తల్లిదండ్రులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంతోష్, శశిధర్, రమేష్ శ్రీధర్ పాల్గొన్నారు

## చిన్నరాతుపల్లిలో పౌర హక్కుల దినోత్సవం



కాల్వశ్రీరాంపూర్,మే30(ప్రజాదర్బార్): మండలంలోని చిన్నరాతుపల్లి గ్రామ ఎస్సీ కమ్యూనిటీ హాల్ వద్ద శనివారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు.సర్పంచ్ వోల్లాల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో పౌర హక్కుల పరిరక్షణ, సమానత్వం,సామాజిక న్యాయం,కుల వివక్షత,రాజ్యాంగం కల్పించిన హక్కులు,విధులపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ అధికారి డి.తిరుపతి మాట్లాడుతూ..సమాజంలోని ప్రతి వర్గానికి రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. కుల మతాలకు అతీతంగా అందరం సోదర భావంతో కలిసిమెలిసి ఉండాలని సూచించారు.ఎక్కడ కూడా అంటరానితనం ఆసమానతలు లేకుండా మానవులంతా ఒక్కటే అనే విధంగా ముందుకు వెళ్లాలని సూచించారు.అనంతరం మండల వైద్యాధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రజలు తమ హక్కులను తెలుసుకొని వాటిని సద్వినియోగం చేసుకోవడంతో పాటు బాధ్యతలను కూడా సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గిర్దావర్ వినోద్ కుమార్,గ్రామ పాలన అధికారి స్వాతి పాల్గొన్నారు.అనంతరం గ్రామస్థులకు పౌర హక్కులపై అవగాహన కల్పించి,రాజ్యాంగ విలువలను పరిరక్షించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.



తూరుపున అరుదెంచే
సూర్యుడి తేరు వెలుగుల
ఎరుపు కాంతి పుంజాలు
పరచుకున్న నింగి దారులు
తొంగి చూసి దూరాన
రానున్న మిత్రుడి రాకకై
ఆతృత తో ఎదురుచూస్తూ
వంగి నిలిచిన చిన్ని చెట్టు....
తరలివచ్చు దినకరునికి
ధరణి ద్వారాన వేలాడు
తలిరాకుల తోరణాలుగా
తన శాఖలను భావించె!
గాలితో గుసగుసగా
కబురు తెలిసిన ఆకులు
గలగలమను సవ్వడితో
సరిగమలు ఆలపించె!
గగనంలో ఎగిరే విహగాళి
రెక్కలు జెండాల్లా ఊపి
చుక్కల దారిలో వచ్చు
చక్కని తేరును స్వాగతించె!
కాళ్ళు కడగాలని
కడలేని ఆరాటంతో
కడలి త్వర త్వరగా
కెరటాలను తీరానికి తరిమె!
రానున్న వెలుగులకు.

**రచన: బంట్రోతు రామాంజనేయులు ఎం ఏ, ఎం ఏ,బి. ఎడ్, సద్దలోనిపల్లి గ్రామం,మల్దకల్ మం, జోగులాంబ గద్వాల జిల్లా.**

## రాబోయే సామాజిక -- రాజకీయ

# పోరులో బీసీలు అగ్రగామిగా ఉండాలి





సూర్యాపేట, ప్రజాదర్బార్ ప్రతినిధి: శ్రీకృష్ణ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలో 10వ తరగతి విద్యార్థుల కోసం నిర్వహించిన కెరీర్ గైడెన్స్ కార్యక్రమం మరియు ప్రతిభా పురస్కారాల సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి యాదవ సంఘం ప్రముఖులు, ట్రస్ట్ సభ్యులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో జరుగుతున్న సామాజిక మార్పులు మరియు రాజ్యాధికార పోరాటంలో యాదవులు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ, "కాలం మారుతోంది... కాలంతో పాటు మన ఆలోచనలు, రాజకీయ నిర్ణయాలు కూడా మారాలి. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు కలిసికట్టుగా రాజ్యాధికారాన్ని సాధించాల్సిన సమయం ఆసన్నమైంది. రాబోయే సామాజిక పోరులో యాదవులు అగ్రగామిగా నిలిచి బీసీల రాజ్య స్థాపనకు నాయకత్వం వహించాలి" అని అన్నారు. యాదవులు చారిత్రాత్మకంగా అణచివేతకు గురయ్యారని, విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో తమకు రావాల్సిన అవకాశాలను కోల్పోయారని పేర్కొన్నారు. అగ్రవర్గాలు తమ ఆధిపత్యాన్ని కాపాడుకోవడానికి ఎన్నో దశాబ్దాలుగా ప్రణాళికాబద్ధంగా పనిచేస్తుంటే, బడుగు బలహీన వర్గాలు మాత్రం ఇంకా ఐక్యత సాధించలేక పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. "75 సంవత్సరాలుగా అధికారానికి దూరంగా ఉన్న బీసీలు ఇక ప్రేక్షకులుగా ఉండకూడదు. అధికారాన్ని కోరుకోవడం కాదు... అధికారాన్ని సాధించుకోవాలి. బీసీల రాజ్యం వచ్చినప్పుడే విద్య, ఉద్యోగాలు, సంక్షేమం, సామాజిక న్యాయం నిజమైన అర్థంలో ప్రజలకు అందుతాయి" అని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులు ఇప్పటికీ సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, బీసీల రాజ్యాధికారం వచ్చినప్పుడు విద్యకు అత్యున్నత ప్రాధాన్యత లభిస్తుందని అన్నారు. పేదల పిల్లలు కూడా ప్రపంచ స్థాయి విజయాలు సాధించేలా అవకాశాలు కల్పించగలమని పేర్కొన్నారు. "కపటం, మోసం, దగా తెలియని యాదవ జాతికి సమాజంలో ప్రత్యేక గౌరవం ఉంది. అందుకే యాదవులు కేవలం తమ జాతికే కాకుండా అన్ని బడుగు బలహీన వర్గాలను ఐక్యం చేస్తూ బీసీ రాజ్య సాధన ఉద్యమానికి నాయకత్వం వహించాలి" అని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రాజ్యాధికార ఉద్యమం వేగంగా విస్తరిస్తోందని, రాజకీయ నిర్ణయాలు తీసుకునే సమయంలో యాదవ ప్రముఖులు, యువత, మేధావులు బీసీల రాజ్య స్థాపనకు అనుకూలంగా ముందుకు రావాలని కోరారు.

సమాజంలో ఇతర వర్గాలు తమ భవిష్యత్ తరాల కోసం విద్యా, సామాజిక రంగాల్లో ముందడుగు వేస్తున్నాయని గుర్తుచేస్తూ, అదే స్ఫూర్తితో యాదవ సమాజం కూడా విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భవిష్యత్ తరాలకు అండగా నిలవాలనే లక్ష్యంతో శ్రీకృష్ణ సేవా ట్రస్ట్ నిరంతరం కృషి చేస్తోందని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ 10వ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, వారి తల్లిదం డ్రులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు: మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మరియాద సైదులు యాదవ్, లింగమంతుల స్వామి, ట్రస్ట్ చైర్మన్ పోలబోయిన నర్సయ్య యాదవ్, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్, వజ్జె వీరన్న యాదవ్, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ యాదవ్, నాగరాజు, వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పీటీసీ శీలం సైదులు, గొడ్డెటి సైదులు, మట్టపల్లి రాము, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ సుంకరబోయిన రాజు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ ఆంజనేయ స్వామి పల్లకీ సేవ

# దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం

రంగారెడ్డి బ్యూరో/షాద్ నగర్ 30 మే (ప్రజాదర్బార్):- షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీ రామ నామస్మరణతో మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్రాచార్య, అర్చకులు, ప్రమోద్, సునీల్ పంతులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పులిమామిడి శ్రీశైలం గౌడ్, జి.వసంతరావు, అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్ ముదిరాజ్, శంకర్ గౌడ్, క్యాసెట్ శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, యాదగిరి,



తులసి రామ్, రఘునందన్ రెడ్డి, సుప్ప నర్సింలు, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, శంకరయ్య, వీఆర్వో బచ్చన్న, సుప్ప కృష్ణయ్య, పి.ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, జగన్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, రవి, హనుమంత్ రెడ్డి, రవీందర్, నరసింహులు, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ, బిస్కెట్లు, టవల్స్ పంపిణీ



దౌల్తాబాద్,మే 30 (ప్రజా దర్బార్ ) దౌల్తాబాద్ మండల పరిధిలోని చెట్ల నర్సపల్లి గ్రామంలో ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీలకు సర్పంచ్ దుబాషి లక్ష్మీ ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లు, బిస్కెట్లు, టవల్స్ పంపిణీ చేశారు. అలాగే కూలీలు ఎండకు ఇబ్బంది పడకుండా పనిస్థలంలో టెంట్ ఏర్పాటు చేసి నీడ సౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్దుబాషి లక్ష్మీ మాట్లాడుతూ, మండుతున్న ఎండల్లో ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కూలీల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. గ్రామాభివృద్ధిలో ఉపాధి హామీ కూలీల పాత్ర ఎంతో కీలకమైందని, వారి సంక్షేమానికి గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్న నేపథ్యంలో కూలీలు తగిన జాగ్రత్తలు పాటించాలని, తరచూ నీరు, మజ్జిగ వంటి ద్రవపదార్థాలు తీసుకోవాలని సూచించారు. పనివేళల్లో విశ్రాంతి కోసం టెంట్ ఏర్పాటు చేయడం ద్వారా ఎండ ప్రభావం నుంచి కొంత ఉపశమనం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి, దుబాషి భాస్కర్, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## కార్మిక హక్కుల సాధనకు సిఐటియు నిరంతరం పోరాటం

## - సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జి. శ్రీధర్ రావ

జిన్నారం, మే 30 (ప్రజాదర్బార్): కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం సిఐటియు నిరంతరం పోరాటం చేస్తోందని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జి. శ్రీధర్ రావు అన్నారు. సిఐటియు 56వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం న్యూలాండ్ పరిశ్రమ సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సిఐటియు జెండాను ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సిఐటియు స్థాపన నాటి నుంచి పోరాట బాటలో కొనసాగుతోందని ఆయన పేర్కొన్నారు. కార్మికుల హక్కులను కాపాడుకోవాలంటే సంఘటిత శక్తిగా ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలను ఎదుర్కొంటూ, కార్మిక సంక్షేమం కోసం సిఐటియు పోరాటాలను మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యూలాండ్ పరిశ్రమ సిఐటియు యూనియన్ జనరల్ సెక్రటరీ వెంకటేష్ గౌడ్,



ఎస్. దేవేందర్, పి. నరసింహ గౌడ్, ఎన్. వీరేశం, డి. హుస్సేన్, బి. రవి, కార్మికులు ఎండి. సత్తార్, గోవిందరావు, వెంకటేశ్వరరావు, రాంబాబు, వర్మ, సుబ్రహ్మణ్యం, రామరాజు నాయుడు, సతీష్, లక్ష్మీపతి, దశరథరావు తదితరులు పాల్గొన్నారు.

## పెట్రో ధరల పెంపుపై ఎమ్మెల్యే సైకిల్ యాత్ర

తుర్కపల్లి,ప్రజాదర్బార్ మే 30: పెట్రోల్,డీజిల్ ధరల పెరుగుదలకు నిరసనగా ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య యాదగిరిగుట్ట నుంచి తుర్కపల్లి వరకు శుక్రవారం సైకిల్ యాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా తుర్కపల్లి మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతుల సమస్యలను తెలుసుకున్నారు.జూన్ 2లోగా ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలని,కేంద్రాల్లో ధాన్యం నిల్వలు కనిపిస్తే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని అధికారులను హెచ్చరించారు. లారీల ఏర్పాటు,హమాలీల నియామకంతో కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.అనంతరం వెంకటాపురం సమీపంలో మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీలను గుర్తించిన ఎమ్మెల్యే, మంత్రి సీతక్కతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు.

## భువనగిరిలో వీధి కుక్కలు, కోతుల బెడద నివారించాలి: బీఆర్ఎస్



భువనగిరి,ప్రజాదర్బార్ మే 30: భువనగిరి పట్టణ బీఆర్ఎస్ శాఖ ఆధ్వర్యంలో కౌన్సిలర్లు,పార్టీ నాయకులు కలిసి మున్సిపల్ కమిషనర్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు.పట్టణంలో వీధి కుక్కలు,కోతుల దాడులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,ఇటీవల తారకరామనగర్‌లో ఓ బాలుడు కన్ను కోల్పోగా,హౌసింగ్ బోర్డు ప్రాంతంలో మరో బాలుడు తీవ్రంగా గాయపడిన ఘటనలను ప్రస్తావించారు.35 వార్డుల పరిధిలో ఉన్న కుక్కలు,కోతులను వెంటనే పట్టుకునే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.అదేవిధంగా,మున్సిపల్ మెప్మా విభాగంలో అవినీతి ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి,బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.అవినీతికి పాల్పడిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని,లేకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఏవి కిరణ్,అజీమ్, పెంట నర్సింహ్మా,తాడూరి భిక్షపతి,శ్రీను,అంజద్ తదితరులు పాల్గొన్నారు.

### ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి

వికారాబాద్ జిల్లా, తాండూర్ మున్సిపల్ వార్డ్ నెం. 2 పరిధిలోని తాండూర్ గ్రామంలోని సర్వే నెం. 131/5/1 లో గల, 729 చదరపు గజాలు (609.44 చదరపు మీటర్లకు సమానమైన) నంబరు 13వ నంబర్ గల బహిరంగ నివాస స్థలం యొక్క ఒరిజినల్ పత్రాలు

అధికారిక పని నిమిత్తం సదరు పత్రం యొక్క ఫోటో కాపీ తీసుకోవడానికి నేను 15.04.2026 తేదీన నా నివాసం నుండి జిరాక్స్ కేంద్రానికి ప్రయాణిస్తున్నప్పుడు నా అసలు పత్రాన్ని పోగొట్టుకున్నానని, విచారణ చేసినప్పటికీ నా ప్రయత్నాలు ఫలించలేదని మరియు దాని ఆచూకీ కనుగొనలేకపోయానని దీని ద్వారా తెలియజేస్తున్నాను.

అందువల్ల, సంబంధిత శాఖ నుండి నకిలీ పత్రాలను పొందడం కోసం, పత్రాలు పోయినందుకు ఫిర్యాదు నమోదు చేసి, ఎఫ్ఐఆర్ జారీ చేయవలసిందిగా సమర్థ అధికారిని నేను అభ్యర్థిస్తున్నాను మరియు వారికి నేను ఎప్పటికీ కృతజ్ఞుడనై ఉంటాను.

ఇట్లు..
శ్రీమతి ముంతాజ్ బేగం,
R/o 2-1-23/6, సాయిపూర్,
తాండూరు వికారాబాద్ జిల్లా.
సెల్ నెం. 9848460272

# వి వో ఏ ల సమ్మెకు తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు..

ప్రజా దర్బార్ చింతకాని మే 30....(ప్రతినిధి) చింతకాని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట 12 రోజులుగా జశ్రు లు శాంతియుత నిరవధిక సమ్మె చేస్తున్న వారికి చింతకాని మండల తెలుగుదేశం పార్టీ బృందం సంపూర్ణ మద్దతు తెలియజేసినది ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాస్ రావు మాట్లాడుతూ గత 28 సంవత్సరాలుగా చాలీచాలని 5000 రూపాయలు వేతనంతో గ్రామ దీపికలు పనిచేస్తున్నారని వారి కుటుంబాలు ఈ జీతాలు సరిపోక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వారికి కనీస వేతనం నెలకు 20,000 రూపాయలు ఇవ్వాలని అలాగే సామాజిక భద్రత కింద వారి కుటుంబానికి బీమా సౌకర్యం వర్తింపచేయాలని సీనియర్లు గా పనిచేస్తూ హైయర్ ఎడ్యుకేషన్ నటువంటి వారిని ఒవతీజూ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఎందు సీసీలుగా ప్రమోషన్ ఇవ్వాలని జీవో నెంబర్ 58 ని సవరించాలని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వారి న్యాయమైన డిమాండ్ల పట్ల సానుకూలంగా స్పందించాలని ఆయన కోరారు ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మరియు పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి



శాఖ మాత్యులు వీరి యొక్క కనీస డిమాండ్లు నెరవేర్చి వీరిని ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో మండల తెలుగు రైతు నాయకులు పెంట్యాల రామారావు తెలుగుదేశం పార్టీ నాయకులు గురజాల మాధవరావు నెల్లూరు శేషగిరి మల్లాది వెంకట సుధాకర్ వంకాయలపాటి రాధాకృష్ణ తదితర నాయకులు పాల్గొని గ్రామదీపికలకు సంఘీభావం తెలిపినారు

# ఘనంగాఘమంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు



ఇల్లందకుంట ప్రతినిధి, మే 30 (ప్రజాదర్బార్): రాష్ట్ర ఐటీ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా పెద్ది కుమార్ మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ రాష్ట్రం వరకు వివిధ హోదాల్లో ప్రజాసేవ చేస్తూ రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న నాయకుడు శ్రీధర్ బాబు అని కొనియాడారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి వెంటనే స్పందించే నాయకుడిగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో శ్రీధర్ బాబు విశేష కృషి చేశారని, మేనిఫెస్టో కమిటీ ఛైర్మన్‌గా రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి అన్ని వర్గాల ప్రజల అభిప్రాయాలను ప్రతిబింబించేలా మేనిఫెస్టో రూపకల్పనలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం పట్ల ఆయన అంకితభావంతో పనిచేస్తున్నారని అన్నారు. కనుమల్ల సంపత్, గంగారం మహేష్, పెద్ది శివకుమార్, కొరకండ్ల శ్రీనివాస్, గుత్తికొండ రవికుమార్, మీసా రాజయ్య, జిల్లెల్ల సందీప్ రెడ్డి, మాదుదా తిరుపతిరెడ్డి, బైరెడ్డి కొండారెడ్డి, బండి మల్లయ్య, మర్రి వీరారెడ్డి, మూడేళ్ల రమేష్, బొమ్మ శ్రీనివాస్, కారింగుల రాజేందర్, సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, గొడుగు మానస, గూడెపు ఓదెలు, ఆరే రమేష్ రెడ్డి, మారేపల్లి వేణు, గైకోటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# సీఐటీయూ 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుక....



తుర్కయంజాల్, మే 30 (ప్రజా దర్బార్) జిహెచ్ఎంసి ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని తుర్కయంజాల్, తొర్రూరు, డివిజన్లలో సీఐటీయూ 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. బ్రాహ్మణపల్లి చౌరస్తా ఆటో స్టాండ్ వద్ద జరిగిన కార్యక్రమంలో సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు డి. కిషన్ జెండా ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. కిషన్ మాట్లాడుతూ, కార్మిక వర్గ ఐక్యత, హక్కుల పరిరక్షణ, శ్రమజీవుల సంక్షేమం కోసం సీఐటీయూ గత 55 సంవత్సరాలుగా నిరంతర పోరాటాలు చేస్తోందని తెలిపారు. కార్మిక వ్యతిరేక విధానాలు, నయా ఉదారవాద ఆర్థిక విధానాలు, పెట్టుబడిదారీ దోపిడీకి వ్యతిరేకంగా సంస్థ ఎప్పటికప్పుడు ఉద్యమాలు నిర్వహిస్తూ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తోందన్నారు. 1970 మే 30న స్థాపించబడిన సీఐటీయూ దేశవ్యాప్తంగా పారిశ్రామిక, అసంఘటిత మరియు ప్రభుత్వ రంగ కార్మికులను ఐక్యం చేస్తూ వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత, సామాజిక రక్షణ, కార్మిక చట్టాల అమలు వంటి అంశాలపై అనేక ఉద్యమాలు చేపట్టిందని పేర్కొన్నారు. ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సీఐటీయూ జెండా ఆవిష్కరణ అనంతరం కేక్ కట్ చేసి, కార్మికులు పరస్పరం స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. కార్మికుల ఐక్యతను చాటుతూ సంస్థ లక్ష్యాలు, పోరాట చరిత్రను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఎ. మాధవరెడ్డి, తుర్కయంజాల్ ఆటో ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు గుర్ల వినోద్ కుమార్, ఉపాధ్యక్షుడు రాజు, కోశాధికారి శేఖర్ రెడ్డి, ఆటో డ్రైవర్లు నాగరాజు, యాదగిరి, రామకృష్ణారెడ్డి, మహేష్, నరసింహ, బీరప్ప, యాదయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లి ఇద్దరు కూతుర్లు కు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు

## హర్షం వ్యక్తం చేసిన మీటిల్ల గ్రామ ప్రజలు

ప్రజాదర్బార్, ఇబ్రహీంపట్నం, మే30: మేటిల్ల గ్రామానికి చెందిన తల్లి కూతుర్లు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు చేసుకున్నారు. హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన హల్లెల్ మ్యూజిక్ స్కూల్ ఆధ్వర్యంలో 2 ఫిబ్రవరి 2026 తేదీన ఈ కార్యక్రమంలో 22 దేశాల నుండి 2 వేల మంది కీబోర్డ్ వాయిద్య కారులు గంటపాటు ఆపకుండా కీబోర్డు వాయించారు. ఇందులో 777 మంది గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్ అందుకున్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం మేటిల్ల గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ గా పనిచేస్తున్న గుంటి అరుణ, తన ఇద్దరు కూతుర్లు అయినటువంటి గుంటి అభిజ్ఞ రోజ్ (10), గుంటి శ్రీ విజ్ఞ (8) లు శుక్రవారం గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్ అందుకున్నారు. వీరందరికీ వ్యవస్థాపకుడు అగస్టీన్ దండింగి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ విజయంతో గుంటి అరుణ అంగన్వాడీ టీచర్ గా పని చేస్తూ కూడా ఈ ఘనతను సాధించడం పట్ల కుటుంబ




సభ్యులతో పాటు కుటుంబానికి, గ్రామంతో పాటు పాఠశాలలలో ఇక్కడ ప్రాంతానికి గర్వకారణంగా నిలిచారు. వీరు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని గ్రామస్తులు ఆకాంక్షించారు.

# ముత్తారం లో మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

## ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల,మజ్జిగ ప్యాకెట్ పంపిణీ

ముత్తారం,మే30(ప్రజాదర్బార్):తెలంగాణరాష్ట్ర ఐటీ,పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకుని ముత్తారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు కేక్ కట్ చేసి,ముత్తారం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు,మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అనంతరం అడవిశ్రీరాంపూర్ గ్రామంలో 100 రోజుల ఉపాధి హామీ పనుల్లో పాల్గొన్న కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసి,కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు ఆయురారోగ్యాలతో,ప్రజాసేవలో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర అభివృద్ధి,ప్రజా సంక్షేమం కోసం ఆయన అందిస్తున్న సేవలను కొనియాడుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి




సదానందం,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్ల బాలాజీ,మాజీ జెడ్పిటిసి నాగినేని జగన్మోహన్రావు,కమాన్పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య,మండలం మహిళా అధ్యక్షురాలు గోవిందుల పద్మ,జిల్లా నాయకులు,సర్పంచులు,ఉప సర్పంచ్లు,మాజీ సర్పంచులు,మాజీ ఎంపిటిసిలు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు,మహిళలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చివరిగింజ కొనేవరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంటాడుతాం

### -పంట ముందస్తు ప్రణాళికలో ఎమ్మెల్యే, అధికారులు విఫలం.. -డీఫాల్టు రైసుమిల్లులకు సేకరణ అనుమతులెలా ఇస్తారు.. -బిజెపి నేతల ఆందోళనలతోనే సర్కారులో వణుకు.. -బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి ధ్వజం..



జిల్లాప్రతినిధి పెద్దపల్లి, మే30(ప్రజాదర్బార్): జిల్లాలో సాగు విస్తీర్ణం పంటల రాబడిని అంచనా వేయడంలో అధికారులు పూర్తిగా విఫలం అయ్యారని, ఇది స్థానిక ఎమ్మెల్యే విజయరమణారావు చేతగాని తనమేనని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి ధ్వజమెత్తారు. శనివారం బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర నాయకుడు గొట్టెముక్కుల సురేష్ రెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. ధాన్యం సేకరణను వెంటనే పూర్తి చేయాలని, చివరి గింజ కొనేవరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంటాడుతామని సంజీవరెడ్డి స్పష్టం చేశారు. బిజెపి చేపట్టిన రైతుభరోసా యాత్రతో కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేల్లో వణుకు మొదలై లారీలు సమకూర్చి ధాన్యం సేకరణ ప్రారంభించారని తెలిపారు. ఇంకా 50శాతం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మగ్గుతోందన్న ఆయన, ఇటుకబట్టీల లారీలను ధాన్యం కొనుగోలు కొరకు వినియోగించాలని సూచించారు. బార్దాన్లు, సుతిలుతాడు చివరకు దబ్బణం సూది కూడా కేంద్ర ప్రభుత్వమే సమకూరుస్తున్నా ధాన్యం సేకరణలో కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం సిగ్గుచేటని విమర్శలు చేశారు. జిల్లాలో దాదాపు 360రైసుమిల్లులు ఉన్నాయని అందులో 70వరకు డీఫాల్టర్లు ఉన్నారని వారివద్ద రూ.700కోట్ల బకాయిలు ఉన్నాయని సంజీవరెడ్డి తెలిపారు. వారిని బ్లాక్ లిస్టులో పెట్టాలని ఆదేశాలు ఉన్నా తిరిగి వారికి ధాన్యం కొనుగోలు అనుమతులు ఎలా ఇస్తారని నిలదీశారు. ఇందులో ఎమ్మెల్యేతో పాటు అధికారులకు వాటాలు అందుతున్నాయని ఆరోపించారు. ధాన్యం తూకంలో మోసం జరుగుతున్నా ఎమ్మెల్యే కనీసం స్పందించకపోవడం రైతుల పట్ల ఉన్న చిత్తశుద్ధిని తేటతెల్లం చేస్తుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ డ్రామాలు పక్కనపెట్టి ధాన్యం కొనుగోలును వెంటనే పూర్తిచేయాలని లేనిపక్షంలో మరోసారి ఆందోళన కార్యక్రమాలు చెపడుతామని సంజీవరెడ్డి హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు బెజ్జంకి దిలీప్ కుమారు, శివంగారి సతీష్, కందుల శ్రీనివాస్, భూతగడ్డ రాజ్ కుమార్, కాసనగొట్టు విజయ్, రామగిరి అఖిల్, మిట్టపల్లి ప్రవీన్ కుమార్, వెంకట క్రిష్ణ, రాకేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లు భవనాల శాఖ మంత్రి సొంత నియోజకవర్గంలో మృత్యుకుపాలుగా మారిన రోడ్లు

మాడుగులపల్లి ( ప్రజా దర్బార్) మే 30:-మాడుగులపల్లి మండలంలోని చెరువుపల్లి , దాచారం గ్రామాల నుండి మండల కేంద్రానికి చేరుకోవాలంటే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గుంతల వల్ల ద్విచక్ర వాహనదారులు తరచూ కిందపడి గాయపడుతున్నారు. రాత్రి వేళల్లో ఈ ప్రమాదాలు మరింత ఎక్కువగా జరుగుతున్నాయి. అత్యవసర సేవలు: రోడ్డు బాగోలేకపోవడం వల్ల అత్యవసర సమయాల్లో అంబులెన్స్ (108) లేదా ఇతర వాహనాలు గ్రామానికి రావడానికి తీవ్ర ఆలస్యమవుతోంది. దీనివల్ల గర్భిణీలు, వృద్ధులు, రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థుల ఇబ్బందులు: ఊరి నుండి మండల కేంద్రంలోని పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు ప్రతిరోజూ నరకయాతన అనుభవిస్తున్నారు. వర్ష కాలంలో అయితే ఈ రోడ్డు బురదమయంగా మారి నడవడానికి కూడా వీల్లేకుండా పోతోంది. ఈ సమస్యపై ఇదివరకు అధికారుల దృష్టికి



తీసుకెళ్లినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, యుద్ధప్రాతిపదికన ఈ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని, వర్షాకాలంలో ప్రమాదాలు జరగకుండా చూడాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# కుల వివక్ష చట్టరీత్యా నేరం

### -పౌర హక్కుల దినోత్సవంలో డీవీఎంసీ సభ్యుడు సుదర్శన్



భువనగిరి,ప్రజాదర్బార్ మే 30: దళితులపై కుల వివక్ష,అంటరానితనం పాటించడం చట్టరీత్యా నేరమని,అలాంటి ఘటనలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు బర్రె సుదర్శన్ హెచ్చరించారు. భువనగిరి మండలం ముస్త్యాలపల్లి గ్రామంలో నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ,దళితుల సమస్యల పరిష్కారం కోసమే ప్రతి నెల చివరి రోజున పౌర హక్కుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ కళ్యాణ్ మాట్లాడుతూ కుల వివక్షను ప్రోత్సహించినా చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. సమావేశంలో బాల్య వివాహాలు,బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన,విద్య ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. గ్రామ సమస్యలపై కూడా చర్చించారు. ఈ సమావేశంలో సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్,పోలీస్ శాఖ జందార్ వెంకటేశ్వర్లు,ఉప సర్పంచ్ వడ్డే హరికృష్ణ,పంచాయతీ కార్యదర్శి ఈరబోయిన చంద్రయ్య,గ్రామ పాలన అధికారి బొట్ల రమేష్,హెల్త్ అధికారులు దివ్య,పుష్ప,అంగన్వాడీ టీచర్ రాజ్యలక్ష్మి,గ్రామస్తులు లక్ష్మీ నర్సయ్య,రమేష్, పాండు,దేవయ్య,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల సాధనకు కార్మికులు ఐక్యంగా పోరాడాలి

మోటకొండూర్,ప్రజాదర్బార్ మే 30: కార్మికుల హక్కుల పరిరక్షణ,సంక్షేమం కోసం సీఐటీయూ నిరంతరం పోరాడుతోందని ఆ సంఘం జిల్లా నాయకుడు కొల్లూరి ఆంజనేయులు అన్నారు. సీఐటీయూ 56వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మోటకొండూర్ మండల కేంద్రంలో శనివారం జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. సీఐటీయూ మండల కన్వీనర్ గోసంగి పరమేశ్వర్,పట్టణ అధ్యక్షుడు చెరుకు అనిల్ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ,కార్మిక వ్యతిరేక విధానాలు, దోపిడీకి వ్యతిరేకంగా సీఐటీయూ 56 ఏళ్లుగా ఉద్యమాలు సాగిస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న నూతన లేబర్ కోడ్లు కార్మికుల హక్కులకు



విఘాతం కలిగించేలా ఉన్నాయని విమర్శించారు. కార్యక్రమంలో బోగారం వీరస్వామి,మహేందర్,నరసింహ,శ్రీను, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

కాళేశ్వరం,మే30,ప్రజాదర్బార్:మహాదేవపూర్ మండల కేంద్రంలోని శ్రీపాద చౌక్ వద్ద ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు 57వ జన్మదిన వేడుకలను శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీపాద చౌక్ వద్ద కేక్ కట్ చేసి, టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్‌లు, పండ్లు పంపిణీ చేశారు. తదనంతరం పాక్స్ చైర్మన్ ఆధ్వర్యంలో కార్యాలయం ఆవరణలో మరోసారి కేక్ కట్ చేసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్న నాయకుడని, అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న మహానేత అని కొనియాడారు. నియోజకవర్గ అభివృద్ధే ఆయన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, మండల అధ్యక్షులు అక్బర్ ఖాన్, పాక్స్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి, సర్పంచ్ హసీనా బాను, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కట్కం అశోక్, మాజీ ఎంపీపీ రాణి బాయి, సీనియర్ నాయకులు



వామన్ రావు, గుడాల శ్రీనివాస్, బుర్రి శివరాజు, అయిత తిరుపతి రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మోతే సాంబయ్య, కోట సమ్మయ్య, కదర్ల నాగరాజు, చేకూర్తి శంకర్, మోతే సమ్మయ్య, సర్పంచ్ ఆకుల రాజయ్య, ఉపసర్పంచ్ తుంగల శ్రీజ సంతోష్, వార్డు సభ్యులు నయీమొద్దీన్, గడ్డం స్వామి, చీర్లవంచ చంద్రశేఖర్, కృష్ణమూర్తి, వీరమల్ల రాజబాపు, గోగుల మధు, అంబాల దుర్గాప్రసాద్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భారీగా బెల్లం పానకం ధ్వంసం 10 ద్విచక్ర వాహనాలు సీజ్



మరిపెడ ప్రజాదర్బార్ మే 30 :- మహబూబాబాద్ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ డా. శబరీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు శనివారం ఉదయం తెల్లవారుజామున 5 గంటల నుండి 7 గంటల వరకు మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం పరిధిలోని కోటియా తండా గ్రామ పంచాయితీ పరిధిలో గల చౌల తండా, జాల్ తండా, అర్లగడ్డ తండాల్లో పోలీసులు కట్టుదిట్టమైన కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అక్రమ సారా తయారీ చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ విస్తృత తనిఖీలు చేపట్టారు. తనిఖీల సందర్భంగా సుమారు 50 లీటర్ల సారా, 4 క్వింటాళ్ల బెల్లం, 50 కిలోల పట్టికను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా అక్రమ సారా తయారీకి సిద్ధంగా ఉంచిన సుమారు 1000 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. ఇక పత్రాలు సక్రమంగా లేని 10 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి స్వాధీనం చేసుకున్నారు. అక్రమ కార్యకలాపాల నియంత్రణలో భాగంగా ఇటువంటి తనిఖీలు మరింత విస్తృతంగా కొనసాగుతాయని పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మరిపెడ సీఐ ఎల్. పవన్ కుమార్, మరిపెడ ఎస్ఐ గంద్రాతి సతీష్, చిన్నగూడూరు ఎస్ఐ కుశ్ కుమార్‌తో పాటు సుమారు 25 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అయిజలో “మన ఊరు - మన అంగన్వాడి” కార్యక్రమం



అయిజ మే 30,( ప్రజా దర్బార్):తెలంగాణ ప్రభుత్వ 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా, అయిజ ఎస్సీ కాలనీలోని 16, 4వ వార్డు అంగన్వాడి కేంద్రాల్లో “మన ఊరు - మన అంగన్వాడి” కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కౌన్సిలర్లు మద్దిలేటి, జ్యోతమ్మ పాల్గొన్నారు. అంగన్వాడీల్లో నర్సరీ నుండి యూకేజీ వరకు ఇంగ్లీష్, తెలుగు మాధ్యమాల్లో నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందిస్తున్నామని, తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కృష్ణవేణి, సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


## చేవెళ్లహనుమాన్ ఆలయంలో భక్తిశ్రద్ధలతో అన్నదాన కార్యక్రమం..



చేవెళ్ల, మే 30 (ప్రజాదర్బార్): అన్నం పరబ్రహ్మ స్వరూపం అని చేవెళ్ల మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి పుష్కరిణి (గుండం) వద్ద ఉన్న హనుమాన్ దేవాలయంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం శనివారం భక్తిశ్రద్ధల మధ్య జరిగింది. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. అన్నదానం మహాదానమని, ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజంలో ఆధ్యాత్మికతతో పాటు సేవాభావాన్ని పెంపొందిస్తాయని నిర్వాహకులు తెలిపారు. భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకుడు బల్వంత్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, కౌన్సిలర్లు, హనుమాన్ దేవాలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సోలిపూర్‌లో మిషన్ భగీరథ పైప్‌లైన్ పనుల పరిశీలన

రంగారెడ్డి బ్యూరో/షాద్ నగర్ 30 మే (ప్రజాదర్బార్):- సోలిపూర్ గ్రామంలోని డబుల్ బెడ్‌రూమ్ గృహాల కాలనీ వద్ద కొనసాగుతున్న మిషన్ భగీరథ మంచినీటి పైప్‌లైన్ పనులను మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ పరిశీలించారు. పనుల పురోగతిని తెలుసుకొని, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి సురక్షితమైన మంచినీరు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో నివసిస్తున్న ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నాయకుడు ఇలియాస్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు సింగపాక అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# సరస్వతి నమస్తుభ్యం.. పుష్కర స్నానం పుణ్యదాయకం

### - శ్రీ శ్రీ రఘువరేంద్ర తీర్థ స్వామీజి పూజలు- వైభవంగా నది హారతి.-_విద్యుద్దీపాలతో తెప్పోత్సవం.







కాళేశ్వరం,మే30,ప్రజాదర్బార్:కాళేశ్వరంలో ప్రారంభమైన సరస్వతి అంత్య పుష్కరాల్లో పవిత్ర పుణ్య స్నానాలు ఆచరించేందుకు శనివారం దేశం నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేశారు. వీకెండ్ కావడంతో భక్తులు తరలివచ్చారు. దీంతో కాళేశ్వరం త్రివేణి సంగమ తీరం అంతా భక్తులతో కిక్కిరిసిపోయింది. వేకువ జాము నుండి మొదలు రాత్రి వరకూ నదీ తీరం భక్తుల రాకతో సరికొత్త శోభను సంతరించుకుంది. ఓ వైపున కుటుంబ సభ్యులతో కలిసి పుణ్య స్నానాలు, మరో వైపున త్రివేణి సంగమానికి చీరె, సారె సమర్పించడం, నీటి పక్కన సైకత లింగాలకు ప్రత్యేక పూజలు, వేద పండితుల మంత్రోచ్ఛారణలతో కాళేశ్వరంలోని త్రివేణి సంగమం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. నది తీరంలో పూర్వీకులను స్మరించుకుంటూ భక్తులు పితృ తర్పణాలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా భీమనకట్టె మఠం కర్ణాటకకు చెందిన శ్రీ శ్రీ రఘువరేంద్ర తీర్థ స్వామీజి కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి ఆలయాన్ని శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం సరస్వతి నదిలో పుణ్యస్నానం ఆచరించిన అనంతరం ఆలయానికి చేరుకున్న స్వామికి అధికారుల ఆధ్వర్యంలో అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి దర్శనం చేసుకున్నారు. తదుపరి మహా సరస్వతి అమ్మవారితో పాటు పార్వతి అమ్మవారిని కూడా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఆశీర్వచన మండపంలో భక్తులకు ఆశీర్వచనం అందించారు. ఆలయం తరపున స్వామివారి శేష వస్త్రాలను మహాస్వామికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈవో మహేష్, ధర్మకర్తలు, ఆలయ అధికారులు, వేద పండితులు, భక్తులు పాల్గొన్నారు. త్రివేణి సంగమ క్షేత్రం కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి అంత్య పుష్కరాల్లో కాశీపండితులచే నిర్వహిస్తున్న ‘నవరత్న మాల హారతి’ భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. సాయంత్రం గోదావరి తీరాన సరస్వతి ఘాట్ వద్ద జరిగే ఈ హారతి కార్యక్రమం చూసేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. సరస్వతి అంత్య పుష్కరాల వేళ త్రివేణి సంగమం రాత్రివేళ సరికొత్త శోభను సంతరించుకుంటోంది. ప్రతిరోజూ రాత్రి గోదావరి నదిలో నిర్వహిస్తున్న ‘తెప్పోత్సవం’ భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. విద్యుద్దీపాలతో అలంకరించిన హంస ఆకారపు తెప్ప గోదావరి నీటిపై తేలియాడుతూ కనువిందు చేస్తోంది. తెప్ప మధ్యలో పల్లకీలో ఉత్సవమూర్తులను కొలువుదీర్చి, వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ నదిలో ప్రదక్షిణలు చేశారు. భక్తులు “హర హర మహాదేవ, జై సరస్వతి మాత” అంటూ నినాదాలు చేస్తూ భక్తి పారవశ్యంలో మునిగిపోతున్నారు.

# వరి కొయ్యలను కాల్చొద్దు.. చట్టపరమైన చర్యలు తప్పవు: కలెక్టర్, ఎస్పీ

### - వ్యవసాయాన్ని కాపాడుకుందాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

సూర్యాపేట, ప్రజాదర్బార్ ప్రతినిధి: సూర్యాపేట మండలం కాసారాబాద్ గ్రామంలో రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ కె. నరసింహ పాల్గొని వరి కొయ్యలను తగలబెట్టవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. వరి పంట కోసిన తర్వాత పొలాల్లో మిగిలిపోయే కొయ్యలను కాల్చడం వల్ల భూమి సహజ సారవంతత దెబ్బతింటుందని, నేలలోని సూక్ష్మజీవులు నశించి పంట దిగుబడులు తగ్గే ప్రమాదం ఉందని తెలిపారు. దీంతో రైతులు ఎరువుల కోసం అధికంగా ఖర్చు చేయాల్సి వస్తుందని వివరించారు. వరి కొయ్యల దహనం వల్ల వాతావరణ కాలుష్యం పెరగడంతో పాటు రహదారులపై ప్రయాణించే వాహనదారులకు ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందన్నారు. అలాగే పక్కనే ఉన్న చెట్లు, వ్యవసాయ పరికరాలు, విద్యుత్ లైన్లు అగ్నికి ఆహుతయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. పంట అవశేషాలను కాల్చకుండా భూమిలో కలపడం ద్వారా భూసారం పెరిగి నేల ఆరోగ్యం మెరుగుపడుతుందని సూచించారు. ఎవరైనా వరి కొయ్యలను



తగలబెట్టి ప్రమాదాలకు కారణమైతే వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ కె. నరసింహ హెచ్చరించారు. రైతులు బాధ్యతాయుతంగా వ్యవహరించి వ్యవసాయాన్ని, పర్యావరణాన్ని కాపాడాలని అధికారులు పిలుపునిచ్చారు.

# ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో మజ్జిగ పెరుగన్నం పంపిణీ



(ప్రజా దర్బార్ నేరేడుచర్ల ) -ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ నేరేడుచర్ల హరివిల్లు ఆధ్వర్యంలో ఇంపాక్ట్ ట్రైనర్స్ విజ్ఞానాన్ని పంచడంతోపాటు సేవా కార్యక్రమాల్లో కూడా ముందు ఉన్నారు స్థానిక నేరేడుచర్ల సెంటర్లో వేసవి కాలం సందర్భంగా బాటసారులకి మజ్జిగ ,పెరుగన్నం ,మంచినీరు పంపిణీ చేయడం జరిగింది. దీనితోపాటు పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని మొక్కలు పంచే కార్యక్రమం పెంచే కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నారు ఇంపాక్ట్ ట్రైనర్ పోలిశెట్టి వెంకటేశ్వర్లు, రేణుక, దంపతులు దాతలుగా వ్యవహరించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నేషనల్ ట్రెజరర్ సుదర్శన్ , నేషనల్ సర్వీస్ డైరెక్టర్ కోట్ల సాయికిరణ్ , రీజనల్ ప్రెసిడెంట్ కోటా సరిత , మరియు క్లబ్ మెంబర్ నక్క మంగతాయి రావడం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన నేషనల్ ట్రెజరర్ సుదర్శన్, ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎప్పుడు కూడా నేరేడుచర్ల హరివిల్లు క్లబ్ సభ్యులు ముందుంటున్నారని కొనియాడారు , నేషనల్ సర్వీసెస్ కోట్ల సాయికిరణ్, మాట్లాడుతూ సేవలో విజ్ఞానం అందించడంలో ముందుంటాం కార్యక్రమాలు ఎన్నో చేసి నేషనల్ లెవెల్ అవార్డు తీసుకోవాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమానికి నేషనల్ నారీసెల్ కోఆర్డినేటర్ వీరవెల్లి శ్రీలత, క్లబ్ ప్రెసిడెంట్ సరికొప్పుల నాగేశ్వరరావు, క్లబ్ ట్రెజరర్ పోలిశెట్టి శ్రీధర్, ట్రైనర్ కొత్త లక్ష్మణ్ మరియు వాసవియన్ నీలా రామ్మూర్తి ,కందిబండ శ్రీనివాస్, రాచకొండ శ్రీనివాస్ , జూలూరు అశోక్ తాలూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# లక్ష్యసాధనలో విద్యార్థులు దూసుకుపోవాలి. పదవ తరగతి మండల టాపర్లను సన్మానించిన విజయీభవ ట్రస్ట్ సభ్యులు

నడిగూడెం ప్రజా దర్బార్ న్యూస్; లక్ష్యసాధనలో విద్యార్థులు దూసుకుపోవాలని కోదాడ విజయీభవ ట్రస్ట్ సభ్యులు పేర్కొన్నారు. నడిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 10వ తరగతిలో పాఠశాల, మండల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించి టాపర్లుగా నిలిచిన కె. శ్రావణి, వి, యశ్విత, బత్తిని సంజన, వి. భవ్య లను శనివారం ట్రస్ట్ సభ్యులు ఘనంగా సన్మానించారు. మేమెంటో లు బహుకరించి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని సాధనలో వెనకడుగు వేయకూడదన్నారు. చదువులో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. సమాజంలో పదిమందికి ఉపయోగపడే విధంగా అందరి ప్రశంసలను అందుకునేలా ఎంచుకున్న లక్ష్యం ఉపయోగపడాలన్నారు. గురుకుల పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని అత్యధిక మార్కులను సాధించడం పట్ల బాలికలను అభినందించారు. మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. చదువు నేర్పిన గురువులను, ప్రోత్సహించిన తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి బాలికలను



అభినందిస్తూ చదువు ద్వారానే సమాజంలో గుర్తింపు పొందాలన్నారు. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో విజయీభవ ట్రస్ట్ సభ్యులు చారుగండ్ల ప్రవీణ రాజశేఖర్, గారినణె శ్రీధర్, సత్యబాబు, సినీ నటుడు శివారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


తెలంగాణ ప్రభుత్వము
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ)
నాగర్‌కర్నూల్ జిల్లా

నెం.జి2/599/2026 తేది: 14-05-2026
గెజిట్ నెం.79/2026

భూసేకరణ, పునరావాస, పున:స్తాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పున:స్తాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1) ప్రకారము

**ఫారం - 6**

ప్రాథమిక ప్రకటన

నాగర్‌కర్నూల్ జిల్లా **బల్మూర్** మండలములోని **అనంతవరం** గ్రామము వద్ద **అచ్చంపేట్ ఎత్తిపోతల పథకం క్రింద ఉమమహేశ్వర రిజర్వాయర్** నిర్మాణ నిమిత్తము **అనంతవరం** గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన **ఎ. 16.29** గుంటలు / సెంట్లు భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా **అచ్చంపేట్ ఎత్తిపోతల పథకం క్రింద ఉమమహేశ్వర రిజర్వాయర్** నిర్మాణ నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని ప్రత్యేక ఉప కలెక్టరు (భూసేకరణ) యం.జి.ఎల్.ఐ.యస్.పి. యూనిట్-1 నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి **ఎ॥లు 16.29 గుం॥** భూమి **అచ్చంపేట్ ఎత్తిపోతల పథకం క్రింద ఉమమహేశ్వర రిజర్వాయర్** నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను ప్రాథమిక ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్

గ్రామము: అనంతవరం మండలం: బల్మూర్ జిల్లా:నాగర్‌కర్నూల్

| క్ర స. | సర్వే నెం. / ఎస్‌డి నెం. | పట్టా/ ఇనాం etc., | భూ వర్గీ కరణ మెట్ట/ ఆరు తడి/ తరి | భూ సేకరణకు ప్రతి పాదించిన విస్తీర్ణం ఎ.గుంటలు | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు | | నిర్మాణములు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 63 | ప్రభుత్వ భూమి | మెట్ట | 2.03 | ప్రభుత్వ భూమి | 26 | 59 | 39 | 62 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 35 | ప్రభుత్వ భూమి | మెట్ట | 14.26 | ప్రభుత్వ భూమి | 64 | 62 | 64 | 65 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | | మొత్తము | 16.29 | | | | | | | | | |

భూసేకరణ, పునరావాస, పున:స్తాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పున:స్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1)ని అనుసరించి సంబంధిత వ్యక్తులందరి దృష్టికి ఇట్టి విషయాన్ని తెస్తూ ఈ ప్రకటన జారీ చేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 12లో గల అధికారాలను అనుసరించి జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు, ప్రత్యేక ఉప కలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., యూనిట్-1 నాగర్‌కర్నూల్ మరియు వారి సిబ్బందికి సదరు భూమిలో ప్రవేశించి సర్వే మరియు యితర పనులు చేపట్టుటకు అధికారమివ్వనైనది. ఇట్టి భూసేకరణకు అవసరమైన భూముల యొక్క నక్షా సదరు కార్యాలయము నందు కార్యాలయపు పనివేళలలో పరిశీలించవచ్చును.

సదరు చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి జిల్లా కలెక్టరు గారి అనుమతి లేకుండా షెడ్యూల్‌లో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ, విక్రయాలు లేదా ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియచేయడమైనది.

సెక్షన్ 26(3) ననుసరించి నిర్దేశిత నష్టపరిహారము సంబంధిత భూనిర్వాసితులు మరియు అధికారుల సంప్రదింపుల అనంతరం నిర్ణయం తీసుకోవడం జరిగినది.

సదరు చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి ప్రతిపాదిత భూసేకరణపై ఏమైన అభ్యంతరములుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల సంబంధిత వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేదీ నుండి 60 (అరువది) దినముల లోగా **ప్రత్యేక ఉప కలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., యూనిట్-1, నాగర్‌కర్నూల్** గారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకొనవచ్చును.

భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పనివేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, యూనిట్-1 నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

ఇట్టి ప్రతిపాదించిన భూసేకరణ తెలంగాణ ప్రభుత్వము నీటిపారుదల శాఖ జి.ఒ. ఎం.ఎస్.నెం.42, తేది: 11.11.2025 ద్వారా భూసేకరణ, నష్టపరిహారము, పునరావాస, పునరుపాధి కల్పన చట్టము, 2013లోని అధ్యాయము-II మరియు అధ్యాయము-III అనగా సామాజిక ప్రభావిత అధ్యాయము మరియు ఆహార భద్రత నుండి మినహాయింపును ఇవ్వడము జరిగినది.

సం/- స్పెషల్ డిప్యూటి కలెక్టర్ (భూ.సే), యూనిట్-1, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్

సం/- అదనపు కలెక్టర్, నాగర్‌కర్నూల్

సం/- జిల్లా కలెక్టర్, నాగర్‌కర్నూల్

DIPR RO.No.270/LA/PP/Advt/Pub/2026-27

# రామారెడ్డి ప్రాంతంలో ఇళ్ల నిర్మాణం ఆపేస్తున్న ఇసుక - మొరం బంధం

## - బీజేపీ ఆగ్రహం.. వెంటనే అనుమతులు, సరఫరా పునరుద్ధరణ చేయాలంటు డిమాండ్

రామారెడ్డి, 30 మే, ( ప్రజాదర్బార్ ) :రామారెడ్డి మండలంలో ఇందిరమ్మ గృహాలను స్వయం నిర్మాణ ఇళ్లను నిర్మించుకోవాలనుకునే వారిపై ఇసుక, మొర సరఫరా బ్లాకేజీ భయానక పరిణామాలను సృష్టిస్తోంది. బీజేపీ మండల అధ్యక్షుడు నోముల సందీప్ ఆరోపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ సమస్యకు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి, స్థానిక ప్రజల హక్కులకు భంగం కలిగించే వధంగా అధికారుల తీరును విమర్శించారు. సామూహిక ఆందోళనలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లను కట్టుకోవా లంటే వాటికి ఇసుక లేదు, మొరం లేదు. ఇళ్ల నిర్మాణం నిరోధించడం ద్వారా పేద కుటుంబాల ఆశలు, భవిష్యత్ ఏమిటని ప్రశ్నించారు. పేద కుటుంబాలు అవమానపడుతున్నాయని అన్నా రు. ప్రభుత్వం స్థానిక ప్రజలపై ఇసుక మొరంపై నిషేధం వంటి ఆంక్షలు నిలిపివేసి ఉచితంగా ఇసుక మొరం అందించాలని చెప్పారు. ఈ ఆంక్షలు చర్యలను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. మండల అధికారులు తహసీల్దార్ ఉమాలత, స్థానిక ఎస్ఐ రాజశేఖర్ లకు వినతిపత్రం అందజేశారు. ఈ చర్యలపై తక్షణ విచారణ చేయించి పూర్తిగా సమస్యను పరిష్కరిం చాలని డిమాండ్ చేశారు. వినతిపత్రంలో ప్రధానం గా కోరిన అంశాలు...ఇసుక, మొరం సరఫరాలో ఏర్పడిన



అకస్మిక కృత్రిమ ఆటంకాల మూలాలు తేల్చి, వెంటనే సరఫరా పునరుద్ధరించాలి. పెండిం గ్‌లో ఉన్న నిర్మాణ అనుమతులను నిలిపివేసే అన్ని అంశాలు తక్షణంగా తొలగించి, ప్రజలకు అనుమతులను విడుదల చేయాలి. బాధిత కుటుం బాల ఆర్థిక నష్టానికి పరిహారం, నిర్మాణ ఆలస్యాని కి తక్షణ విచారణ చర్యలు తీసుకోవాలి. ఈ కార్యక్రమంలో మాజీ బీజేపీ మండల మాజీ అధ్యక్షుడు గడ్డం ప్రసాద్, బీజేపీ యువమోర్చ జిల్లా కార్యదర్శి ఇసాయిపేట నరేష్, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో దాసరి సమాధి.. స్పందించిన మంచు మనోజ్ దాసరి సమాధి వద్ద క్లిన్ అండ్ గ్రీన్ కార్యక్రమం




చేవెళ్ల,మే 30 (ప్రజాదర్బార్): కేంద్ర మాజీ మంత్రి, ప్రముఖ సినీ దర్శకుడు దివంగత దాసరి నారాయణరావు సమాధి శిథిలావస్థకు చేరిన విషయాన్ని సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్న సినీ నటుడు మంచు మనోజ్ శనివారం మొయినాబాద్ మండలం తొల్కట్ట సమీపంలోని సమాధి వద్దకు చేరుకున్నారు. సమాధి పరిసరాలను పరిశీలించిన ఆయన క్లిన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని చేపట్టి పరిశుభ్రత పనులు నిర్వహించారు. విషయం తెలుసుకున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అక్కడికి చేరుకుని మంచు మనోజ్‌తో మాట్లాడారు. దాసరి నారాయణరావు వంటి మహనీయుడి సమాధి నిర్లక్ష్యానికి గురికావడం బాధాకరమని పేర్కొన్న ఎమ్మెల్యే, సమాధి ప్రాంతాన్ని త్వరలో పూర్తిస్థాయిలో శుభ్రం చేయించి అవసరమైన అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా దాసరి నారాయణరావు సినీ, రాజకీయ రంగాలకు అందించిన సేవలను పలువురు స్మరించుకున్నారు. ఆయన జ్ఞాపకాలను భావితరాలకు అందించేందుకు సమాధి ప్రాంతాన్ని పరిరక్షించడం అందరి బాధ్యత అని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మంగలి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలణ లక్ష్యంగా నార్కోటిక్ డాగ్ 'రోలెక్స్' తనిఖీలు..; ఎస్సై శ్రీకాంత్

## - మాదక ద్రవ్యాల నిర్మూలనలో ప్రజల సహకారం అవసరం

(ప్రజా దర్బార్ గరిడేపల్లి) –సూర్యాపేట జిల్లా ఎస్పీ శ్రీ నరసింహా ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు డాగ్ స్క్వాడ్ సిబ్బంది ఈరోజు శనివారం గరిడేపల్లి మండల కేంద్రశీలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గరిడేపల్లి ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ గంజాయి లాంటి మాదకద్రవ్యాల నిర్మూలణ గుర్తింపు లక్ష్యంగా నార్కోటిక్ డాగ్ రోలెక్స్ తో మండల కేంద్రంలోని హోటల్స్, టీ దుకాణాలు, మెడికల్ దుకాణాలు, పాఠశాలలకు దగ్గర గల పాన్ షాపులు మరియు ఇతర దుకాణాలు, బహిరంగ ప్రదేశాలలో తనిఖీలు, సోదాలు నిర్వహించామని అన్నారు. ప్రస్తుత సమాజంలో గంజాయి లాంటి మాదకద్రవ్యం మన యువతని, సమాజాన్ని పట్టిపీడిస్తుందని, దీనిని తరిమికొట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. దీనిలో భాగంగానే విస్తృత తనిఖీలు నిర్వహించామని. డ్రగ్స్ కు సంబంధించిన సమాచారం పోలీసు వారికి ఇవ్వాలని సూచించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి విద్య, ఉపాధి మరియు మంచి భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం



వల్ల ఆరోగ్యంతో పాటు కుటుంబాలు, సమాజం కూడా తీవ్రంగా నష్టపోతాయని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా మాదకద్రవ్యాల విక్రయాలు, రవాణాకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీస్ లకు తెలియజేయాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పేర్కొన్నారు. ప్రజల సహకారంతో గంజాయి రహిత సమాజ నిర్మాణమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ తనిఖీల్లో డాగ్ స్క్వాడ్ సిబ్బంది, స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన వాహనాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

ముత్తారం,మే30(ప్రజాదర్బార్): ముత్తారం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అల్లం రాజేష్ కొనుగోలు చేసిన నూతన ట్రాక్టర్‌ను తెలంగాణ రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ నాయకులు శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మాజీ జడ్పీటీసీ నాగినేని జగన్మోహన్ రావు ముఖ్య అతిథులుగా హాజరై నూతన ట్రాక్టర్‌ను ప్రారంభించారు. అనంతరం అల్లం రాజేష్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ,వ్యవసాయ రంగంలో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రైతులు,యువత ఆధునిక వ్యవసాయ పరికరాలను వినియోగించుకోవడం ద్వారా వ్యవసాయాన్ని మరింత లాభదాయకంగా మార్చుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,పాల్గొన్నారు.



# కేరళం మాజీ ముఖ్యమంత్రి, సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ పినరయి విజయన్‌పై ఈడీ దాడులు

## బీజేపీ కేంద్ర ప్రభుత్వ రాజకీయ కక్షసాధింపే-బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు -- దండి వెంకట్

దేశంలో ప్రజాస్వామ్య విలువలను, రాజ్యాంగ సంస్థలను బీజేపీ కేంద్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తూ ప్రతిపక్ష నాయకులపై ఈడీ, సీబీఐ, ఐటీ సంస్థలను రాజకీయ ఆయుధాలుగా ఉపయోగించడం అత్యంత ప్రమాదకర పరిణామమని బహుజన లెఫ్ట్ పార్టీ(బహుజన కమ్యూనిస్టు) బిఎల్ పి రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ పేర్కొన్నారు. ఈరోజు పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో దండి వెంకట్ మాట్లాడుతూ కేరళం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ పినరయి విజయన్‌పై ఈడీ పేరుతో జరుగుతున్న రాజకీయ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. బీజేపీకి రాజకీయంగా ఎదురు నిలిచే వామపక్ష శక్తులను, ప్రజాస్వామ్య వాదులను భయపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రపూరిత చర్యలకు పాల్పడుతోందన్నారు. దేశంలో మైనారిటీలపై, బహుజనులపై దాడులు, నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతాంగ సంక్షోభం, ప్రజా సమస్యలపై సమాధానం చెప్పలేని బీజేపీ ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించేందుకు విచారణ సంస్థలను దుర్వినియోగం చేస్తోందని విమర్శించారు. దేశంలోనే కేరళం లో ప్రజా సంక్షేమ పాలన అందించిన వామపక్ష ప్రభుత్వంపై రాజకీయ కక్షసాధింపుతో వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి పెనుముప్పని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే ఇటువంటి రాజకీయ వేధింపులకు వ్యతిరేకంగా ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, బహుజన వామపక్ష శక్తులు ఐక్యంగా ఉద్యమించాలని దండి వెంకట్ పిలుపునిచ్చారు.

# గోకుల్ తండాలో పొలాలకు వెళ్లే దారిని సరిచేస్తున్న సమయంలో ఉద్రిక్తత








## - ప్రభుత్వ భూమి కబ్జా.......

రామారెడ్డి, 30 మే, ( ప్రజాదర్బార్ ) : రామారెడ్డి మండలం, గోకుల్ తండా గ్రామంలో రైతుల సాగు పనులకు ఉపయోగపడే మార్గాన్ని అడ్డుకున్నారన్న ఆరోపణలు, ఆ దారిపై హక్కు విషయంలో వచ్చిన వాదోపవాదాలు వాతావర ణాన్ని ఒక్కసారిగా వేడెక్కించాయి. గోకుల్ తండా లో ఉద్రిక్తత గ్రామ శివారులో పొలాలకు వెళ్లే దారిని సరిచేసే పనులు జరుగుతుండగా ఉద్రిక్త పరిస్థితి నెలకొందని కొందరు రైతుల ఆరోపణలు వినిపిస్తు న్నాయి. తమ సాగుభూములకు వెళ్లే మార్గాన్ని పునరుద్ధరిస్తున్నా మని కొందరు చెప్పగా, మరికొం దరు ఆ పనులు తమకు తెలియ కుండా జరుగుతు న్నాయని అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలిసింది. దీంతో గ్రామస్థులు, రైతులు ఒకచోట చేరి వాదోప వాదాలకు దిగడంతో కొంతసేపు ఉద్రిక్త వాతావ రణం ఏర్పడింది. గ్రామస్థుల ప్రకారం, ఈ దారి వ్యవసాయ పనులకు కీలకమైనదిగా ఉంది. కాలక్రమంలో మట్టిచెదరింపు, ఆక్రమణలు లేదా దారి మూసుకుపోవడం వల్ల రైతులు పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు చెబుతున్నారు. సాగు సీజన్‌లో ట్రాక్టర్లు, కూలీల రాకపోకలకు ఇది ప్రధాన మార్గమని, దాన్ని వెంటనే సరిచేయాల్సిన అవసరం ఉందని రైతులు పేర్కొంటున్నారు. అయితే, దారి పనుల సమయంలో పరస్పర ఆరోపణలు, మాటల తూటాలు పెరిగి పరిస్థితి ఉద్రిక్తంగా మారిందని సమాచారం. కొందరు గ్రామ పెద్దలు సర్దిచెప్పే ప్రయత్నం చేసినప్పటికీ, సమస్యపై స్పష్టత రాక పోవడంతో కొంతసేపు ఆందోళన కొనసాగినట్లు తెలుస్తోంది. రైతుల ఆవేదన పొలాలకు వెళ్లే మార్గం మూసుకుపోవ డంతో గతంలోనూ రైతులు ఇబ్బం దులు ఎదుర్కొన్న సందర్భాలు ఉన్నాయని స్థానిక సమాచారం సూచిస్తోంది. దారి లేకపోతే పంటల సంరక్షణ, ఎరువుల తరలింపు, పంట కోత వంటి పనులు దెబ్బతింటాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం లేదా రెవెన్యూ అధికారులు జోక్యం చేసుకుని శాశ్వత పరిష్కారం చూపాలని వారు కోరుతున్నారు. దారి సమస్యలపై తెలంగాణలో పలు చోట్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వచ్చిన నివేదికలు ఈ ఘట నకు నేపథ్యంగా నిలుస్తున్నాయి. అధికారుల జోక్యం అవసరం అంటున్న రైతులు...ఈ వివాదం మరింత ముదరకుండా రెవెన్యూ, పోలీసు అధికా రులు వెంటనే స్థల పరిశీలన చేపట్టాల్సిన అవస రం ఉందని గ్రామస్థులు కోరుతు న్నారు. పొలాలకు వెళ్లే దారి ఎవరి పరిధిలో ఉంది, దాన్ని సరిచేసే అధికారం ఎవరికుందనే అంశంపై స్పష్టత ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు. సమస్యను తాత్కాలికంగా కాకుండా శాశ్వతంగా పరిష్కరిం చాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రామస్థుల డిమాండ్లు...పొలాలకు వెళ్లే దారిని వెంటనే పున రుద్ధరించాలి. దారిపై హక్కు, సరిహద్దులపై స్పష్టత ఇవ్వాలి. రైతుల రాకపోకలకు ఆటంకం లేకుండా శాశ్వత మార్గం కల్పించాలి. వివాదంపై రెవెన్యూ అధికారులతో స్థల పరిశీలన చేయాలి. భవిష్యత్తు లో ఇలాంటి ఉద్రిక్తతలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి. డిమాండ్ చేస్తున్నా రు. ఒకే కుటుంబానికి చెందిన రంగీ, నీల అనే ( అత్త కోడలు ఇద్దరిపై ) కొందరు రైతులు చేయి చేసుకో డంతో ఇద్దరు



మహిళల పరిస్థితి విషమంగ మారడం వెంటనే ఆసుపత్రికి తరలించారని తెలిపారు. రామారెడ్డి మండలం --- గోకుల్ తండా గ్రామంలో ఇటీవల ఇటీవల ఉద్రిక్తతలకు దారి తీసిన ఘటనా చోటు చేసుకుంది. గ్రామస్తులు కలిసికట్టుగా మాట్లాడుకుంటున్న సమయంలో ఇద్దరు మహిళల పై కట్టెలతో కొందరు దాడి చేయగా వెంటనే పరిస్థితి విషమించడంతో ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అంతం అనంతరం కుటుంబ సభ్యులు గురువారం ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలు.. బుధవారం రాత్రి గ్రామంలోని గ్రామస్తులు, మహిళ లు సమూహంగా సమావేశమయ్యారు. అప్పుడే ఒక కుటుంబానికి చెందిన వ్యక్తులు ఆవేశం పెంచుకొని, ఆ సమయంలో ఇద్దరు మహిళలపై ఒక్కసారిగా కట్టెలతోని దాడి చేశారు. దాడిలో ఇద్దరు మహిళలపై, తలపై, చేతులపై గట్టిగా బాధడంతో రక్తం ఏరులై పారింది. పరిస్థితి విషమించడంతో గ్రామస్తులందరు. వెంటనే స్థానికు ల సహాయంతో బాధితులను సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి తక్షణ వైద్యం చేయించారు. ఆసుపత్రికి తరలించారు. గాయాలపై సరైన శస్త్ర చికిత్సలు అందుతున్నాయని వైద్యవర్గం తెలిపిం ది. పోలీసుల చర్యలు.. బాధిత కుటుంబాలు ఎస్ఐ రాజశేఖర్ వద్దకు వెళ్లి ఫిర్యాదు దాఖలు చేయగా, ఎస్ఐ రాజశేఖర్ వెంటనే కేసు నమోదు దర్యాప్తు ప్రారంభించామని తెలిపారు. ప్రాథమిక విచారణ లో ఘటనలో పాల్పడిన కుటుంబ సభ్యులను గుర్తించి ఘటనా స్థలంలో నుండి కొన్ని సాక్ష్యాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంపై ఇంత కక్ష ఎందుకు..?

## బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్



మిర్యాలగూడ,మే30(ప్రజాదర్బార్) ఆంధ్ర ప్రాంతానికి సంబంధించిన రాజకీయ నాయకుల పాఠశాలలు మరియు కళాశాలలు ఆసుపత్రులు, వ్యాపారాలు మొత్తం తెలంగాణ నుండి ఆంధ్రాకు పంపించాలని డిమాండ్ చేస్తూ మిర్యాలగూడలో బీసీ భవన్ లో బీసీ సంఘం సమావేశం లో బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం పై ఆంధ్ర ప్రాంత నాయకులు పదే పదే విషం చిమ్ముతున్న కూడా వారికి సంబంధించిన వ్యాపార సముదాయాలు మరియు కళాశాల, పాఠశాలలు ,సినిమా థియేటర్లు మొత్తం పూర్తిస్థాయిలో ఆంధ్రా ప్రాంతానికి పంపించాలని ఆయన అన్నారు నిత్యం తెలంగాణ రాష్ట్రం మీద విషం చిమ్ము తు తెలంగాణ ప్రాంత ప్రజల మనోభావాలను దెబ్బతీస్తున్నారు సిగ్గు లేకుండా వ్యాపారాలు, ఆస్తులు, పాఠశాల లు కళాశాలలో, ఆసపత్రులు తెలంగాణలో ఏర్పాటు చేసుకొని నిత్యం తెలంగాణ ప్రాంత ప్రజల రక్తం తాగుతున్న ఆంధ్ర ప్రాంత నాయకులకు సంబంధించిన వాటిని తక్షణమే ఆంధ్రాకు తరలించకపోతే మాత్రం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఏ విధంగా ఉద్యమం చేశామో అదే తరహాలో మళ్లీ ఉద్యమం చేసి మీ వ్యాపార సామ్రాజ్యాలపై దాడులు చేసే పరిస్థితి ఉంటుందని ఆయన హెచ్చరించారు.. తెలంగాణ నాయకులు సిగ్గు లేకుండా ఆంధ్రాలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ మహానాడు లో తెలంగాణకు సంబంధించిన వాళ్లే తెలంగాణ రాష్ట్రాన్ని కించపరిచినట్టుగా. మాట్లాడిన వ్యక్తులను తెలంగాణలో అడుగుపెట్టనివ్వద్దు అని ఆయన అన్నారు ఎన్నో త్యాగా లు పోరాటాలతో వచ్చిన ఈ తెలంగాణ రాష్ట్రంలో ఇలాంటి చీడ పురుగుల వల్ల. అమర వీరుల త్యాగ ఫలితం వృధా అన్నారు ఎంతో మంది ఆత్మ బలిదానాలు చేసుకుంటే వచ్చిన ఈ తెలంగాణ రాష్ట్రంపై నిత్యం కొంతమంది కుట్రలు చేస్తూ తెలంగాణ ప్రజల ఆత్మ అభిమానాన్ని దెబ్బ తీస్తున్నారని. ఆయన అన్నారు ఇలాంటి తెలంగాణ వ్యతిరేకుల్ని గుర్తించి ప్రభుత్వం రాష్ట్రం ప్రయోజనాల దృష్ట్యా వారిని తెలంగాణ రాష్ట్రం నుంచి బహిష్కరించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ జేఏసీ కన్వీనర్ దాసరాజు జయరాజ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కా నాగేశ్వరరావు, బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా కార్యదర్శి రవీందర్ గౌడ్, ప్రణయ్, రాము తదితరులు పాల్గొన్నారు

# స్వయం సహాయక సంఘాలకు రూ.4.83 కోట్ల చెక్కుల అందజేత:ఏపిఎం మధుకర్

మోమిన్‌పేట, మే 30 ప్రజా దర్బార్. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మోమిన్‌పేట మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని 41 డ్వాక్రా స్వయం సహాయక సంఘాలకు మొత్తం రూ.4 కోట్ల 83 లక్షల విలువైన బ్యాంకు లింకేజీ రుణాల చెక్కులను శనివారం పంపిణీ చేయడం జరిగిందని ఎపిఎం మధుకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని మహిళా స్వయం సహాయక సంఘాల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఆయన తెలిపారు. మహిళలు రుణాలను సద్వినియోగ చేసుకొని చిన్న వ్యాపారాలు ఉపాధి విస్తరించుకోవాలని సూచించారు మహిళల ఆర్థిక స్వలంబనకు స్వయం



సహాయక సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ లు,మహిళా సమైక్య సిబ్బంది, ఆయా గ్రామాల స్వయం సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్



**జగిత్యాల ప్రతినిధి మే-30: (ప్రజా దర్బార్)**జూన్ రెండవ తేదీన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని వివిధ శాఖల అధికారుల సమన్వయంతో ఘనంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాజ గౌడ్ ఆదేశించారు. జూన్ 2న నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లు, నిర్వహణపై కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో శనివారం జిల్లా స్థాయి అధికారులతో అదనపు కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించనున్న వేడుకలకు సీటింగ్ ఏర్పాట్లు, ఇతర అన్ని కార్యక్రమాలు ప్రోటోకాల్‌కు అనుగుణంగా పక్కాగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు వేడుకలకు హాజరయ్యే ప్రజాప్రతినిధులు, విద్యార్థులకు, అధికారులు ప్రజలందరికీ తగిన వసతులు సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుసరించాల్సిన అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ప్రతిబింబించేలా చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ సూచించారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా మండలాలు, గ్రామ స్థాయిలో కూడా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆహ్వానితులందరికీ ఆహ్వానాలు అందేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, కలెక్టరేట్ ఏ.వో కిషన్ , డిపివో మదన్ మోహన్, ఎస్సీ వెల్ఫేర్ అధికారి రాజ్ కుమార్, జిల్లా వైద్య శాఖ అధికారిణి సుజాత, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కిషోర్, ఈఈపిఆర్ లక్ష్మణ్ రావు, ఆర్ అండ్ బి ఈఈ శ్రీనివాస్, మెప్మా ఏ . ఓ శ్రీనివాస్, ఎస్.కే.ఎన్.ఆర్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ అశోక్, సమగ్ర శిక్ష ప్లానింగ్ కో -ఆర్డినేటర్ సత్యనారాయణ మరియు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కుల పరిరక్షణే సీఐటీయూ లక్ష్యం




**తుర్కపల్లి,ప్రజాదర్బార్ మే 30:** సీఐటీయూ 56వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శ్రీ గురు రాఘవేంద్ర ఆటో యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.యూనియన్ అధ్యక్షుడు కట్కూరి వెంకటేశం జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు పోతరాజు జహంగీర్ మాట్లాడుతూ,కార్మిక హక్కుల పరిరక్షణ,శ్రమజీవుల సంక్షేమం కోసం సీఐటీయూ గత 55 ఏళ్లుగా పోరాటాలు కొనసాగిస్తోందన్నారు.కార్మిక వ్యతిరేక విధానాలు,దోపిడీకి వ్యతిరేకంగా నిరంతరం ఉద్యమిస్తోందని పేర్కొన్నారు.కార్యక్రమంలో తూటి వెంకటేశం,గడ్డమీది నరసింహ,బరిగే రాములు,గుండెబోయిన బలరాం,సోమల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం బి ఎల్ ఎ ఎంపికపై కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సమావేశం,





**ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, మే, 30,**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం మరియు బి ఎల్ ఏ (బూత్ లెవల్ ఏజెంట్) ఎంపికను పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం కుత్బుల్లాపూర్‌లోని మేకల వెంకటేశ్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు ఈ సమావేశానికి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి అధ్యక్షత వహించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడంలో బి ఎల్ ఎ ల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రతి బూత్ స్థాయిలో పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేసి, ప్రజల సమస్యలను తెలుసుకుంటూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ముల్కాజిగిరి పార్లమెంట్ కో-ఆర్డినేటర్ తోటకూర వజ్రేష్ యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎస్ ఎస్ ఏ కో-ఆర్డినేటర్ వి. మిధున్ రెడ్డి పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని బూత్ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. రాబోయే కార్యక్రమాలను విజయవంతం చేయడంతో పాటు ప్రజలతో నిరంతరం మమేకమవుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి భూపతి రెడ్డి,మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్,, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంధాలయం చైర్మన్ బొంగురురి శ్రీనివాస్ రెడ్డి టీపీసీసీ ప్రోటోకాల్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆర్ లక్ష్మి,మరియు నియోజకవర్గంలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ల నాయకులు, పార్టీ ముఖ్య కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సేవలకు ఘన వీడ్కోలు

### -పదవీ విరమణ పొందిన ఏఎస్ఐలను సత్కరించిన జిల్లా ఎస్పీ






**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్,మే30:** బీబీనగర్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తునా ఏఎస్ఐ రవి కుమార్, ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ విధులు నిర్వర్తిస్తునా ఏఎస్ఐ కేశవరెడ్డి తమ విధి నిర్వహణను విజయవంతంగా పూర్తి చేసుకొని పోలీస్ సర్వీస్ నుండి పదవీ విరమణ పొందిన సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో శనివారం నాడు ఘనంగా వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ పదవీ విరమణ పొందిన అధికారులను శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేసిన అనంతరం మాట్లాడుతూ రిటైర్డ్ అధికారులకు తమ నూతన జీవితం ప్రశాంతంగా సాగాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ, పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు రిటైర్డ్ అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# చెరువులో గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం






**మిర్యాలగూడ, మే 30 ప్రజా దర్బార్:-** మూడు రోజుల క్రితం ప్రమాదవశత్తు మిర్యాలగూడ మండలం యాదగిరి పల్లి చెరువులో పడి చనిపోయిన నూకల శంకర్(38) మృతదేహాన్ని శనివారం ఎన్ డీ ఆర్ ఎఫ్ సిబ్బంది వెలికి తీశారు. బుధవారం రాత్రి చేపల వేటకి వెళ్లిన శంకర్ ఆకస్మాత్తుగా వచ్చిన ఈదురు గాలులతో అదుపుతప్పి చెరువులో పడినట్లు తోటి మత్స్య కారులు తెలిపారు. మొదట మిస్సింగ్ కేసు నమోదు చేసిన మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐ లక్ష్మయ్య విచారణలో చెరువులో పడినట్లు తెలియగా, ఎన్ డీ ఆర్ ఎఫ్ సిబ్బంది సాయంతో శుక్రవారం నుంచి పోలీసులు గాలింపు చేపట్టారు. శనివారం మృతదేహం లభించగా పోస్ట్ మార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# హుస్నాబాద్‌లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం..!

### - ఏకగ్రీవంగా 26 అంశాలకు కౌన్సిల్ ఆమోద ముద్ర..!!

### - దండి లక్ష్మి, మున్సిపల్ చైర్మన్ హుస్నాబాద్




**హుస్నాబాద్, మే 30 (ప్రజాదర్బార్):**హుస్నాబాద్ మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం శనివారం మున్సిపల్ కౌన్సిల్ హాలులో చైర్‌పర్సన్ దండి లక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టణ అభివృద్ధికి సంబంధించిన 26 అంశాలకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. సమావేశంలో పట్టణంలో ఫిష్ మార్కెట్ నిర్మాణానికి రూ. 15 లక్షలు, మంచినీటి సరఫరా బావుల రక్షణ మరియు పరిశుభ్రత కోసం ఇనుప మెష్‌లు, గ్రిల్స్, కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేశారు. అలాగే వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కల కొనుగోలు, నాటడం, నిర్వహణ, లేబర్ల నియామకం తదితర పనుల కోసం గ్రీన్ బడ్జెట్ నుంచి రూ. 30.90 లక్షలు ఖర్చు చేయాలని నిర్ణయించారు. మల్లెచెట్టు చౌరస్తాలోని షాపింగ్ కాంప్లెక్స్‌లో గేట్లు, గ్రిల్స్ ఏర్పాటు కోసం రూ. 2 లక్షలు, ఎల్లమ్మ చెరువులోని మంచినీటి సరఫరా బావికి 15 హెచ్‌పీ మోటార్ కొనుగోలుకు రూ. 99 వేల వ్యయానికి కూడా కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ఈ సమావేశంలో వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ , కౌన్సిలర్లు చెన్న బోయిన అనూష , బూరుగు లత, కొండ రజిత కొండ, పిల్లి తిరుపతి, బొలిశెట్టి రాజు, భూక్య సంపత్, కాశబోయిన సరిత, గడిపే సతీష్ కుమార్, సావుల మంజుల, పూదరి వరప్రసాద్, కేశవేని రమేష్, బొల్లి శ్రీనివాస్, ఆకుల రజిత, వైద్యం కిరణ్ ప్రసాద్, గాదె పాక రవీందర్, వాల సుప్రజ, బత్తుల స్వరూప, గోపగోని శోభన్ బాబు, కో-ఆప్షన్ సభ్యులు పున్న లావణ్య, భూక్య సరోజన, మహమ్మద్ హసన్, మున్సిపల్ కమిషనర్ టి. మల్లికార్జున్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కొండగట్టులో 'అమ్మ మాట-అంగన్‌వాడీ బాట



**మల్యాల/ జగిత్యాల/ మే, 30 (ప్రజా దర్బార్ )**జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని కొండగట్టు గ్రామంలో 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక మహిళా వారం'లో భాగంగా "అమ్మ మాట - అంగన్‌వాడీ బాట" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ పవిత్ర మాట్లాడుతూ.. 3 నుండి 6 సంవత్సరాల పిల్లలందరినీ అంగన్‌వాడీల్లో చేర్పించాలని కోరారు. కేంద్రాలలో పిల్లలకు ఆటపాటలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ వీరలక్ష్మి, సూపర్‌వైజర్ పవిత్ర, అంగన్‌వాడీ టీచర్లు శోభ, గంగా, పద్మ, శారద, మమత, తల్లులు చిన్నారులు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా మహాసభను విజయవంతం చేయాలి

### - ఫోటో రైట్ మాట్లాడుతున్న జర్నలిస్టులు



**మిర్యాలగూడ, మే 30 ప్రజా దర్బార్:**-తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే)ఐజేయు అనుబంధ సంఘం జూన్ 3న నకిరేకల్లో జరిగే నల్గొండ జిల్లా మహాసభను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కలిమెల నాగయ్యలు కోరారు. శనివారం స్థానిక ఎన్ఎస్పి అతిథిగృహంలో టీయూడబ్ల్యూజే సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జిల్లా మహాసభకు నకిరేకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల వీరేశం, రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి, టి యూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.రామ నారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పీ. ప్రభాకర్ రెడ్డిలుహాజరు కానున్నట్లు తెలిపారు. మహాసభకు జిల్లా లోని అన్ని మండలాల నుంచి పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా మాజీ కార్యదర్శి ఎండి.అస్లాం, సీనియర్ నాయకులు పుప్పాల యాదగిరి, రంగా శ్రీనివాస్, నాగ చారి, బాలాజీరావు, శ్రీనివాస్, వేణుగోపాల్ రెడ్డి,రామకృష్ణ, అశోక్, వెంకన్న, రాచకొండ రమేష్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి



**ధరూరు మే 30 (ప్రజా దర్బార్):**జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (టి యు సి ఐ) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ బాలకృష్ణ య్య కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు వినతి పత్రంల గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నెలలు గా వేతనాలు అందడం లేదని వాటిని చేకూర్చేలా చూడాలని డిమాండ్ చేశారు.

# కొమురవెల్లిలో అంగన్ వాడి కేంద్రాల అధ్వర్యంలో బడి బాట కార్యక్రమం



**కొమురవెల్లి మే 30 (ప్రజాదర్బార్):** మండల కేంద్రంలోని స్థానిక అంగన్ వాడి కేంద్రాల అధ్వర్యంలో శనివారం బడి - బాట అవగాహన కార్యక్రమాన్ని సర్పంచ్ గొల్లపల్లి పద్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ ఉమాదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అంగన్ వాడి కేంద్రాల బడి - బాట కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు సమతుల్యమైన పౌష్టికాహారంతో పాటు ఆట పాటలతో నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు, తల్లిదండ్రులు బడీడు పిల్లలను అంగన్వాడీల్లో చేర్పించాలన్నారు. అంగన్వాడిలో చదివిన పిల్లలకు ధ్రువీకరణ పత్రాలు, కొత్తగా చేరుతున్న వారికి యూనిఫాంలు అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి కరుణాకర్, అంగన్వాడీ టీచర్లు రేణుక, రాజ్యం, శోభా, ఆశ వర్కర్లు గ్రామస్తులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నాగులవంచలో బడిబాట కార్యక్రమం



**చింతకాని ప్రజా దర్బార్ మే 30....(ప్రతినిధి)** చింతకాని మండల పరిధిలోని నాగలంచ గ్రామంలోని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. చిన్నపిల్లలందరినీ బడిలో చేర్పించాలని ర్యాలీని ర్వహించారు. కార్యక్రమంలోఅంగన్వాడి టీచర్స్ మణి, చంద్రకళ, ఆశ వర్కర్ నాగేంద్ర, సరస్వతి, గ్రామ ప్రజల పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
Sunday, May, 31, 2026

# మార్క్ఫెడ్ ద్వారా మద్దతు ధరతో మొక్కజొన్న కొనుగోళ్ళు..

### - జిల్లా కలెక్టర్ రాజర్షి షా...



**ఆదిలాబాద్ ప్రతినిధి ప్రజాదర్బార్ మే 30:**ఆదిలాబాద్ జిల్లాలో మార్క్ ఫెడ్ ద్వారా ప్రభుత్వ మద్దతు ధరతో మొక్కజొన్న కొనుగోళ్లు ముమ్మరంగా సాగుతున్నాయని, రైతులకు చెల్లింపుల ప్రక్రియను అత్యంత వేగవంతం చేశామని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు రూ. 52.34 కోట్ల విలువైన 2.18 లక్షల క్వింటాళ్ళ మొక్కజొన్నను రైతుల నుండి విజయవంతంగా సేకరించినట్లు ఆయన వివరించారు. రైతులకు సకాలంలో చెల్లింపులు జరపాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు హైదరాబాద్‌లోని మార్క్ ఫెడ్ ప్రధాన కార్యాలయం నుండి ఆదిలాబాద్ జిల్లా కార్యాలయానికి మొదటి విడత నిధులుగా రూ. 31.08 కోట్లు విడుదలయ్యాయని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా కార్యాలయానికి అందిన ఈ మొదటి విడత నిధుల నుండి ఈరోజు (మే 30, 2026) రూ. 10.00 కోట్లను జిల్లాలోని 800 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా విడుదల చేయడం జరిగిందని స్పష్టం చేశారు. మొదటి విడతకు సంబంధించిన మిగిలిన రూ. 21.08 కోట్లను కూడా రోజువారీ ప్రాతిపదికన రైతుల ఖాతాలకు ఆర్.టి.జి.ఎస్. (ఞ+ూ) లేదా నెఫ్ట్ (చీజుఖీ) ద్వారా నేరుగా జమ చేయాల్సిందిగా అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. దీనితో పాటు ప్రభుత్వం నుండి త్వరలోనే విడుదల కావలసిన తుది విడత నిధులు రూ. 21.26 కోట్లు కూడా మార్క్ ఫెడ్ జిల్లా కార్యాలయానికి అందిన వెంటనే, ఏమాత్రం ఆలస్యం లేకుండా రైతుల ఖాతాల్లో జమ చేస్తామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. జిల్లాలోని రైతు సోదరులెవరూ చెల్లింపుల విషయమై ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి ఒక్కరికీ మద్దతు ధర నిధులు నేరుగా వారి ఖాతాల్లోకే చేరుతాయని కలెక్టర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# వికలాంగుల హక్కుల కోసం దేశవ్యాప్త ఉద్యమానికి పిలుపు

### -వికలాంగుల హక్కుల జాతీయ వేదిక




యాదగిరిగుట్ట,ప్రజాదర్బార్ మే 30:వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో యాదగిరిగుట్టలో నిర్వహిస్తున్న శిక్షణ తరగతుల సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నంబు రాజన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వికలాంగుల చట్టాలను బలహీనపరుస్తోందని, పేదలపై నిర్లక్ష్యం చూపుతూ సంపన్నులకు అనుకూల విధానాలు అమలు చేస్తోందని ఆరోపించారు. పెన్షన్‌లో కేంద్ర వాటాను రూ. 300 నుండి రూ. 5,000కు పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే యూడీఐడి కార్డుల జారీ,సహాయ పరికరాల పంపిణీ,నిధుల కేటాయింపులో తీవ్ర జాప్యం జరుగుతోందని విమర్శించారు. వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం-2016 అమలులో ప్రభుత్వ నిర్లక్ష్యం ఉందని,విద్య, రిజర్వేషన్లు,అవరోధ రహిత మౌలిక సదుపాయాలు పూర్తిగా అమలు కావడం లేదని పేర్కొన్నారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం. అడివయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైందని,పెన్షన్ల కోతలు,సహాయ పరికరాల పంపిణీలో ఆలస్యం జరుగుతోందని అన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని,ప్రైవేట్ రంగంలో 5 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కోశాధికారి ఆర్ వెంకటేష్,రాష్ట్ర ఉపాధ్యక్షులు వి ఉపేందర్,సహాయ కార్యదర్శి జె రాజు,భువనగిరి జిల్లా అధ్యక్షులు సూరపంగ ప్రకాష్,కోశాధికారి లలితతో పాటు వివిధ జిల్లాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మికుల భద్రతకు ప్రాధాన్యం

### -ప్రమాదరహిత పరిశ్రమలే లక్ష్యం
### -జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి





**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్,మే 30:**పరిశ్రమల్లో పనిచేసే కార్మికుల భద్రతే ప్రధాన లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా క్రైసిస్ గ్రూప్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ,జిల్లాలోని ప్రమాదకర పరిశ్రమలు అత్యవసర ప్రణాళికలను సమర్పించడంతో పాటు క్రమం తప్పకుండా మాక్ డ్రిల్స్,అగ్నిమాపక విన్యాసాలు నిర్వహించాలని ఆదేశించారు. భద్రతా ప్రమాణాలు,కాలుష్య నియంత్రణ చర్యలను మరింత బలోపేతం చేయాలని సూచించారు .పరిశ్రమల భద్రత,గాలి,నీరు,శబ్ద కాలుష్య నియంత్రణ చర్యలపై త్వరలో ప్రత్యేక సమీక్ష నిర్వహించి పనితీరు ఆధారంగా ర్యాంకులు కేటాయిం చనున్నట్లు తెలిపారు. పరిశ్రమలు,సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రమాదరహిత,కాలుష్య రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఫ్యాక్టరీల శాఖ డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ కె.వి. శ్రీదేవి,తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న,యాదాద్రి జిల్లా అగ్నిమాపక ,రెవెన్యూ,పోలీస్,పరిశ్రమల శాఖ అధికారులు,పరిశ్రమల యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై కాపర్లకు అవగాహన కల్పించాలి

### -పశువైద్య సేవలను గ్రామ స్థాయిలో అందుబాటులోకి తేవాలని జీఎంపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల నరసింహ డిమాండ్



**భువనగిరి,ప్రజాదర్బార్ మే 30:**భువనగిరి మండలం వీరవల్లి గ్రామంలో శనివారం గొర్రెలు,మేకల పెంపకందారుల సంఘం ఆధ్వర్యంలో కాపర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎంపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల నరసింహ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై పశు వైద్యులు కాపర్లకు అవగాహన కల్పించాలని కోరారు. ప్రభుత్వ మందులు సకాలంలో అందకపోవడంతో ప్రైవేట్ మందులపై ఆధారపడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మాదిరిగా పశువైద్యులు మండల వద్దకే వెళ్లి చికిత్స అందించాలని డిమాండ్ చేశారు. కాపరులకు ప్రభుత్వం కల్పిస్తున్న బీమా మొత్తాన్ని రూ. 1 లక్ష నుంచి రూ. 10 లక్షలకు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పాక జహంగీర్,మండల ఉపాధ్యక్షులు తోటకూర అశోక్,సంఘం అధ్యక్షులు దయ్యాల మహేష్,చిన్నం శ్రీశైలం,నోముల కుమార్,రేగు మల్లేశం,మోటే బీరయ్య,జట్ట ఐలయ్య,జట్ట మల్లయ్య,మోటే సత్తయ్య,జెట్ట శ్రీనివాస్,స్వామి,కుమార్, చంద్రయ్య,కాపర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బ్రీత్ మౌంటెయిన్ రిట్రీట్ సెంటర్‌లో వైభవంగా "పాదపూజ"



**సంస్థాన్ నారాయణపురం,ప్రజాదర్బార్ మే 30:**సంస్థాన్ నారాయ ణపురం మండలం రాచకొండ గుట్టల మధ్య ఉన్న బ్రీత్ మౌంటెయిన్ రిట్రీట్ సెంటర్ అరబిందో ఆశ్రమంలో వేసవి శిబిరంలో భాగంగా "పాదపూజ" కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఆచార్య రవీందర్ బాపూజీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆచార్య రమేష్ గురూజీ ముఖ్య అతిథిగా హాజరై,తల్లి,తండ్రి,గురువు,అతిథి ప్రత్యక్ష దైవాలని పేర్కొన్నారు. శిబిరంలో పాల్గొన్న పిల్లలు తమ తల్లిదండ్రుల పాదాలను జలాలతో కడిగి,పసుపు కుంకుమలతో పూజించి ఆశీర్వాదాలు పొందారు. తల్లిదండ్రులు కూడా భావోద్వేగానికి లోనై పిల్లలను ఆశీర్వదించారు. కార్యక్రమంలో పుష్ప వర్షం కురిపించారు. వేసవి శిబిరంలో యోగా, ధ్యానం ,సూర్యన మస్కారాలతో పాటు ఈత,ట్రెక్కింగ్ ,జీప్‌లైన్,విలువిద్య వంటి సాహస కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రకృతి సేద్యం,గిరిజన జీవనశైలి,చారిత్రక కట్టడాల సందర్శన వంటి అనుభవాత్మక కార్యక్రమాలు కూడా చేపట్టినట్లు పేర్కొన్నారు.

# సామాజిక కార్యక్రమాల్లో తన వంతు సహాయ సహకారాలు అందజేస్తున్న టిఆర్ఎస్ నాయకులు పుల్లపుదాస్ దాస్ బాలరాజ్. నెంబర్ హాజీ భాష



**ఆమనగల్ ప్రతినిధి మే 30 ప్రజా దర్బార్**రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలం లోని ఆకుతోట పెల్లి గ్రామంలో టిఆర్ఎస్ నాయకులు వల్లబ్దాస్ బాలరాజ్ తనదైన శైలిలో ఆకుతోట పెల్లి గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు కార్యక్రమాలు చేస్తూ గ్రామంలో ఎవరికీ ఏ చిన్న ఆపద కార్యక్రమంలో తన వంతు సహాయ సహకారాలు అందజేస్తూ ప్రజల మనలను పొందుతున్నటువంటి నాయకులుబాల్రాజ్ వినాయక చవితి కార్యక్రమంలో అమ్మవారి సేవా కార్యక్రమంలో తనదైన శైలిలో తనకు తోచిన విధంగా సహాయాలు చేస్తూ మనలో పొందుతున్నారని ప్రజలు అనేక కార్యక్రమాల్లో కోలాటలు భజన కార్యక్రమాలు చిన్న చిన్న ఆపదలు ఆకస్మిక మరణాలు కుటుంబాలకు తనదైన శైలిలో సహాయాలు మంచి పేరు తెచ్చుకున్నటువంటి నాయకులు వల్లబ్దాస్ బాలరాజ్ మరియు ఆప్షన్ నెంబర్ హాజీ భాష బర్ల వెంకటయ్య వ గడివేముల రంగయ్య మరియు వస్పరి సాయిలు కార్యక్రమంలో పాల్గొంటూ సేవలు చేస్తున్నారని ఈరోజు బాలరాజ్ భాస్కర్ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం మరియు ఉప్పుల ట్రస్ట్ 3000 కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసినట్లు మరియు కుటుంబానికి శ్రద్ధాంజలి ఘటించారు

# వయవృద్ధులు దివ్యాంగుల సమస్యలను పరిష్కరిస్తాం - కలెక్టర్



**నల్లగొండ మే 30 (ప్రజాదర్బార్)** వయో వృద్ధులు, దివ్యాంగుల సమస్యలను సానుకూలంగా పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఐఏఎస్ తెలిపారు. వయో వృద్ధులు,దివ్యాంగులకు ఉద్దేశించి ప్రతినెలా చివరి శనివారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో నిర్వహిస్తున్న "ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని" సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వయో వృద్ధులు, దివ్యాంగులకు ఉద్దేశించి నిర్వహించిన ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో ఆయన వారి నుండి సమస్యల పరిష్కారమై సమర్పించిన దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఒక్కో పిర్యాదుదారు సమర్పించిన దరఖాస్తులను చదివి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. పిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడుతూ వారి సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్,జిల్లా ఉపాధి కల్పన అధికారి పద్మ,మునుగోడు సీడీపీవో లావణ్య, తదితరులు ఉన్నారు.

# కొండగట్టుకు పోటెత్తిన భక్తజనం.. అంజన్న క్షేత్రంలో భారీ రద్దీ





**మల్యాల/మే, 30(ప్రజా దర్బార్ )**జగిత్యాల జిల్లా మల్యాల మండలం, కొండగట్టులో శనివారం పురస్కరించుకుని శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. తెల్లవారుజా మున కోనేరు లో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు అనంతరం స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే క్షేత్రపాలకుడైన శ్రీ బేతలస్వామి వారిని కూడా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి సుమారు 30 వేల మంది భక్తులు విచ్చేసినట్లు అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీసులు గట్టి భద్రతా ఏర్పాట్లు చేశారు. ఉప ప్రధాన అర్చకులు రంగయ్య ముఖ్య అర్చక చిన్న మారుతి ,పెద్ద రాము ,పవన్ ,అభిలష్ లు భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈఓ ఎస్ అంజనారెడ్డి భక్తులకు ఇలాంటి అసౌకర్యం కలగకుండా పర్యవేక్షించారు. ఏఈఓ హరిహర్నాథ్, సూపరింటెండెంట్లు చంద్రశేఖర్, సునీల్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు అశోక్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఏ ఒక్క ఉద్యమకారుడు మిస్ కావద్దు



**మిర్యాలగూడ మే 30 (ప్రజా దర్బార్):-** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవమైన జూన్ 2న తెలంగాణ ఉద్యమకారులను సన్మానిస్తున్నామని సన్మాన కార్యక్రమంలో ఏ ఒక్క ఉద్యమకారుడు మిస్ కాకుండా చూడాల్సిన బాధ్యత తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులపై ఉందని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు ఉద్యమకారుల ఫోరం నాయకులు తాళ్లపల్లి రవి మాల ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాడుగుల శ్రీనివాస్ బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ నాయక్ బంటు వెంకటేశ్వర్లు తెలిపారు శనివారం స్థానిక అమరుల స్థూపం వద్ద దామరచర్ల అడవిదేవులపల్లి మండలాలకు చెందిన ఉద్యమకారుల వివరాలు నమోదు చేసి మాట్లాడారు ఉద్యమంలో పాల్గొన్న అందరూ ఉద్యమకారులను గుర్తించి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించనున్నట్లు తెలిపారు అదే రోజు నిర్వహించనున్న కళాకారుల ఆటపాట కార్యక్రమానికి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు కార్యక్రమంలో నాయకులు దిలావర్పూర్ సర్పంచ్ బెజ్జం సాయి ,కొండారపు నాగేశ్వరరావు, నీలకంఠం నాయక్, మాజీ సర్పంచ్ రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం

### -కార్మిక హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తాం: సురేందర్



**వలిగొండ,ప్రజాదర్బార్ మే 30:**వలిగొండ మండల కేంద్రంలో శనివారం సీఐటీయూ 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించారు. సీఐటీయూ మండల కన్వీనర్ తుర్కపల్లి సురేందర్ మాట్లాడుతూ,సంస్థ ఆవిర్భావం నుంచి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ వారికి అండగా నిలుస్తోందన్నారు. కార్మిక సంక్షేమాన్ని విస్మరించే విధానాలను వ్యతిరేకిస్తూ ఉద్యమాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు .అనంతరం కార్మికులకు మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్మిక నాయకులు జర్నీ జంగయ్య,గాడిపెల్లి నర్సింహ, వెంకటేశం ,నర్సింహ,రాములు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఇబ్బందులపై స్పందించిన రాజగోపాల్ రెడ్డి



**సంస్థాన్ నారాయణపురం,ప్రజాదర్బార్ మే 30:**ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రైతుల ధాన్యాన్ని సమీప గోదాముల్లో నిల్వ చేయడానికి అవసరమైన రవాణా,డంపింగ్ ఖర్చుల కోసం రూ. 10.30 లక్షలు అందజేశారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు జాయింట్ కలెక్టర్ వెంకారెడ్డి,ఆర్డీవో,తహసీల్దార్ తదితర అధికారులు సంస్థాన్ నారాయణపురంలోని బయోడీజిల్ కంపెనీతో పాటు సమీప గోదాములను పరిశీలించారు. ధాన్యం తడవకుండా చిన్నపాటి మరమ్మతులు చేపట్టాలని,భద్రతా చర్యలు పటిష్టంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మందుగుల బాలకృష్ణ,మాజీ సర్పంచ్ కొన్ రెడ్డి నరసింహ,రాచకొండ రమేష్,కురిమిద్ద గోపాలు,బద్దుల యాదగిరి ,చింతల సత్యనారాయణ,మెట్టు గిరి,బోయిన శ్రీను,దశరథ తదితరులు పాల్గొన్నారు.

# మక్కల కొనుగోళ్లలో రాష్ట్రంలోనే నిర్మల్ జిల్లా టాప్

### ...వరి కొనుగోళ్లు కూడా వేగవంతం
### ...ప్రతి గింజను కొనుగోలు చేస్తాం ...రైతులు ఆందోళన చెందవద్దు
### ...జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



నిర్మల్, మే 30(ప్రజాదర్బార్, ప్రతినిధి): జిల్లాలో యాసంగి సీజన్‌కు సంబంధించిన మక్కలు, వరి, జొన్నల కొనుగోళ్ల రవాణా ప్రక్రియలు వేగవంతంగా కొనసాగుతున్నాయని రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు.
శనివారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోళ్లపై నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మొక్కజొన్న, వరి, జొన్నల కొనుగోలు ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేస్తామని అన్నారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో కొనుగోళ్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.

**మక్కల కొనుగోళ్లలో రికార్డు...**

మే 31 నాటికి 1.10 లక్షల మెట్రిక్ టన్నుల మక్కలను కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలుకు రూ.2,400 ఉండటంతో రైతులు పెద్ద ఎత్తున కొనుగోలు కేంద్రాలకు పంటను తీసుకువచ్చారని తెలిపారు. బహిరంగ మార్కెట్లో క్వింటాలుకు రూ.1,700--1,800 మాత్రమే లభిస్తుండగా ప్రభుత్వ కొనుగోళ్ల ద్వారా రైతులకు అధిక లాభం చేకూరిందన్నారు.రైతుల విజ్ఞప్తి మేరకు కేంద్రాలకు వచ్చిన ప్రతి గింజను కొనుగోలు చేయడం ద్వారా మే 30 నాటికే 1.61 లక్షల మెట్రిక్ టన్నుల మక్కల కొనుగోలు పూర్తిచేసి రాష్ట్రంలోనే నిర్మల్ జిల్లా అగ్రస్థానంలో నిలిచిందని కలెక్టర్ పేర్కొన్నారు.

**మక్కల రవాణా శరవేగం...**

ఇప్పటివరకు 1.34 లక్షల మెట్రిక్ టన్నుల మక్కలను గోదాములకు తరలించగా, సుమారు 30 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే కేంద్రాల్లో మిగిలి ఉన్నాయని తెలిపారు. రోజుకు 5 నుంచి 6 వేల మెట్రిక్ టన్నుల చొప్పున రవాణా కొనసాగుతోందని, జూన్ 2 నాటికి ఈ ప్రక్రియ పూర్తవుతుందని వెల్లడించారు.వర్షాల నేపథ్యంలో మక్కలు తడిసి మొలకెత్తే ప్రమాదం ఉన్నందున వరి కంటే మక్కల రవాణాకే ప్రాధాన్యత ఇస్తున్నామని ఒక్క కిలో కూడా నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

**వరి కొనుగోళ్లు ముమ్మరం...**

జిల్లాలో 1.80 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు లక్ష్యం కాగా, ఇప్పటివరకు 1.08 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. గతేడాది కూడా ఇదే స్థాయిలో కొనుగోళ్లు జరిగాయని గుర్తు చేశారు.ఇప్పటివరకు 80 నుంచి 85 వేల మెట్రిక్ టన్నుల వరిని గోదాములకు తరలించామని, ప్రస్తుతం రోజుకు 6 నుంచి 7 వేల మెట్రిక్ టన్నుల వరి రవాణా జరుగుతోందన్నారు. మక్కల రవాణా పూర్తయిన తర్వాత అదనపు లారీలు, హమాలీలను వరి రవాణాకు వినియోగించి రోజువారీ సామర్థ్యాన్ని 9 వేల మెట్రిక్ టన్నుల వరకు పెంచుతామని తెలిపారు.

**వర్షాలపై ముందస్తు చర్యలు...**

రుతుపవనాల ప్రభావంతో వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. రోడ్లపై, లోతట్టు ప్రాంతాల్లో నిల్వ ఉన్న ధాన్యాన్ని గుర్తించి రక్షణ చర్యలు చేపట్టామని, ఇప్పటివరకు ఒక్క బస్తా ధాన్యం కూడా తడవలేదని చెప్పారు. ఒకవేళ భారీ వర్షాలు కురిసినా ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఎలాంటి భయాందోళనలకు గురికావద్దని స్పష్టం చేశారు.

**జొన్నల కొనుగోళ్లకు సన్నద్ధం...**

జిల్లాలో జొన్నల కొనుగోలు కోసం 13 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మక్కల కొనుగోళ్లు పూర్తయిన వెంటనే జొన్నల కొనుగోళ్లను ముమ్మరం చేయనున్నట్లు చెప్పారు. క్వింటాలుకు రూ.3,700 మద్దతు ధరతో మార్క్‌ఫెడ్ ద్వారా 35 వేల నుంచి 40 వేల మెట్రిక్ టన్నుల జొన్నల కొనుగోళ్లు చేపట్టనున్నట్లు వెల్లడించారు.జొన్నల నిల్వ కోసం ఇప్పటికే 20 నుంచి 25 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములను సిద్ధం చేశామని, జూన్ 10 లేదా 11 నాటికి కొనుగోళ్లు, రవాణా పూర్తవుతాయని తెలిపారు.

**గోదాముల సామర్థ్యం పెంపు...**

భారీ స్థాయిలో పంట కొనుగోళ్లు జరుగుతున్న నేపథ్యంలో గోదాముల కొరత తలెత్తకుండా జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టిందని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో 1.90 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములను అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు.లోకేశ్వరం, కడెం మండలాల్లో అదనపు గోదాములను గుర్తించి వినియోగంలోకి తీసుకువచ్చామని, రైతుల పంట భద్రతకు పూర్తి స్థాయిలో చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.
ఈ విలేకరుల సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, మార్క్‌ఫెడ్ డీఎం మహేష్, డిపిఆర్ఓ విష్ణువర్ధన్, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## టీయూవీ నల్లగొండ జిల్లా అధ్యక్షునిగా పల్లపు బుద్ధుడు



చిట్యాల మే 30 (ప్రజాదర్బార్): తెలంగాణ ఉద్యమకారుల వేదిక (టీయూవీ) నల్లగొండ జిల్లా అధ్యక్షునిగా మధ్యక ఉద్యమకారులు పల్లపు బుద్ధుడు నీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జిల్లాలో నిజమైన తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిజమైన ఉద్యమకారులకు అమలు చేసేంతవరకు తన వంతు కృషి చేస్తానని తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.

## వడదెబ్బతో వ్యక్తి మృతి



దండేపల్లి, మే 30 (ప్రజా దర్బార్) : దండేపల్లి మండలంలోని జైతుగూడ గ్రామానికి చెందిన ఆత్రం రాజేష్ (50) శనివారం వడదెబ్బతో మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.రాజేష్ శుక్రవారం ఉదయం కూలి పనికి వెళ్ళగా అక్కడ వాంతులు,విరోచనాలు అవడంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. శరీర ఉష్ణోగ్రత పెరిగి, నీరసించిపోవడంతో కుటుంబ సభ్యులు ఆయనను వెంటనే చికిత్స నిమిత్తం లక్షెటిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి రాజేష్ కన్నుమూశారు. మృతుని భార్య సుజాత ఫిర్యాదు మేరకు దండేపల్లి ఎస్సై తహసీనోద్దిన్ కేసు నమోదు చేసి శవ పంచనామ నిర్వహించారు.

# ప్రజలకు మెరుగైన మౌలిక వసతులే కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం జిల్లా కలెక్టర్



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి మే 30 (ప్రజా దర్బార్) నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను జూన్ నెలాఖరులోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల స్థితిగతులను శాఖల వారీగా సమీక్షించారు. ప్రభుత్వ పాఠశాల భవనాల నిర్మాణం, అంగన్‌వాడీ కేంద్రాల భవనాలు, ఆర్ అండ్ బీ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న రహదారి అభివృద్ధి పనులు, డ్రైనేజీ నిర్మాణాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం, తాగునీటి సౌకర్యాల కల్పన, విద్యుత్ మౌలిక వసతుల అభివృద్ధి తదితర కార్యక్రమాల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూకొండారెడ్డిపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారని, ఈ నేపథ్యంలో గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో ఎటువంటి జాప్యం చోటుచేసుకోకుండా సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు.నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. నిర్మాణ పనులన్నీ నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా పర్యవేక్షించాలని, నాసిరకం పనులకు ఎట్టి పరిస్థితుల్లోనూ తావివ్వవద్దని హెచ్చరించారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న కలెక్టర్, ఆ దిశగా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. అభివృద్ధి పనులకు సంబంధించి ఎదురవుతున్న సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించాలని, శాఖల మధ్య సమన్వయం లోపించకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు కొండారెడ్డిపల్లిని అన్ని రంగాల్లో రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

## చెత్త వేస్తే జరిమానా తప్పదు
## చెత్త కుప్పల తొలగింపు.. చలివేంద్రాల ఏర్పాటు







రాజేంద్రనగర్, మే 30 (ప్రజాదర్బార్): నార్సింగి సర్కిల్ పరిధిలోని మంచిరేవుల గ్రామంలో చెత్త నిర్వహణపై జీహెచ్ఎంసీ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ టి.కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సానిటేషన్ ఇన్స్పెక్టర్ లచ్చిరాం ఆధ్వర్యంలో గ్రామంలో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు .గ్రామంలోని బహిరంగ ప్రదేశాల్లో పేరుకుపోయిన చెత్త కుప్పలను తొలగించి ఆయా ప్రాంతాలను పూర్తిగా శుభ్రపరిచారు.అనంతరం మంచిరేవుల మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి సహకారంతో ప్రజల కోసం చలివేంద్రాలను ఏర్పాటు చేశారు.వేసవి తీవ్రత దృష్ట్యా గ్రామస్తులకు తాగునీటి సౌకర్యం కల్పించడంతో పాటు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించడమే ఈ చర్యల ముఖ్య ఉద్దేశమని అధికారులు తెలిపారు.ఇకపై నిర్దేశిత ప్రాంతాల్లో కాకుండా ఎక్కడపడితే అక్కడ చెత్త వేస్తే భారీ జరిమానాలు విధించడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అధికారులు హెచ్చరించారు. గ్రామస్తులు,అద్దెదారులు తమ చెత్తను సంబంధిత చెత్త సేకరణ ఆటోలకు మాత్రమే అందించాలని విజ్ఞప్తి చేశారు.

## పంట వ్యర్థాల దహనంతో నెలసారం పర్యావరణానికి నష్టం.
## వరి కొయ్యలకు నిప్పు పెడితే జరిమానా. సర్పంచ్ .గొసుల రాజేష్



నడిగూడెం, ప్రజా దర్బార్ న్యూస్; రైతులు వరి కొయ్యలు, ఇతర పంట విశేషాలను బహిరంగంగా కాల్చవద్దని సర్పంచ్ గోసుల రాజేష్ రైతులకు సూచించారు. మండల పరిధిలోని కేశవాపురం గ్రామంలో శనివారం వరి కొయ్యలు కాల్చడంపై జరిగే నష్టాలను గూర్చి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోసుల రాజేష్ మాట్లాడుతూ వరి కొయ్యలు కాల్చడం వల్ల భూసారం దెబ్బతింటుందని, భూమిలోని పోషకాలు అంతమవుతాయని అన్నారు. వరి కొయ్యలను కాల్చకుండా వరి కొయ్యలను భూమిలో కలియదున్నితే సేంద్రీయ కార్బన్ శాతం పెరిగి నేల ఆరోగ్యం మెరుగుపడుతుందని సూచించారు దీంతో రైతుల రసాయన ఎరువుల వాడకం తగ్గడంతోపాటు దిగుబడులు పెరిగా అవకాశం ఉందని అన్నారు. వరి కొయ్యలను కాల్చడం వల్ల వాయు కాలుష్యం, ఆస్తి నష్టం, ప్రాణ నష్టం, సంభవించే ప్రమాదం ఉందని హెచ్చరించారు.. గ్రామంలో ఎవరైనా వరి కోయలను కాలిస్తే జరిమానా విధిస్తామని , చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సురేష్ తో పాటు, గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు

# ధాన్యం అన్‌లోడింగ్‌ను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి

### ...సాత్ గావ్, నగర్ గ్రామాల్లోని రైస్ మిల్లుల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు ...ఆధునిక యంత్రాల వినియోగంపై యాజమాన్యాలకు సూచనలు ...అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశం ...జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



నిర్మల్, మే 30(ప్రజాదర్బార్, ప్రతినిధి) జిల్లాలో ధాన్యం కొనుగోలు, అన్‌లోడింగ్ ప్రక్రియను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ ఎక్కడా జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. శనివారం లోకేశ్వరం మండలంలోని సాత్ గావ్, నగర్ గ్రామాల్లో ఉన్న రైస్ మిల్లులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను సమీక్షించారు.సాత్ గావ్ గ్రామంలోని శ్రీదుర్గా రైస్ మిల్లును సందర్శించిన కలెక్టర్, అక్కడ యంత్రాల సహాయంతో జరుగుతున్న ధాన్యం అన్‌లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధునిక యంత్రాల వినియోగం ద్వారా తక్కువ సమయంలో తక్కువ మంది హమాలీలతో అధిక పరిమాణంలో ధాన్యంసంచులను అన్‌లోడ్ చేయవచ్చని పేర్కొన్నారు. జిల్లాలోని ఇతర రైస్ మిల్లుల యాజమాన్యాలు కూడా ఇటువంటి అధునాతన యంత్రాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. తనిఖీల సందర్భంగా మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల సంఖ్య, మిల్లుల నిల్వ సామర్థ్యం, ఇప్పటివరకు అన్‌లోడ్ చేసిన ధాన్యం పరిమాణం, ప్రస్తుతం పనిచేస్తున్న హమాలీల సంఖ్య తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. లారీల ద్వారా వచ్చే ధాన్యాన్ని వెంటవెంటనే అన్‌లోడ్ చేస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం నగర్ గ్రామంలోని రైస్ మిల్లును సందర్శించిన కలెక్టర్, ధాన్యం నిల్వకు అవసరమైన ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలని యాజమాన్యాన్ని ఆదేశించారు.
తగిన సంఖ్యలో హమాలీలను అందుబాటులో ఉంచి అన్‌లోడింగ్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌర సరఫరాల శాఖ అధికారులు రాజేందర్, సుధాకర్, లోకేశ్వరం తహసిల్దార్ సూర్యారావు తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 56వ సిఐటియూ ఆవిర్భావం సందర్భంగా జెండా ఆవిష్కరణ



కొండపాక (ప్రజాదర్బార్) మే 30: కార్మిక వర్గ హక్కుల పరిరక్షణ, ప్రజాస్వామ్యం,మత సామరస్యం,సామాజిక న్యాయం,సమసమాజ నిర్మాణం అనే లక్ష్యాలతో 1970 మే 30న ఆవిర్భవించిందని సీఐటీయూ 56 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా కొండపాక మండల కేంద్రం మండల సమీకృత కార్యాలయం వద్ద మరియు వెలికట్ట మార్పడ్గ దమ్మకపల్లి తదితర గ్రామాలలో సీఐటీయూ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అమ్ముల బాల్ నరసయ్య మాట్లాడుతూ సిఐటియూ ఏర్పడి 56 సంవత్సరాలు పూర్తి అయిందని కార్మికుల హక్కుల కోసం విడివిడిగా ఉంటున్న కార్మికులు అందర్నీ ఐక్యం చేసి ముందడుగు వేస్తూ కొనసాగుతుందన్నారు. నిరంతరం కార్మికుల హక్కులపై పోరాటాలు నిర్వహిస్తూ కార్మికులకు న్యాయం జరిగే వరకు ముందుకు ఉంటుందని అన్నారు. భవిష్యత్తులో కార్మిక హక్కుల కోసం కార్మిక చట్టాల కోసం నాలుగు లేబర్ కోడిలా రద్దు కోసం కార్మికులు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ హమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లాస్ కార్యక్రమంలో బెస్ట్ లర్నర్ అవార్డు అందుకున్న జీజాబాయి

ప్రజాదర్బార్ న్యూస్ మే 30 సిర్పూర్ (యు) వయసు చదువుకు అడ్డంకి కాదని నిరూపిస్తూ సిర్పూర్ (యు) మండలానికి చెందిన 78 ఏళ్ల మెస్రం జీజాబాయి కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉల్లాస్ అక్షరాస్యత కార్యక్రమంలో ప్రతిభ కనబరిచి బెస్ట్ లర్నర్ అవార్డు అందుకున్నారు జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి చేతుల మీదుగా ఆమె ఈ ప్రతిష్టాత్మక అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించారు అక్షరాస్యత సాధనలో జీజాబాయి చూపిన పట్టుదల, కృషి ఇతరులకు ఆదర్శంగా నిలిచిందని అధికారులు కొనియాడారు. వృద్ధాప్యంలోనూ విద్యపై ఆసక్తి కనబరిచి అవార్డు సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఉల్లాస్ కార్యక్రమంలో బెస్ట్ లర్నర్ అవార్డు సాధించడం ద్వారా సిర్పూర్ (యు) మండలానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిందని అధికారులు తెలిపారు. జీజాబాయి విజయం మండల ప్రజలకు గర్వకారణంగా నిలిచిందని, మరెందరికో స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు.

## పౌష్టికాహారంపై అవగాహన పెంచాలి

వలిగొండ,ప్రజాదర్బార్ మే 30:గర్భిణులు,బాలింతలకు పౌష్టికాహారం ప్రాధాన్యంపై అవగాహన కల్పించాలని సీడీపీఓ వెంకటరమణ అంగన్వాడీ కార్యకర్తలకు సూచించారు.వలిగొండ మండలంలోని సంగెం అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ,మూడు నుంచి ఐదు సంవత్సరాల పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించి పౌష్టికాహారం అందేలా చూడాలని అన్నారు.గర్భిణులు,బాలింతలు పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా తల్లి,శిశు ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు.కార్యక్రమంలో సూపర్ వైజర్ బాలమణి,గోద ధనమ్మ,టీచర్లు ప్రేమలత,రజిని, నాగమణి,ఆయాలు,గర్భి ణీలు,బాలింతలు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పదవి విరమణ పొందిన ఏఎస్ ఐ కి సన్మానం

కామారెడ్డి మే 30.( ప్రజా దర్బార్ జిల్లా ప్రతినిధి ): జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఐపీఎస్ ఆదేశాల మేరకు సుదీర్ఘకాలం పోలీస్ శాఖకు సేవలందించి పదవి విరమణ పొందిన ఏ ఎస్ ఐ సాయిల్ కుటుంబ సభ్యులను ఆహ్వానించి కు ( నిజాంసాగర్ ) వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా పదవి విరమణ పొందిన ఏఎస్ ఐ కి జిల్లా అదనపు ఎస్పీ కే నర్సింహా రెడ్డి శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి ఘనంగా సన్మానించి అభినంద నలు తెలిపి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవి విరమణ అనంతరం తమ కుటుంబ సభ్యు లతో ఆనందంగా జీవనం సాగించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడు తూ, దాదాపు 36 సంవత్సరాల పాటు పోలీసు శాఖలో క్రమశిక్షణ, అంకితభావం, నిజాయితీతో సేవలందించిన ఏ. సాయిలు సేవలను కొనియాడారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో ఆయన చేసిన సేవలు శాఖకు ఆదర్శప్రాయమని పేర్కొన్నా రు.పదవీ విరమణ అనేది ఉద్యోగ జీవితానికి ముగింపు మాత్రమేనని, కుటుంబంతో కలిసి సంతోషంగా, ఆరోగ్యంగా జీవించేందుకు ఇది ఒక కొత్త అధ్యాయమని తెలిపారు. ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని, మానసిక ప్రశాంతత కోసం సానుకూల దృక్పథంతో జీవించాలని సూచించారు. అలాగే, పదవీ విరమణ అనం తరం అందవలసిన అన్ని ప్రయోజనాలు సకాలంలో అందేలా పోలీసు శాఖ అవసరమైన చర్యలు తీసుకుంటుందని



హామీ ఇచ్చారు. భవిష్య త్తులో ఏవైనా సమస్యలు ఎదురైతే శాఖ తరఫున పూర్తి సహకారం అందజేస్తామని తెలిపారు. ఏ. సాయిలు 1990 సంవ త్సరంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో పోలీసు కానిస్టేబుల్‌గా పోలీసు శాఖలో చేరి, వివిధ హోదాల్లో సేవలందిస్తూ దాదాపు 36 సంవత్సరాల పాటు ప్రజా సేవలో తనదైన ముద్ర వేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో సమర్థవం తంగా విధులు నిర్వహించి ఈరోజు పదవీ విరమణ పొందా రు. చివరిగా, భగవంతుడు వారికి ఆయురారోగ్యాలు ప్రసాదించి, మిగిలిన జీవితాన్ని కుటుంబ సభ్యులతో సుఖశాంతులు, ఆనందాలతో గడపాలని అదనపు ఎస్పీ ఆకాంక్షించారు. అనంతరం అధికారులు, సిబ్బంది కరతా ళధ్వను లతో అభినందనలు తెలియజేస్తూ వారికి ఘనంగా వీడ్కో లు పలికారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐలు సంతోష్ కుమార్, కృష్ణ, ఆర్ఎస్ఐ లు, ఎస్ఐలు, కుటుంబ సభ్యులు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎలికట్ట చౌరస్తాలో గంజాయి విక్రేతకు పట్టివేత..

**- ఒక్క కిలో గంజాయినీ స్వాధీనం చేసుకున్న పోలీసులు**

**- ప్రెస్ మీట్ లో వెల్లడించిన పోలీసు అధికారులు**

రంగారెడ్డి బ్యూరో/షాద్‌నగర్ 30 మే (ప్రజాదర్బార్):- ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపడుతున్న ప్రత్యేక చర్యల్లో భాగంగా షాద్‌నగర్ పోలీసులు గంజాయి విక్రయిస్తున్న ఓ వ్యక్తిని అరెస్టు చేశారు. షాద్‌నగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె. సీతారాం ఆదేశాల మేరకు సబ్‌ఇన్‌స్పెక్టర్ ఆర్. ప్రణయ్ కుమార్ తన సిబ్బందితో కలిసి మే 29న సాయంత్రం ఎలికట్ట చౌరస్తా వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఓ వ్యక్తి పోలీసులను గమనించి అనుమానాస్పదంగా పారిపోవడానికి ప్రయత్నించాడు. వెంటనే అతడిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా, అతని వద్ద ఉన్న నీలి రంగు కవర్‌లో గంజాయి ఉన్నట్లు గుర్తించారు. పంచుల సమక్షంలో నిర్వహించిన పంచనామా అనంతరం నిందితుడి వివరాలు సేకరించగా, అతను చోటు కుమార్ (21), తండ్రి విష్ణు దేవ్ సహాని, స్వస్థలం పూర్ణియా జిల్లా, బీహార్ రాష్ట్రం అని వెల్లడైంది. ప్రస్తుతం ఫరూఖ్‌నగర్ మండలం ఎలికట్ట గ్రామంలో నివసిస్తూ కూలీ పనులు చేస్తున్నట్లు తెలిపాడు. విచారణలో నిందితుడు బీహార్ నుంచి రెండు నెలల క్రితం ఉపాధి కోసం తెలంగాణకు వచ్చాడని, గంజాయి సేవించే అలవాటు ఉన్నట్లు అంగీకరించాడు. ఎలికట్టలో నివసిస్తున్న బీహార్‌కు చెందిన నీరజ్ కుమార్ అనే వ్యక్తి వద్ద నుంచి తక్కువ ధరకే గంజాయి కొనుగోలు చేసి, పరిసర ప్రాంతాల్లోని కూలీలు మరియు వ్యసనపరులకు విక్రయిస్తున్నట్లు వెల్లడైంది.



ఈ ఘటనపై షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 456/2026, ఎన్‌డీపీఎస్ చట్టం 1985లోని సెక్షన్ 8(సి), 20(బి)(ii)(ఏ) కింద కేసు నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్ కె. సీతారాం ఆదేశాల మేరకు దర్యాప్తు అధికారి ఎస్ఐ ఆర్. శ్రీకాంత్ నిందితుడిని అరెస్టు చేసి న్యాయస్థానం ముందు హాజరుపరచగా రిమాండ్‌కు తరలించారు.గంజాయి సరఫరా మూలాలు, ఇతర వ్యక్తుల ప్రమేయంపై దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.ఈ సందర్భంగా షాద్‌నగర్ డీసీపీ శిరీష రాఘవేంద్ర మరియు ఏసీపీ లక్ష్మీనారాయణ ప్రజలు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, గంజాయి లేదా ఇతర మాదక ద్రవ్యాల విక్రయం, రవాణా, నిల్వ, వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లేదా డయల్-112కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.


# మూడుచింతలపల్లి మున్సిపాలిటీలో కౌన్సిలర్ల పనితీరుపై ప్రశ్నలు..

**- ప్రజా సమస్యలపై స్పందన కరువు.. గ్రూపు రాజకీయాలపై ప్రజల్లో ఆందోళన**

**- మహిళా రిజర్వేషన్ల లక్ష్యం నెరవేరుతుందా..?**

**కుటుంబ సభ్యుల చొరవపై చర్చ**

శామీర్ పెట, మే30 (ప్రజాదర్బార్):మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మున్సిపాలిటీలో కౌన్సిలర్ల పనితీరుపై స్థానిక ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. మొత్తం 24 వార్డులు ఉన్న ఈ మున్సిపాలిటీలో 12 మంది మహిళా కౌన్సిలర్లు ఉన్నారు. పదవులు చేపట్టి మూడు నెలలు దాటినా చాలా మంది కౌన్సిలర్లకు తమ వార్డుల్లోని ప్రధాన సమస్యలపై పూర్తి అవగాహన లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.మున్సిపల్ సమావేశాల్లో ప్రజా సమస్యలపై అధికారులను ప్రశ్నించే కౌన్సిలర్లు చాలా తక్కువగా కనిపిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. ఎన్నికల అనంతరం అభివృద్ధి అంశాల కంటే గ్రూపు రాజకీయాలకే కొందరు ప్రాధాన్యం ఇస్తున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మున్సిపాలిటీకి సంబంధించిన దాదాపు అన్ని కార్యక్రమాల్లో చైర్మన్ మాత్రమే చురుకుగా కనిపిస్తుండగా, తమ వార్డుల సమస్యలను చైర్మన్ లేదా మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేసే కౌన్సిలర్లు అరుదుగా కనిపిస్తున్నారని ప్రజలు అంటున్నారు.గ్రామీణ ప్రాంతాల సమ్మేళనంగా ఏర్పడిన మూడుచింతలపల్లి మున్సిపాలిటీ హోదా వచ్చినప్పటికీ, గ్రామాల పరిస్థితుల్లో ఆశించిన స్థాయిలో మార్పులు కనిపించడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. తాగునీరు, రోడ్లు, పారిశుద్ధ్యం, డ్రైనేజీ, వీధి దీపాలు వంటి మౌలిక సమస్యలు ఇంకా అనేక ప్రాంతాల్లో కొనసాగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. గతంలో గ్రామాల్లో ప్రభావం చూపిన కొందరు పెద్దలు ప్రస్తుతం ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. రైతులు ధాన్యం విక్రయాల్లో ఎదుర్కొంటున్న ఇబ్బందుల విషయంలో కూడా ప్రజాప్రతినిధుల నుంచి ఆశించిన స్థాయిలో




స్పందన కనిపించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల వల్ల ఎదురవుతున్న సమస్యలపై రైతుల తరఫున నిలబడి ప్రశ్నించే నాయకులు కనిపించడం లేదని అంటున్నారు.

ఇక మహిళా రిజర్వేషన్ల ద్వారా ఎన్నికైన పలువురు మహిళా కౌన్సిలర్ల స్థానంలో వారి కుటుంబ సభ్యులే నిర్ణయాలు తీసుకుంటున్నారనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. మహిళలకు రాజకీయ సాధికారత కల్పించడమే రిజర్వేషన్ల ప్రధాన ఉద్దేశ్యమని, అయితే మహిళా ప్రజాప్రతినిధులు స్వయంగా ముందుకు వచ్చి ప్రజా సమస్యలపై స్పందించకపోతే ఆ లక్ష్యం ఎంతవరకు నెరవేరుతుందనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.ప్రజలు కౌన్సిలర్లను ఎన్నుకుంది కేవలం పదవులు అలంకరించుకోవడానికి కాదని, తమ సమస్యలను పరిష్కరించి వార్డుల అభివృద్ధికి కృషి చేయాలనే ఉద్దేశంతోనే ఓటు వేశారని స్థానికులు గుర్తుచేస్తున్నారు. ప్రభుత్వ పథకాల అమలు, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాల్లో ప్రతి కౌన్సిలర్ బాధ్యతాయుతంగా వ్యవ హరించినప్పుడే మున్సిపాలిటీ అభివృద్ధి సాధ్యమవుతుందని అభిప్రాయపడుతున్నారు.

భవిష్యత్తులో అయినా కౌన్సిలర్లు రాజకీయ విభేదాలకు అతీతంగా ప్రజా సమస్యలపై దృష్టి సారించి, వార్డుల అభివృద్ధికి చొరవ చూపాలని మూడుచింతలపల్లి మున్సిపాలిటీ ప్రజలు కోరుతున్నారు. ప్రజాప్రతినిధులు ప్రజలకు జవాబుదారీతనంతో పనిచేసినప్పుడే స్థానిక సంస్థలపై ప్రజల విశ్వాసం మరింత బలపడుతుందని వారు అభిప్రాయపడుతున్నారు.

# ఎస్టీయూ తెలంగాణ స్టేట్ వనపర్తి జిల్లా నూతన అధ్యక్షుడిగా కె. నరసింహనాయుడు

వనపర్తి జిల్లా ప్రతినిధి మే 30 ( ప్రజా దర్బర్): స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ వనపర్తి జిల్లా నూతన అధ్యక్షుడిగా కె. నరసింహనాయుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించిన సంఘం అత్యవసర సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్. హరిప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.?ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎస్టీయూటీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జి. సదానందం గౌడ్, పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఎం. పర్వత్ రెడ్డి, జిల్లా పూర్వ అధ్యక్షులు ఎస్. శ్రీనివాస్ రావు, నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు.గడిచిన 20 సంవత్సరాలుగా రాష్ట్ర ఉపాధ్యాయ సంఘంలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న నరసింహనాయుడు.. ప్రస్తుతం పెబ్బేరు మండలం శాఖపూర్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. ఆయన సేవలను గుర్తించి, మెజారిటీ సభ్యుల పూర్తి మద్దతుతో జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు సంఘం నాయకులు పేర్కొన్నారు.కె. నరసింహనాయుడు జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికవ్వడం పట్ల వనపర్తి జిల్లాలోని వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, జిల్లా కౌన్సిలర్లు మరియు ఉపాధ్యాయ లోకం హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు ఘనంగా అభినందనలు తెలిపారు.




# పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు వెంటనే తగ్గించాలి

**- జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షుడు కాళ్ల నిరంజన్ డిమాండ్**

మే 30 ప్రజా దర్బార్, నాగర్ కర్నూల్: కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని శనివారం రోజున నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో బీసీ కార్యాలయంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు కాళ్ల నిరంజన్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు బిజెపి ప్రభుత్వం ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ముందు పెట్రోల్ డీజిల్ ధరలు పెంచబోమని పదే పదే మాట్లాడి ఎన్నికలు అయిపోయిన 10 రోజులకే దేశ ప్రజలపై పెద్ద ఎత్తున పెట్రోల్ డీజిల్ బారాలు వేయడం దారుణమని అన్నారు బిజెపి ప్రభుత్వానికి ప్రజల పైన పన్నులు వేయడమే పనిగా పెట్టుకుందని వంటగ్యాస్ ధరలు ఈ కాలంలోనే జరిగిందని దీని వలన ప్రతి వస్తువు ధరలు పెరిగి దేశంలో ప్రజల పైన పెద్ద ఎత్తున భారాలు పడతాయని చెప్పారు అన్ని వస్తువుల ధరలు పెరిగి సామాన్యులకు ఆర్థిక సంక్షోభం తప్పదని వెంటనే పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు కాళ్ళ నిరంజన్ డిమాండ్ చేశారు



# డైట్ సెట్ ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ









జన్నారం, మే 30(ప్రజాదర్బార్): ఈరోజు విడుదలైన డైట్ సెట్ ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల, విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. కళాశాలకు చెందిన పలువురు విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో మంచి ర్యాంకులు సాధించి కళాశాల ఖ్యాతిని చాటారు. విద్యార్థుల ఫలితాలు కనబరిచిన వారిలో జంగ .అక్షర 50 మార్కులతో 2943వ ర్యాంకు, పోతు రక్షిత .48 మార్కులతో 3614వ ర్యాంకు, జెల్ల హారిక 44 మార్కులతో 5871వ ర్యాంకు, గూడ చందన 42 మార్కులతో 7012వ ర్యాంకు, జాడి హారిక 39 మార్కులతో 8804వ ర్యాంకు సాధించారు. డైట్ సెట్‌లో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాల అధ్యాపకులు అభినందిస్తు ,తల్లిదండ్రుల సహకారం అభినందనీయమని అన్నారు . భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి కళాశాలకు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# రైతు బీమా జాప్యంపై టీఆర్ఎస్ ఫైర్

**కాంగ్రెస్ ప్రభుత్వంపై మండల అధ్యక్షుడు సాయగౌడ్ తీవ్ర విమర్శలు:**

సదాశివనగర్, మే 30 (ప్రజాదర్బర్ ప్రతినిధి):

రైతు కుటుంబాలకు అండగా నిలవాల్సిన రైతు బీమా పథకం అమలులో తీవ్ర జాప్యం జరుగుతోందని సదాశివనగర్ మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సాయగౌడ్ తీవ్రంగా మండిపడ్డారు. సదాశివనగర్ మండలంలోని కేంద్రంలో శనివారం ప్రకటనలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రైతు బీమా పథకం ప్రభావవంతంగా అమలుకావడం లేదని ఆయన ఆరోపించారు.

మండలంలోని మర్కల్ గ్రామానికి చెందిన రైతు మృతి చెందినప్పటికీ, ఆయన కుటుంబానికి ఇప్పటికీ బీమా సొమ్ము అందకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ విషయమై సంబంధిత వ్యవసాయ అధికారిని సంప్రదించగా, రైతు బీమా ఫైలు ప్రస్తుతం ఎల్ఐసీ లో ప్రాసెసింగ్ దశలో ఉందని సమాచారం ఇచ్చారని తెలిపారు అన్నారు. ప్రీమియం చెల్లింపుల్లో జాప్యం కారణంగా ఎల్ఐసీ వద్ద క్లెయిమ్‌లు పెండింగ్‌లో పడుతున్నాయని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం మొత్తం 11 రైతు బీమా క్లెయిమ్‌లు పెండింగ్‌లో ఉన్నాయని వెల్లడించారు. రైతు మరణించిన తర్వాత కూడా వారి కుటుంబాలను కార్యాలయాల చుట్టూ తిప్పడం అత్యంత దారుణమని



సాయగౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఎల్ఐసీతో సమన్వయం చేసి పెండింగ్ క్లెయిమ్‌లను త్వరగా విడుదల చేయాలని, మర్కల్ గ్రామ రైతు కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతు కుటుంబాలకు న్యాయం జరిగే వరకు టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు చాకలి లింగం, శ్రీకాంత్ రెడ్డి, కృష్ణారెడ్డి, జంగం సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# జక్కిరెడ్డిపల్లి గ్రామంలోప్రత్యేక సమగ్ర సవరణ పై అవగాహనకార్యక్రమం...

**-వడ్డేపల్లి మండల బిజెపి అధ్యక్షుడు బోయ నాగరాజ్ ఆధ్వర్యంలో...**

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి 30( ప్రజా దర్బార్): జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మండల బిజెపి అధ్యక్షుడు బోయ నాగరాజు జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం జక్కిరెడ్డిపల్లి గ్రామంలో మండల ప్రధాన కార్యదర్శి మరియు జక్కిరెడ్డిపల్లి గ్రామ బిజెపి నాయకుడు రాఘవేంద్ర ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి మండల బిజెపి అధ్యక్షులు బోయ నాగరాజు పాల్గొని ఈ సందర్భంగా వడ్డేపల్లి మండల బిజెపి అధ్యక్షులు బోయ నాగరాజు మాట్లాడుతూ.. ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ ఐ ఆర్ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ముఖ్య మైన అంశంగా పేర్కొనవచ్చు ఎందుకనగా పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోఅక్రమంగా వలసదా రులుబంగ్లాదేశ్ నుండి వలసలుగా వచ్చి ఆధార్ కార్డు సృష్టించుకుని ఓటర్గా నమోదు చేసుకుని మమతా బెనర్జీ రాజకీయ లబ్ధికోసంవారిని ప్రోత్సహించడం జరిగింది. దాదాపుగా ఈ ప్రత్యేక సవరణ ఓటర్ ద్వారా అక్షరాల 91 లక్షల అక్రమ బంగ్లాదేశ్ వలసదా రుల ఓటర్లను గుర్తించి వారిని తొలగించడం జరిగింది మరియు దీని ద్వారా మరణించిన వారి ఓట్లను తొలగించడం రెండు చోట్ల ఉన్నటువంటి ఓట్లను ఓటర్ల విజ్ఞప్తి ప్రకారంఒక దగ్గర తొలగించి మరొక దగ్గర కంటిన్యూ చేయడం జరుగు తుంది ఎస్ ఐ ఆర్ అనే అంశం ద్వారా బోగస్ ఓట్లను గుర్తించి వారిని ఓటరు జాబితా నుండి తొలగించడం ఈ అంశం యొక్క ముఖ్యమైన అభిప్రాయంగా కేంద్ర ప్రభుత్వం దీనిని తీసుకురావడం జరిగింది తెలంగాణ రాష్ట్రంలో ఎస్ ఐ ఆర్ అనే ప్రక్రియ జూన్ 14 వ తారీకు నుండి జులై 15 వ తారీకు వరకు ఇంటింటికి తిరుగుతూ ఈ అంశం యొక్క ప్రక్రియను పూర్తిస్థాయిలో అమలు చేయడం జరుగుతుందన్నారు వీటి యొక్క బాధ్యతను గ్రామస్థాయిలో ఉన్న బిఎల్ఓ (బూత్ లెవెల్ ఆఫీసర్ కు) అప్పగించడం జరుగుతుందన్నారు ఈ బోగస్ ఓట్లను తొలగించడం అనేది అన్ని పార్టీల సమక్షంలో పార్టీల యొక్క బూత్ ఏజెంట్ల సమక్షంలో నిర్ధారించుకుని మరణించిన ఓట్లను అక్రమంగా రాష్ట్రంలో ఉన్నటువంటి విదే శీయుల ఓట్లను రెండు చోట్ల ఉన్నటువంటి ఓట్లను ఒక దగ్గర తొలగించడం అనేటువంటిది ఈ ప్రక్రియ యొక్క మొక్క




ఉద్దేశంగా తెలిపారుకానీ తెలంగాణలో కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు ప్రజల దగ్గర దీని యొక్క ముఖ్యమైన అంశాలు చెప్పకుండా తమ రాజకీయ పార్టీల ఓటర్ల యొక్క జాబితాను తొలగిస్తుందని దుష్ప్రచారం చేస్తున్నారని వీటి నెట్టి పరిస్థితుల్లో ప్రజలు నమ్మ వద్దని తెలిపారు ఈ ఎస్ఐఆర్ అంశంభారతదేశంలోమొదటిసారిగా 1951 సంవత్సరంలో తీసుకువ చ్చి ఇప్పటివరకు ఎనిమిది సార్లు భారతదేశంలో అమలయిందనితెలిపారుఈ ప్రక్రియ యావత్ భారతదేశం లో అన్ని రాష్ట్రాలలో అమలవుతుందని బిజెపి పాలిత రాష్ట్రాల్లో కూడా ఈ సర్ ప్రక్రియ కొనసాగుతుందని ప్రజలందరూ గుర్తించాలన్నారు ఈ కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీల యొక్క మాటలు నమ్మవద్దని వారి యొక్క దుష్ప్రచారాలను ప్రజలు తెలుసుకో వాలని కోరారుభారతదేశంలో వివిధ రాష్ట్రాలలో అక్రమంగా ఉంటూ భారతదేశ సంపదను రాష్ట్ర సంపదను కొల్లగొడుతూ కొన్ని రాజకీయ పార్టీలకు పబ్బం గడపడానికి వారిని కొన్ని అరాచక శక్తులు ప్రోత్సహిస్తున్నాయని వాటి ని కళాఖండిగా ఖండించాలని తెలి పారు దీని ద్వారా దేశంలో దేశద్రో హులు జాతీయ భద్రతకు ముప్పు వాటిల్లుతుందని తెలిపారుఈ ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పైన విద్యావంతులు మేధావులు ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించా లని వడ్డేపల్లి మండల బిజెపి అధ్యక్షులు బోయ నాగరా జు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దూర్ అశోక్ గారు జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి పైపాడు వెంక టేశ్వర్లు మాజీ మండల అధ్యక్షులు నరసింహ మండల ఓబిసి మోర్చా అధ్యక్షులు పరశురాముడు మద్ది లేటి శ్రీనివాసులు సంజన జక్కిరెడ్డి పల్లి గ్రామ ప్రజలు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

# కొనసాగుతున్న జనగణన సర్వే

దండేపల్లి,మే 30(ప్రజా దర్బార్) : దండేపల్లి మండలంలో 2027 జనగణన సర్వే ప్రక్రియ కొనసాగుతుంది.ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక అధికారులు, ఎన్యూమరేటర్లు గ్రామంలోని ప్రతి ఇంటినీ సందర్శించి, పక్కా ప్రణాళికతో ఈ సర్వేను నిర్వహిస్తున్నారు.

డిజిటల్ విధానంలో పారదర్శక నమోదు

గతంలో కంటే భిన్నంగా ఈసారి సరికొత్త టెక్నాలజీని ఉపయోగించి డిజిటల్ పద్ధతిలో వివరాలను నమోదు చేస్తున్నారు. గ్రామస్తుల సామాజిక, ఆర్థిక, విద్యా సంబంధిత వివరాలను ఆన్‌లైన్ యాప్‌ల ద్వారా ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేశారు. దీనివల్ల డేటా నమోదులో ఎలాంటి తప్పులకూ తావులేకుండా, అత్యంత పారదర్శకంగా ప్రక్రియ ఉంటుందని అధికారులు తెలిపారు.నర్సాపూర్ గ్రామంలో సూపర్



వైజర్ దాసరి రాజయ్య,ఎన్యూమరేటర్ కిన్నెర దాసులు ప్రజల నుండి వివరాలు అడుగుతూ సర్వే నిర్వహిస్తున్నారు.

# రెబ్బెనపల్లిలో పౌర హక్కుల దినోత్సవం.

దండేపల్లి, మే 30 (ప్రజా దర్బార్): దండేపల్లి మండలంలోని రెబ్బెన పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి బచ్చల అంజన్న మాట్లాడుతూ దళిత, వెనుకబడిన వర్గాల ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించి, ఉన్నత విద్యావంతులను చేయడం ద్వారానే ఆర్థికంగా స్థిరపడగలరని ఆకాంక్షించారు. గ్రామంలో అంటరానితనం, వివక్ష వంటి సామాజిక రుగ్మతలు ఉన్నాయా లేదా అని ఆయన స్థానికులను అడిగి ఆరా తీశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు, ప్రభుత్వ పెన్షన్లు అందేలా చూడాలని కోరారు. ఉపాధి హామీ పథకాన్ని కూలీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ బొద్దుల భూమన్న,హెడ్ కానిస్టేబుల్ సత్తయ్య,వార్డు సభ్యుడు కందుల అశోక్, గ్రామస్థులు పాల్గొన్నారు.



# నీటి ఎద్దడికి ముందస్తు చెక్



-నూతన బోర్‌వెల్స్‌ను పరిశీలించిన సర్పంచ్ కొడప ప్రకాష్

జైనూర్,ప్రజాదర్బార్ న్యూస్ మే 30: గ్రామంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలను వేగవంతం చేస్తున్నట్లు జైనూర్ మేజర్ గ్రామపంచాయతి సర్పంచ్ కొడప ప్రకాష్ తెలిపారు. గ్రామపంచాయతి నిధులతో మోమిన్‌పూర్,సోను పటేల్ గూడ ప్రాంతాల్లో ఇటీవల ఏర్పాటు చేసిన నూతన తాగునీటి బోర్‌వెల్స్‌ను శనివారం ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా బోర్‌వెల్స్ పనితీరు,నీటి లభ్యత, సరఫరా పరిస్థితులను స్థానికులతో మాట్లాడి తెలుసుకున్నారు. వేసవి కాలంలో గ్రామ ప్రజలకు ఎలాంటి తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని అవసరమైన చర్యలు చేపడుతున్నామని సర్పంచ్ స్పష్టం చేశారు. ప్రజలకు నిరంతరాయంగా స్వచ్ఛమైన తాగునీరు అందించడమే గ్రామపంచాయతి లక్ష్యమన్నారు.కాలనీల్లో తాగునీటి సంబంధిత సమస్యలు లేదా ఇతర ప్రజా సమస్యలు ఎదురైతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు. గ్రామాభివృద్ధి,ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ, మౌలిక వసతుల కల్పనలో గ్రామపంచాయతి ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. గ్రామపంచాయతీ పరిధిలోని ప్రతి కుటుంబానికి మెరుగైన సేవలు అందేలా చర్యలు కొనసాగుతున్నాయని, ప్రజల సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని సర్పంచ్ పేర్కొన్నారు.

# సర్పంచ్ల చొరవతో తీరిన తాగునీటి సమస్య

పెంచికల్‌పేట్, మే 30,ప్రజాదర్బార్ : ఎండకాలం నేపథ్యంలో మండలంలోని పలు గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్యల పరిష్కారానికి స్థానిక ప్రజాప్రతినిధులు వేగంగా చర్యలు చేపట్టారు. మండల పరిధిలోని ఎల్కపల్లి, పెంచికల్‌పేట్లోని సాలెవాడ ప్రాంతాలలో తాగునీటి ఎద్దడిని నివారిసస్తూ సర్పంచులు ప్రత్యేక చొరవ తీసుకున్నారు.ఎల్కపల్లి గ్రామంలోని స్థానిక రామాలయం సమీపంలో గత కొంతకాలంగా మూతపడి ఉన్న రెండు బోర్‌వెల్‌లను సర్పంచ్ భక్తు రామచందర్ ఆధ్వర్యంలో పునరుద్ధరించారు. వీటికి అత్యవసరంగా మరమ్మతులు చేయించి, ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు సర్పంచ్ తెలిపారు. పెంచికల్‌పేట్ లోని సాలెవాడ కాలనీలో సుదీర్ఘకాలంగా ఉన్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. కాలనీలోని చేతి పంపునకు విద్యుత్ మోటారును బిగించి, ఇంటింటికీ నల్లాల కనెక్షన్లు ఇచ్చినట్లు సర్పంచ్ షేక్ ఉస్మాన్ పేర్కొన్నారు. సకాలంలో స్పందించి నీటి సమస్యను పరిష్కరించిన సర్పంచులు భక్తు రామచందర్, షేక్ ఉస్మాన్‌లకు గ్రామస్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.





# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పనుల పరిశీలించిన సర్పంచ్ ఐరేనీ నరసయ్య



దోమకొండ. మే 30. ( ప్రజా దర్బార్ ): కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని బీబీపేట రోడ్డులో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పనులను సర్పంచ్ ఐరేణి నరసయ్య అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నరసయ్య మాట్లాడుతూ చాలా సంవత్సరాల నుండి బీబీపేట రోడ్డులో మురుగునీరు రోడ్డుపైకి వస్తున్నాడంతో ప్రజలు కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వర్షాకాలంలో రోడ్డు గుండా నివసిస్తున్న కాలనీవాసులు చాలా ఇబ్బందులు ఎదుం4్కొంటున్నారని తెలిపారు. దోమలు,, పందులు, కుక్కలు మురికి కాలువలో స్వైర విహారం చేస్తున్నాయని అట్టి సమస్యను పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రత్యేక ప్రణాళిక తయారు చేసుకొని ఆర్ అండ్ బి డి ఈ వినోద్, ఏఈ రవితేజలతో కలిసి పరిశీలించారు. గత 8 సంవత్సరాలుగా ఈ రోడ్డు కూడా ప్రజలకు అత్యంత అసౌకర్యంగా ఉండడాన్ని గమనించి గ్రామ పంచాయతీ తీర్మానాన్ని అధికారులకు అందజేయడం జరిగిందన్నారు. 8 లక్షల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించి నీరు బయటకు కనబడకుండా దూర ప్రాంతానికి వెళ్లేలా నిర్మాణం చేపడుతున్నట్లు వివరించారు. డివైడర్ కు రేడియం కోటింగ్ కనబడకుండా పోయినందున రాత్రిపూట ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున అట్టి రేడియం కోటింగ్ ను వేయించాలని సర్పంచ్ నరసయ్య అధికారులకు సూచించారు. పనులు త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

# సడక్ గుడాలో ట్యాంకర్లతో తాగునీటి సరఫరా

-ప్రజల సమస్యపై వెంటనే స్పందించిన గ్రామపంచాయతి అధికారులు




జైనూర్,ప్రజాదర్బార్ న్యూస్, మే 30: జైనూర్ మండలం జంగం గ్రామపంచాయతి పరిధిలోని సడక్‌గూడలో నెలకొన్న తాగునీటి సమస్యకు గ్రామపంచాయతి అధికారులు,ప్రజాప్రతినిధులు సత్వర చర్యలు చేపట్టి ప్రజలకు ఊరట కల్పించారు. సర్పంచ్ పెందూర్ అనుసయ అర్జున్,ఉప సర్పంచ్ సయ్యద్ సజ్జద్ అలీ ఆధ్వర్యంలో గ్రామానికి ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేశారు.వేసవి తీవ్రత పెరగడం,భూగర్భ జలాలు తగ్గిపోవడం వల్ల గ్రామంలో తాగునీటి కొరత ఏర్పడి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్య తీవ్రతను గుర్తించిన గ్రామపంచాయతి ప్రజా ప్రతినిధులు ఆలస్యం చేయకుండా చర్యలు ప్రారంభించి, గ్రామంలోని పలు ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా తాగునీటిని అందించారు.ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా అందడంతో గ్రామ ప్రజలకు తాత్కాలికంగా ఉపశమనం లభించింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ "సడక్‌గూడలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం కూడా చర్యలు చేపడుతున్నామని, సమస్య పూర్తిగా పరిష్కారమయ్యే వరకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా కొనసాగిస్తామని తెలిపారు.ప్రజల సంక్షేమమే లక్ష్యంగా గ్రామపంచాయతి నిరంతరం కృషి చేస్తోందని, అవసరమైన ప్రతి సేవను ప్రజలకు అందించేందుకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు.గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వెంటనే స్పందించిన సర్పంచ్,ఉప సర్పంచ్‌లకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# అమ్మాయిలు బాల్య వివాహాలను వ్యతిరేకించాలి.. రక్తహీనతపై అవగాహన కలిగి ఉండాలి

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





వనపర్తి జిల్లా ప్రతినిధి మే 30 ( ప్రజా దర్బర్): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మహిళా వారోత్సవాల్లో భాగంగా స్నేహ బాలికల సంఘాల మాక్ పార్లమెంట్ నిర్వహణ అమ్మాయిలు బాల్యవివాహాలను వ్యతిరేకిస్తూ, సమాజంలో అన్ని అంశాలపై సమగ్ర అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పేర్కొన్నారు. శనివారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాల సందర్భంగా జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్నేహ (కిషోర బాలికల సంఘాలు)కు జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలికలు ప్రధాన మంత్రి, స్పీకర్, ఎంపీల పాత్రలను ఎంతో ఉత్సాహంగా పోషిస్తూ పార్లమెంట్ సమావేశాన్ని నిర్వహించారు. మహిళా సంక్షేమం, మహిళల ఆరోగ్యం, అభివృద్ధి, వరి కొనుగోలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పలు సామాజిక అంశాలపై చర్చించారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ కిషోర బాలికల కోసం ప్రత్యేక సంఘాలు ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమని అన్నారు. సమాజంలో ఐక్యత చాలా ముఖ్యమని, బాలికల కోసం మాక్ పార్లమెంట్ నిర్వహించడం మంచి సాధనగా అభివర్ణించారు. సమావేశంలో విద్యార్థినులు మహిళల్లో రక్తహీనత, సమాజంలో జరుగుతున్న పలు సమస్యలపై ప్రశ్నలు అడగడం అభినందనీయమని అన్నారు. పార్లమెంట్‌లో చర్చించినట్లుగా ప్రతి ఒక్కరూ రక్తహీనత పరీక్షలు చేయించుకోవాలని, ఆరోగ్యంగా మరియు బలంగా ఉండాలని సూచించారు. ఇందిరా మహిళా శక్తి ద్వారా స్ఫూర్తి పొంది పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు. బాల్య వివాహాలను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని, వాటిపై గళం వినిపించాలని అన్నారు. ఉన్నత విద్య పూర్తి చేసిన తర్వాతే వివాహం చేసుకోవాలని సూచించారు. గత మూడు సంవత్సరాల్లో జిల్లాలో 60 బాల్య వివాహాలు జరిగినట్లు తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహ సమాచారం తెలిసినా వెంటనే 1098 హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని కోరారు. విద్యార్థినులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి మాట్లాడుతూ బాలికలు మధ్యలో చదువులు మానేయకుండా ఉన్నత విద్యను అభ్యసించాలని సూచించారు. బాలికలకు విద్యనే అత్యంత ప్రాధాన్యత కావాలని, ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని లక్ష్యాలను సాధించాలని అన్నారు. ప్రస్తుత కాలంలో బాలికలకు అనేక సవాళ్లు ఉన్నాయని, వాటిని అవగాహనతో అధిగమించాలని సూచించారు. యాంటీ సోషల్ ఎలిమెంట్స్ వలలో పడకుండా జాగ్రత్తగా ఉండాలని, ప్రతి ఒక్కరికీ పోక్సో చట్టంపై అవగాహన ఉండాలని తెలిపారు. ప్రతి విషయాన్ని ప్రశ్నించే అలవాటు పెంపొందించుకోవాలని, ఏ రంగంలో ఉన్నా ఉత్తమ స్థానాన్ని సాధించాలని అన్నారు. అలాగే అవసరమైన సందర్భాల్లో ధైర్యంగా "నో" చెప్పే అలవాటు కూడా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలకు వరి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన కమిషన్ చెక్కులను, ఎఫ్ పి ఓ సంఘాలకు సంబంధించిన చెక్కులను కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. అదేవిధంగా బాలికల సంరక్షణకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. సమావేశంలో డిఆర్డిఓ ఉమాదేవి, డీఎస్పీ బాలాజీ నాయక్, డి సి ఓ రాణి, డి ఐ ఓ జ్యోతి, డి డబ్ల్యు ఓ సుధారాణి, డిఎంహెచ్వో సాయినాథ్ రెడ్డి, డి ఐ ఈ ఓ నరేంద్ర, కేజీబీవీ అధికారిని, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, విద్యార్థులు, స్నేహ సంఘాల బాలికలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# "ప్రజల కథే నా ఆత్మకథ" పుస్తక ఆవిష్కరణ



- మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

నస్పూర్, మే 30 (పజాదర్బార్) : మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ తన జీవితానుభవాలను వివరిస్తూ రచించిన 'ప్రజల కథే నా ఆత్మకథ' పుస్తకాన్ని నస్పూర్ లోని సింగరేణి గెస్ట్ హౌస్ లో శనివారం ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన ప్రస్తుత రాజకీయాలపై, తన జీవిత ప్రస్థానంపై పలు ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ... తన జీవితంలో ఎదుర్కొన్న సవాళ్లు, సాధించిన విజయాలు, ముఖ్యంగా బీదరికం నుండి ఉన్నత స్థాయికి ఎదగడంలో ఆర్ఎస్ఎస్ ప్రధాన పాత్రను వివరించారు. తన ఆత్మకథ ద్వారా తన జీవితంలోని ముఖ్య సంఘటనలన్నీ ప్రజలకు తెలియజేయాలని తాను ఆశిస్తున్నట్లు దత్తాత్రేయ తెలిపారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై దత్తాత్రేయ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో రాజకీయాలు సేవా దృక్పథంతో ఉండేవని, కానీ నేడు అవి పూర్తిగా వ్యాపార ధోరణిలోకి మారిపోయాయని ఆయన అన్నారు. రాజకీయ నాయకులు ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని, అప్పుడే వారు ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకుంటారని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో వరి ధాన్యం కొనుగోళ్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని దత్తాత్రేయ విమర్శించారు. తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ, భిన్న సిద్ధాంతాలు కలిగిన రాజకీయ నాయకుల మధ్య కూడా ఒకప్పుడు పరస్పర గౌరవం ఉండేదని, కమ్యూనిస్టులు కూడా చిన్నతనంలో ఆర్ఎస్ఎస్ శాఖలకు వచ్చేవారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గోనే శ్యాంసుందర్రావు, మున్నా రాజా సిసోడియా, గోలి రాము, తులా మధుసూదన్ రావు, కాసెట్టి నాగేశ్వరరావు, వెంకటేశ్వర్ గౌడ్, పానుగంటి మధు తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

జన్నారం, మే 30 (ప్రజాదర్బార్)జన్నారం పోలీస్ స్టేషన్‌లో లక్షెట్టిపేట సీఐ రమన మూర్తి, ఎస్సై ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో సోషల్ మీడియా వినియోగం,వాట్సాప్ గ్రూపుల నిర్వహణ,సైబర్ నేరాలనివారణపై అవగా హన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి వివిధరాజకీయ పార్టీల నాయకులు, వాట్సాప్ గ్రూప్ అడ్మిన్లు, ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగాఅధికారులు వాట్సాప్ గ్రూప్ అడ్మిన్లబాధ్యతలు,సోషల్ మీడి యా వినియోగంలో పాటించాల్సిన నిబంధనలు, సైబర్ నేరాలపై అవగాహనకల్పించారు.ఫేక్ న్యూస్, విద్వేషపూరిత, అసభ్యకర మరియు చట్ట విరుద్ధ పోస్టులను ప్రోత్సహించరాదని అన్నారు .నేరపూరిత లేదా హింస ను ప్రేరేపించే సందేశాలను షేర్ చేసినా, ప్రోత్సహించినా చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సోషల్ మీడియాను బాధ్య తాయుతం గా వినియోగించిశాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని కోరారు.



# ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై కఠిన చర్యలు

**- ఎంక్రోచ్ మెంట్ కు ప్రజలు సహకరించాలి - ట్రాఫిక్ అంతరాయంలేని పట్టణంగా తీర్చిదిద్దాం - మైనర్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్‌లపై ప్రత్యేక నిఘా - అక్రమ రవాణ పై దృష్టిసారించం - ట్రాఫిక్ అంతరాయం లేని పట్టణంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం: గద్వాల ట్రాఫిక్ సీఐ ఎం.విద్యాసాగర్**

**గద్వాల మే30 (ప్రజాదర్బార్):**ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించే వారిపై, ముఖ్యంగా మైనర్ డ్రైవింగ్ మరియు ప్రమాదకరంగా వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు గద్వాల ట్రాఫిక్ సీఐ విద్యాసాగర్ తెలిపారు. శనివారం గద్వాల ట్రాపిక్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు.జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గద్వాల పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. గద్వాల పట్టణంలో ట్రాఫిక్ ఇబ్బందులను అధిగమించడానిక సీఐతో పాటు అదనంగా ఇద్దరు లేదా ముగ్గురు ఎస్.ఐలను కేటాయించనున్నట్లు తెలిపారు. గతంలో దాదాపు 16 మంది ఉన్న సిబ్బందిని, ప్రస్తుతం ఉన్నతాధికారుల చొరవతో మరింత పెంచి నిరంతర నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.?చిన్న పిల్లలు (మైనర్లు) బైక్‌లు మరియు ఇతర వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, దీనిపై ప్రత్యేక దృష్టి సారించామని స్పష్టం చేశారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే సదరు వాహనాలను తక్షణమే సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలిస్తామని హెచ్చరించారు. మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడిన పిల్లల తల్లిదండ్రులను లేదా కుటుంబ సభ్యులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి, వారికి కౌన్సిలింగ్ నిర్వహించడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ద్విచక్ర వాహనాలపై ముగ్గురు ప్రయాణించడం మరియు నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వంటి ఉల్లంఘనలపై కఠినంగా వ్యవహరిస్తామని, నిబంధనలు పాటించని వారిపై భారీ జరిమానాలు ఉంటాయని స్పష్టం చేశారు.తల్లిదండ్రులు తమ మైనర్ పిల్లలకు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలను ఇవ్వకూడదు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించి, సురక్షిత ప్రయాణానికి సహకరించాలి అని కోరారు.జిల్లా కేంద్రంలో రోజు రోజుకు పెరుగుతున్న వాహనాల రద్దీ దృష్ట్యా పోలీస్ శాఖ ఎప్పటికప్పుడు ట్రాఫిక్ పునరుద్ధరణ, ట్రాఫిక్ నియంత్రణ చేస్తూ ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తుందన్నారు. గద్వాల పట్టణం కృష్ణవేణి చౌరస్తా అంబేద్కర్ చౌరస్తా, పాతబస్టాండ్ కొత్తబస్టాండ్ , కలెక్టరేట్ , జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ట్రాఫిక్ సిగ్నల్ వద్ద ప్రత్యేక ట్రాఫిక్ పోలీస్ సిబ్బందిని కేటాయించి, ట్రాఫిక్ నియంత్రించేటట్లు చర్యలు తీసుకుంటామన్నారు.ప్రతి వాహనదారుడు ఎక్కడ పడితే అక్కడ వాహనాల పార్కింగ్ చేయొద్దని విజ్ఞప్తి చేశారు. ట్రాఫిక్ నియంత్రణ పునరుద్ధరణకు సంబంధించి అన్ని రకాల చర్యలను తీసుకోవాలని, ఆర్టీసీ అధికారులను సంప్రదించి జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ వద్ద ఆర్టీసీ బస్సుల రాకపోకలు, మార్గాలను సులభతరం చేయాలని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలు రోడ్డు నియమాలు పాటించి రోడ్డు ప్రమాదాలకు గురవకుండా సురక్షితంగా గమ్యం చేరుకోవాలని అన్నారు. వ్యాపారస్తులు రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహించకూడదని దీనివల్ల ట్రాఫిక్ అంతరాయం కలుగుతుందని తెలిపారు.లిఆక్రమణల తొలగింపునకు సహకరించాలి.గద్వాల పట్టణంలో రోడ్ల పక్కన, ఫుట్‌పాత్‌లపై ఉన్న ఆక్రమణల వల్ల తీవ్ర ట్రాఫిక్ అంతరాయం కలుగుతోంది. గద్వాల మున్సిపల్ అధికారుల ఆధ్వర్యంలో చేపట్టిన రోడ్డుకు ఇరువైపుల అక్రమణలు తొలగించేందుకు వ్యాపారులు, ప్రజలు సహకరించాలని సూచించారు. మున్సిపల్ అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులు రోడ్డుకు ఇరువైపుల ఎక్కడ



వరకు మార్కింగ్ చేశారో అక్కడ వరకు అక్రమణలు తొలగిస్తున్నట్లు, అక్రమణతొలగింపులు అడ్డగింతలు లేవని,రాజకీయ నాయకులు, వ్యాపారులు పట్టణ ప్రజలు అక్రమణలు తొలగింపులో సహకరిస్తున్నారని పేర్కొన్నారు. భవిష్యత్తు లో ఇరుకు రోడ్లతో ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా జిల్లాఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అక్రమణలు తొలగింపు దశలవారిగా కొనసాగుతుందన్నారు.లి?అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి.గద్వాల పరిసర ప్రాంతాల్లో జరిగే ఇసుక, మట్టి, అక్రమ, పీడిఎస్ బియ్యం అక్రమ రవాణా పైనా ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచారని, నిబంధనలు మీరి అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేసి, వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

## మెదక్ పర్యాటక ప్రాంతాలకు పూర్వవైభవం..

**- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్..**





**మెదక్ జిల్లా ప్రతినిధి, మే 30: (ప్రజా దర్బార్ )**మెదక్ జిల్లాలోని పురాతన పర్యాటక ప్రదేశాలను పూర్వ వైభవంతో సంతరించుకునేలా తుది రూపు తీసుకువచ్చే విధంగా టూరిజం శాఖ సమన్వయంతో వసతులు కల్పించేలా పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ తెలిపారు. శనివారం వీడియో సమావేశ హాలులో మెదక్ పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై డెక్కన్ టెరైన్ స్వచ్ఛంద సంస్థ , మీర్ ఖాన్ సభ్యులు ఈడియం సందీప్, యువజన క్రీడల నిర్వహణ అధికారి రమేష్ తో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మూడు రోజులపాటు జిల్లాలో పర్యాటక ప్రాంతాలను డెక్కన్ టెరైన్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఈడీఎం, యువజన క్రీడల నిర్వహణ అధికారి సందర్శించారని వారితో ఈరోజు సమావేశం ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో పర్యాటక ప్రాంతాలను సందర్శించి అనుభవాలను తెలుసుకోవడం జరిగింది అన్నారు. పర్యాటక ప్రాంతాలకుపూర్వ వైభవం తీసుకువచ్చేలా వసతులు కల్పనపై చర్చించడం జరిగింది అన్నారు. సమగ్ర ప్రణాళికలు రూపొందించుకొని వాటిని పటిష్టంగా అమలు చేస్తూ పర్యాటక శోభ ఉట్టిపడేలా ఆ ప్రాంతాలను టూరిజం అధికారుల , డెక్కన్ టెరైన్స్ స్వచ్ఛంద సంస్థ సమన్వయంతో చర్యలు చేపడతామని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెల్లడించారు. అంతకుముందు మెదక్ టూరిజం ప్రాంతాల చరిత్ర ఆనవాళ్లు సంబంధించిన వీడియో క్లిప్పింగ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈడియం సందీప్ జిల్లా కలెక్టర్ గారికి సుదీర్ఘంగా వివరించారు. ఈ కార్యక్రమంలో డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు, డెక్కన్ టెరైన్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు మీర్ ఖాన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎలికట్ట చౌరస్తాలో గంజాయి విక్రేత పట్టివేత..

**- ఒక్క కిలో గంజాయినీ స్వాధీనం చేసుకున్న పోలీసులు**

**- ప్రెస్ మీట్ లో వెల్లడించిన పోలీసు అధికారులు**

**రంగారెడ్డి బ్యూరో/షాద్‌నగర్ 30 మే (ప్రజాదర్బార్):** ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపడుతున్న ప్రత్యేక చర్యల్లో భాగంగా షాద్‌నగర్ పోలీసులు గంజాయి విక్రయిస్తున్న ఓ వ్యక్తిని అరెస్టు చేశారు.షాద్‌నగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె. సీతారాం ఆదేశాల మేరకు సబ్ఇన్‌స్పెక్టర్ ఆర్. ప్రణయ్ కుమార్ తన సిబ్బందితో కలిసి మే 29న సాయంత్రం ఎలికట్ట చౌరస్తా వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఓ వ్యక్తి పోలీసులను గమనించి అనుమానాస్పదంగా పారిపోవడానికి ప్రయత్నించాడు. వెంటనే అతడిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా, అతని వద్ద ఉన్న నీలి రంగు కవర్‌లో గంజాయి ఉన్నట్లు గుర్తించారు.పంచుల సమక్షంలో నిర్వహించిన పంచనామా అనంతరం నిందితుడి వివరాలు సేకరించగా, అతను చోటు కుమార్ (21), తండ్రి విష్ణు దేవ్ సహాని, స్వస్థలం పూర్ణియా జిల్లా, బీహార్ రాష్ట్రం అని వెల్లడైంది. ప్రస్తుతం ఫరూఖ్‌నగర్ మండలం ఎలికట్ట గ్రామంలో నివసిస్తూ కూలీ పనులు చేస్తున్నట్లు తెలిపాడు. విచారణలో నిందితుడు బీహార్ నుంచి రెండు నెలల క్రితం ఉపాధి కోసం తెలంగాణకు వచ్చాడని, గంజాయి సేవించే




అలవాటు ఉన్నట్లు అంగీకరించాడు. ఎలికట్టలో నివసిస్తున్న బీహార్‌కు చెందిన నీరజ్ కుమార్ అనే వ్యక్తి వద్ద నుంచి తక్కువ ధరకే గంజాయి కొనుగోలు చేసి, పరిసర ప్రాంతాల్లోని కూలీలు మరియు వ్యసనపరులకు విక్రయిస్తున్నట్లు వెల్లడైంది.ఈ ఘటనపై షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 456/2026, ఎన్‌డీపీఎస్ చట్టం 1985లోని సెక్షన్ 8(సి), 20(బి)(ఐఐ)(బీ) కింద కేసు నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్ కె. సీతారాం ఆదేశాల మేరకు దర్యాప్తు అధికారి ఎస్ఐ ఆర్. శ్రీకాంత్ నిందితుడిని అరెస్టు చేసి న్యాయస్థానం ముందు హాజరుపరచగా రిమాండ్‌కు తరలించారు.గంజాయి సరఫరా మూలాలు, ఇతర వ్యక్తుల ప్రమేయంపై దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.ఈ సందర్భంగా షాద్‌నగర్ డీసీపీ శిరీష రాఘవేంద్ర మరియు ఏసీపీ లక్ష్మీనారాయణ ప్రజలు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, గంజాయి లేదా ఇతర మాదక ద్రవ్యాల విక్రయం, రవాణా, నిల్వ, వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లేదా డయల్-112కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## హుస్నాబాద్‌లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం..!

**- ఏకగ్రీవంగా 26 అంశాలకు కౌన్సిల్ ఆమోద ముద్ర..!!**

**- దండి లక్ష్మి, మున్సిపల్ చైర్మన్**




**హుస్నాబాద్‌హుస్నాబాద్, మే 30ప్రజాదర్బార్**హుస్నాబాద్ మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం శనివారం మున్సిపల్ కౌన్సిల్ హాలులో చైర్‌పర్సన్ దండి లక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో పట్టణ అభివృద్ధికి సంబంధించిన 26 అంశాలకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు.సమావేశంలో పట్టణంలో ఫిష్ మార్కెట్ నిర్మాణానికి రూ.15 లక్షలు, మంచినీటి సరఫరా బావుల రక్షణ మరియు పరిశుభ్రత కోసం ఇనుప మెష్‌లు, గ్రిల్స్, కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేశారు. అలాగే వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కల కొనుగోలు, నాటడం, నిర్వహణ, లేబర్ల నియామకం తదితర పనుల కోసం గ్రీన్ బడ్జెట్ నుంచి రూ.30.90 లక్షలు ఖర్చు చేయాలని నిర్ణయించారు.మల్లెచెట్టు చౌరస్తాలోని షాపింగ్ కాంప్లెక్స్‌లో గేట్లు, గ్రిల్స్ ఏర్పాటు కోసం రూ.2 లక్షలు, ఎల్లమ్మ చెరువులోని మంచినీటి సరఫరా బావికి 15 హెచ్‌పీ మోటార్ కొనుగోలుకు రూ.99 వేల వ్యయానికి కూడా కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ఈ సమావేశంలో వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ , కౌన్సిలర్లు చెన్న బోయిన అనూష , బూరుగు లత, కొండ రజిత కొండ, పిల్లి తిరుపతి, బొలిశెట్టి రాజు, భూక్య సంపత్, కాశబోయిన సరిత, గడిపే సతీష్ కుమార్, సావుల మంజుల, పూదరి వరప్రసాద్, కేశవేని రమేష్, బొల్లి శ్రీనివాస్, ఆకుల రజిత, వైద్యం కిరణ్ ప్రసాద్, గాదె పాక రవీందర్, వాల సుప్రజ, బత్తుల స్వరూప, గోపగోని శోభన్ బాబు, కో-ఆప్షన్ సభ్యులు పున్న లావణ్య, భూక్య సరోజన, మహమ్మద్ హసన్, మున్సిపల్ కమిషనర్ టి. మల్లికార్జున్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన ఏఎస్సై మహమ్మద్ రహూఫ్‌కు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు

**జగిత్యాల ప్రతినిధి మే 30 (ప్రజా దర్బార్)** పోలీస్ శాఖలో సుమారు 37 సంవత్సరాల పాటు విశిష్ట సేవలు అందించి, ప్రస్తుతం జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందుతున్న ఏఎస్సై మహమ్మద్ రహూఫ్ గారిని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పూలమాల వేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ ఉద్యోగం అనేది కేవలం విధి నిర్వహణ మాత్రమే కాకుండా ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే బాధ్యత అని, ఆ బాధ్యతను మహమ్మద్ రహూఫ్ గారు విజయవంతంగా నిర్వర్తించారని ఎస్పీ గారు తెలిపారు.విధి నిర్వహణలో ఆయన చూపిన క్రమశిక్షణ, నిబద్ధత యువ పోలీసు సిబ్బందికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు .ఉద్యోగ విరమణ అనేది సేవా జీవితానికి ముగింపు మాత్రమేనని, జీవితంలో కొత్త అధ్యాయానికి శ్రీకారం అని పేర్కొన్న ఎస్పీ గారు,




ఇకపై కుటుంబ సభ్యులతో మరింత సమయం గడుపుతూ ఆరోగ్యవంతమైన, ఆనందభరితమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ సైదులు ,సిబ్బంది పాల్గొని మహమ్మద్ రహూఫ్ కి శుభాకాంక్షలు తెలిపారు.

## భూగర్భ జలాల పరిరక్షణకు ప్రణాళికాబద్ధ చర్యలు

**-భూగర్భ జలాల అంచనా కమిటీ సమావేశంలో అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు**

**భువనగిరి,ప్రజాదర్బార్ మే 30:**భూగర్భ జలాల లభ్యతను అంచనా వేసి వాటి సంరక్షణకు సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు సూచించారు.కేంద్ర జలవనరుల మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు 2025-26 నీటి సంవత్సరానికి సంబంధించిన జిల్లా భూగర్భ జలాల అంచనా కమిటీ సమావేశం శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు అవసరమైన సమాచారాన్ని సమర్పించాలని ఆదేశించారు.భూగర్భ జలాల లభ్యతను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటల ఎంపిక చేసుకోవాలని,పంట మార్పిడి విధానాన్ని పాటించాలని సూచించారు. రెండో పంటగా బోర్ల కింద వరి సాగును తగ్గించాలని పేర్కొన్నారు.



అనంతరం భూగర్భ జల శాఖ డిప్యూటీ డైరెక్టర్ జ్యోతికువార్ భూగర్భ జలాల అంచనాలపై వివరాలు వెల్లడించగా,2024-25 భూగర్భ జలాల అంచనా నివేదికను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి,సంబంధిత శాఖల జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## బీబీనగర్‌లో వయోవృద్ధులకు న్యాయ అవగాహన,ఉచిత కంటి పరీక్ష శిబిరం

**-న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కల్పన**

**- రెడ్ క్రాస్ సహకారంతో ఆరోగ్య పరీక్షలు నిర్వహణ**



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్,మే 30:**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు,జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యాయ సేవా పథకాల అవగాహన కార్యక్రమాల్లో భాగంగా బీబీనగర్‌లోని ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ కేంద్రంలో చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయ సహాయ సంస్థ న్యాయవాది ఎస్.సాయి శ్రీనివాస్ వయోవృద్ధుల సంక్షేమ చట్టం,వారికి చట్టప్రకారం ఉన్న హక్కులపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయ సహాయం అవసరమైన వారు 15100 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా సేవలు పొందవచ్చని తెలిపారు.అలాగే రెవెన్యూ డివిజన్ అధికారి చైర్మన్ గా ఉండే వయోవృద్ధుల ట్రిబ్యునల్ ద్వారా కేసుల పరిష్కారం జరుగుతుందని వివరించారు.జాగృతి పథకం ద్వారా చట్టాలు,హక్కులపై అవగాహన కల్పించబడుతుండగా,ఆశా పథకం ద్వారా బాల్య వివాహాల నివారణకు న్యాయ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.అదే సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షల శిబిరం నిర్వహి ంచగా,డా .సుమంత్ వృద్ధులకు కంటి పరీక్షలు నిర్వహించారు.కార్యక్రమంలో ఆశ్రమ భవన కమిటీ అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్,కార్యదర్శి కె. లింగారెడ్డి,ఇన్‌చార్జ్ మధుసూదన్ రెడ్డి,వయోవృద్ధులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు సమస్యలపై బీజేపీ నిరసన

**తుర్కపల్లి,ప్రజాదర్బార్ మే 30:** వడ్ల కొనుగోలు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తుర్కపల్లి మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ,స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని సూచించారు.అంతర్జాతీయ పరిస్థితులు,యుద్ధాల ప్రభావంతో పెట్రోల్,డీజిల్ ధరలు పెరిగిన విషయం ప్రజలకు తెలుసని,కేంద్ర ప్రభుత్వంపై అసత్య ప్రచారం చేయడం మానుకోవాలని అన్నారు.కార్యక్రమంలో కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్,చాంద్ పాషా,భానోత్ శంకర్ నాయక్,ఆకుల రమేష్,బొల్లు నర్సింహ యాదవ్,మేకల పాండు యాదవ్,గుండెబోయిన



మల్లేశం,చిలుకూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

Publisher,Printer,Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39, Published From H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderabad- 39 Medchal Malkajgiri District, Telangana State., RNINo. 52925/94, EDITOR :GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax :040-27201814, Cell: 9440391525, E-mail :prajadarbar94@gmail.com